THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri M.V. Krishna Rao. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri A. Dharma Rao. |
| | .. Sri Md. Rajabali. |
| | .. Sri A. Ramanarayana Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri G. V[illegible]. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri [illegible]. |
| | 3. Sri V. V. [illegible]. |
| | 4. Sri K. K. Gopal. |
| | 5. Sri T. [illegible] Rao. |
| | 6. Sri V. V. [illegible] Rao. |
| | 7. Sri S. [illegible]. |
| | 8. Sri [illegible]. |
| | 9. [illegible] |
| | 10. [illegible] |
| | [illegible] |

Vol. II

No. 2

20th January, 1987.

(Tuesday)

30 Paush, 1908 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 133 |
| Short Notice Questions and Answers. | .. 156 |
| Papers laid on the Table. | .. 173 |
| Short Notice Questions and Answers. (Contd.) | .. 174 |
| Business of the House. | .. 176 |
| Government Bills : | |
| The Andhra Pradesh Rastra Karshaka Parishad and Allied Bodies Bill, 1987. (Introduced.) | .. 177 |
| The Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987. (Passed). | .. 177 |
| Business of the House. | .. 178 |
| Government Bills : | |
| The Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987. (Passed.) | 183 |
| The Andhra Pradesh Exhibition of Films on Television Screens through Video Cassette Recorders (Regulation) Bill, 1987. (Discussion not Concluded). | 211 |


PRINTED BY THE DIRECTOR OF [illegible]
AT LEGISLATIVE ASSEMBLY [illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri M.V. Krishna Rao. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri A. Dharma Rao. |
| | .. Sri A. Ramanarayana Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatraman. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghav[illegible]. |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhushana Rao. |
| | .. 7. Sri S. Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. S.G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | Smt. M. V. S. Jayalakshmi. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Seventh Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 20th January, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Irrigation Under Krishna and Godavari Deltas

51—

*1622–Q.–Sri G. Butchaiah Choudary (Rajahmundry) :—Will the Minister for Major & Medium Irrigation be pleased to state :

(a) whether it has come to the notice of the Government that the Irrigation under Krishna and Godavari Delta by panta canals becomeing unprofitable for the ryots due to huge wastage of water by seapage as the Irrigation system is very old one; and

(b) if so, the steps being taken in this regard?

పెద్ద తరహా, మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణ మూర్తి):—(ఎ) నీరు కారిపోవటం వలనే కాకుండా, నీటిని ఎక్కువగా తీసుకొని, మురుగు కాల్వలలోనికి వదలి వేయటం వంటి క్రమశిక్షణారాహిత్యపు నీటి నిర్వహణవల్ల ముఖ్యంగా ఖరీఫ్ పంట కాలంలో కృష్ణా, గోదావరి డెల్టాలలో తగినంత నీరు వృధా అవుతున్న మాట నిజమే. ఇందువల్ల రైతులకు వ్యవసాయం సాఫసాటిగా లేదనటం నిజంకాదు. నీటిపారుదల వ్యవస్థకే ఈ వృధా అయిన నీరు లెక్కించవలసివుంది.

(బి) నీటిపారుదల వ్యవస్థను ఆధునీకరించటంవలన చాలావరకు నీరు పొదుపు చేయవచ్చు. కృష్ణా, గోదావరి నీటిపారుదల వ్యవస్థలను ఆధునీకరించటానికి అంచనాలను కేంద్ర జల సంఘం ఆమోదంకోసం పంపటం జరిగింది. సంఘం

---

*An asterisk before the name indicates confirmation by the Member.

ఆమోదం లభించిన తర్వాత నిధుల లభ్యతను బట్టి దశలవారిగా ఆధునీకరణ పనిని చేపట్టటం జరుగుతుంది ఈ పథకాలను అమలుచేయటానికి పెద్ద మొత్తాలలో నిధులు అవసరమైనందువల్ల ప్రపంచ బ్యాంకు సహాయం వంటి బయటి సహాయాన్ని పొందటానికి కూడా ప్రయత్నాలు చేయటం జరుగుతున్నది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—బ్రిటిష్ వారి కాలంలో దాదాపు 130 సంవత్సరముల క్రిందట నిర్మించబడ్డ కాల్వలు, కల్వర్టులు పురాతనం అయిపోయి చాలా చోట్ల పాడై పోవడం జరిగింది. కాల్వలలో లైనింగ్ లేనందువల్ల నీరు వృధా కావడం, విస్తీర్ణం పెరిగిన తరువాత టైలెండ్ లో ఉన్నవారు నీరు రాకుండా యిబ్బందులు పడుతున్నారు. కాల్వల మోడర్నైజేషన్ అంటున్నారు. ఆ మోడర్నైజేషన్ కార్యక్రమం యేమిటో తెలియజేసి ఆర్థికపరమైన సహాయం యేమిటో ఆ వివరాలు తెలియజేస్తారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— రీసెంట్ గా వచ్చిన వరదలువల్ల యీ కెనాల్స్ డేమేజ్ కావడం జరిగింది. దీనికోసం ప్రభుత్వం దాదాపు రూ. 47 కోట్లు ప్రొవైడ్ చేయడం జరుగుతుంది. మోడర్నైజేషన్ ఆఫ్ కెనాల్స్ గురించి దాదాపు రూ. 450 కోట్లు యీ కృష్ణా, గోదావరి నీటిపారుదల వ్యవస్థను ఆధునీకరించడానికి సి.డబ్ల్యు.సి. కి ప్రపోజల్ పంపించడం జరిగింది. 1985-86 లో లేటెస్టుగా ప్రపోజల్ పంపించడం జరిగింది.

The following are the proposals :—

1) Lining of Irrigation canals to augment carrying capacity; 2) Changes in operation of canal systems to ensure proper distribution of water supplies to crops; 3) Changes in cropping pattern and introduction of multiple crops keeping in view the claimitic conditions under which there could be maximised production; 4) Judicious water management with proper levelling for maximum production; 5) Remodelling of canals for adequate and timely delivery of watere 6) Improvements to communication facilities; 7) proposals for drainage development; 8) Proposals for additional crops; drainag; works to enable greater efficiency in operation system and farm development; 9) proposals for creation of infra-structural execution on seed bed-tanks; ఇవన్నీ దీనిలో యిన్వాల్వ్ అయి ఉన్నాయి.

శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :—1985లో కృష్ణా బేరేజ్ కట్టిన తర్వాత రెండున్నర లక్షల ఎకరాలు మాత్రమే సాగు అయ్యేది. అది యిప్పుడు 11 లక్షల ఎకరాలకు పెరిగింది. దీనికి నీటిని సరఫరా మెయిన్ లైన్ చేయడం చాలా యిబ్బందిగా ఉంది. ఈ కృష్ణా యీస్టర్న్ మెయిన్ హెడ్స్ కు స్లూయీసెస్, స్కోర్చెస్ యేర్పడినాయి. దీనిని మరమత్తు చేసే ముందుగా జాగ్రత్త చర్యలు నిర్వహించాలి. లేకపోతే రబీ పంటలకు టెయిలెండ్ లో

ఉన్న రైతులకు నీరు లేక చాలా యిబ్బంది పడుతున్నారు. పంటలు నాశనం అవుతున్నాయి. ఈ కెనాల్స్ మోడ్రనైజేషన్‌ను కూడా వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అధ్యక్షా, వారు చెప్పినట్లు కృష్ణా డెల్టాలో 12 లక్షల ఎకరములు ప్రస్తుతం సాగు అవుతున్నది. కాని ఖరీఫ్ కాలంలో యే మాత్రం నీటికి యిబ్బంది కాకుండా జరుపుతున్నాము. రబీ పంటకు కొంత యిబ్బంది జరిగిన మాట వాస్తవమే. ఈ కెనాల్స్ లైనింగ్, దీని మోడ్రనైజేషన్ గురించి సి. డబ్ల్యు. ఎస్. కు ప్రపోజల్ పంపించడం జరిగింది

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—పోస్ట్ బేరేజ్ లాభాలు డెరైవ్ చేయడానికి గోదావరి బేరేజ్‌కు యే విధమైన చర్యలు తీసుకున్నారు ? ఆల్‌రడీ బెరేజ్ కనస్ట్రక్షన్ పూర్తి అయింది కాబట్టి గతంలో 130 సంవత్సరముల క్రిందట త్రవ్విన కాలువలు, యిప్పటికి ఆయకట్టు పెరిగిపోయింది కాబట్టి what exactly are the steps taken by the Government to derive the post-barrage benefits ? రెండవ ప్రశ్న యేమిటంటే సైమల్‌టేనియస్‌గా యీ డ్రయినేజ్ ప్రాబ్లమే దీనిని కాంప్రెహెన్సివ్‌గా సర్వే చేసి ఒక కాంప్రెహెన్సివ్ ప్లాన్ అమలు చేయబోతున్నారా ? దీనికి మీరు యియర్ మార్క్ ఫండ్స్ ఎలాట్ చేస్తున్నారా ? ఏలేరు తెలుగుగంగ ప్రాజెక్టుకు రూ. 100 కోట్లు ఎలాట్ చేస్తామంటున్నారు. ఈ డ్రయినేజ్ సిస్టమ్స్‌కు యెంత ఎలాట్ చేస్తున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ పోస్టు బేరేజ్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ఒకటి గురించి వారు అడిగినారు. ఈ ధవళేశ్వరం ఆనకట్ట క్రొత్తది నిర్మించుకున్న తర్వాత యీ పాత ఆనకట్టలో ఉన్నటువంటి ఫీట్ మూడింటిలోకి పైన ఒక ఫీటు లెవెల్ వరకు నీరును పొదుపు చేయడానికి అవకాశం యేర్పడింది. దాని తర్వాత వారు చెప్పినట్లు నిధులు యీ మాస్టర్ ప్లాన్‌లో మేము తయారు చేసుకున్నాము. నిధుల కొరత ఉంది. దాదాపు స్ట్రక్చర్స్‌కు రూ. 47 కోట్లు, ఎర్త్ వర్క్స్‌కు రూ. 40 కోట్లు, డ్రయినేజ్‌కు రూ. 40 కోట్లు అని మాస్టర్ ప్లాన్ తయారు చేసుకున్నాము. ఈ విధంగా టాప్ ప్రయారిటీ యిచ్చి యీ ఫండ్స్ యెట్లా ఎలాట్ చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇంకా ఎలాట్‌మెంటు చర్య తీసుకోలేదు. ఇంతకు ముందు మెయిన్ ఆన్సర్‌లో యిచ్చినట్లుగా యీ పథకాలను అమలు చేయడానికి బయట సహాయానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా అమెరికన్, నెదర్లాండ్ మంచి యేదైనా సహాయం రాబట్టుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—అధ్యక్షా, యీ ఖరీఫ్‌లో మొత్తం 12 లక్షల ఎకరాలకు నీరు పారుతోంది. రబీలో తక్కువ పారుతోందని చెప్పినారు. అసలు యీ ఖరీఫ్‌లో పారగా యెంత నీరు సముద్రంలోకి పోతోంది. ఈ రబీలో పారగా యెంత నీరు సముద్రంలోకి పోతోంది ? రబీలో పారగా పోయే మిగులు నీరుని నిల్వ చేసుకోవడానికి యేదైనా ఆలోచిస్తారా ?

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి :—అధ్యక్షా, యిది కేవలం బేరేజ్. నీరు నిల్వ చేసుకొనేందుకు యిది రిజర్వాయరు కాదు. కాబట్టి ప్రకాశం బేరేజ్ కాని గోదావరి బేరేజ్ కాని . . .

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—నేను అడిగింది యెంత నీరు పోతోంది అనేది చెప్పాలి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఎంత నీరు పోతోంది అనేది చెప్పలేము. వరదలు వచ్చినప్పుడు గంటకు 30 లక్షల క్యూసెక్స్ నీరు కూడా పోయింది. అదేవిధంగా తగినంత నీరు ఖరీఫ్‌లో యివ్వగల్గుతున్నాము. గవర్నమెంటు రబీలో సెంట్ పర్సంట్ ట్రాన్స్ ప్లాంటేషన్ యివ్వడానికి యేర్పాటు చేసింది. దీనికి కావలసిన నీరు ప్రతి సంవత్సరం యివ్వడానికి తగిన ప్రయత్నాలు చేస్తోంది. ఈ సంవత్సరం పూర్తిగా సెంట్ పర్సంట్ యివ్వడం జరుగుతోంది.

8-40 a.m. శ్రీ యస్. రాఘవరెడ్డి :— కృష్ణా డెల్టా క్రింద ఉన్న 12 లక్షల యకరాలకు నీరు యిచ్చారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— కృష్ణా డెల్టాలో రెండవ పంట గురించి రైతులు ముందుకు రాలేదు. ప్రభుత్వము నీరు యివ్వదలచుకున్నది. కాని డ్రైన్సు మరమ్మత్తుల గురించి రైతులు తమ ఏరియాలో నీరు తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. రైతులు కోరిన విధంగానే గవర్నమెంటు వదలివేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—కృష్ణా, గోదావరి డెల్టాలలో నీరు వృధా కావడము, రైతు నష్టపడడం అనేది ఏవిధంగా జరుగుతూ వస్తున్నది అంటే వాటరు మేనేజ్‌మెంటు లేకపోవడం వలన, అధికారులు, రైతులు కూడా నీరును సక్రమంగా ఉపయోగించుకొనకపోవడంవలన ఒకటి రెండు దశాబ్దాలలో ఆ ఏరియాలు వ్యవసాయానికి ఏ మాత్రము పనికి రాకుండా పోతుందని అవి ఇసుక ఎడారులుగా మారుతాయని శాస్త్రజ్ఞులు, రిపోర్టులు, చెబుతున్న మాట వాస్తవమేనా ? ఆధునీకీకరణ చేయడం అనేది ఒక ప్రక్క అవసరమే. కాని అంతకంటే అత్యవసరమైనది ఆధునీకీకరణతో పాటు వాటరు మేనేజుమెంటు విషయంలో నీరును పొదుపుగా ఉపయోగించడంలో సాంకేతిక పద్ధతులు ఉపయోగించడం ద్వారా కూడా యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకుని రెండు డెల్టా ప్రాంతాలలో నీరు వృధా కాకుండా ఉండేందుకు భూమిని కాపాడుకునేందుకు దోహదపడే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవమే. ఆధునీకీకరణే కాకుండా ప్రభుత్వము ఈ రోజున పై కమిటీని ఏర్పాటు చేసి ఎంత కమాండ్ ఏరియా తీసుకురావచ్చునో ఆలోచన చేస్తున్నది. రైతుల విషయంలో కృషిక్ పరిషత్తు అని బిల్లు ప్రవేశపెట్టబోతున్నది ప్రభుత్వము. అందులో ఫార్మర్సును కూడా పార్టిసిపేట్ అయ్యేటట్లు వారిని ఇన్‌వాల్వ్ చేసే కార్యక్రమం గురించి ఆలోచన చేస్తున్నాము. ఇదివరలో ఉన్నటువంటి ఇరిగేషను

బిల్లు స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేసే విధానము గురించి కూడా ఆలోచిస్తున్నాము. ఇందులో నీరు దుర్వినియోగము చేస్తే పెనాల్టీ వేసే విధానము ఉంది. దానిని స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేసే విధానము ఆలోచన చేస్తున్నాము.

డాక్టరు యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— కృష్ణా గోదావరి డెల్టాలలో పంట కాలువలు ద్వారా నీటిని విడుదల చేసే నీటి పారుదల వ్యవస్థ బాగా పురాతన మైనది కావడం వలన నీరు ఎక్కువగా నిరుపయోగం అవ్వడం అనే విషయం నిజమేనంటూ మంత్రిగారు కృష్ణా జలాలను సమగ్రమైన నీటి విలువ పద్ధతి ద్వారా నదీ జలాలను రాష్ట్రములోని దుర్భిక్ష ప్రాంతాలకు తరలించడం మా ధ్యేయం అని అన్నారు ; వాస్తవమేనా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఈ ప్రశ్నకు పోయిన నెలలో సమాధానం చెప్పడం జరిగింది. అది నిజమేనండి.

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి ( గుడివాడ ) :— వరల్డ్ బ్యాంకు లోను తీసుకుని మరమత్తులు చేస్తామంటున్నారు మంత్రిగారు. మా ఏరియాలో పామర్రులో స్లూయిసెస్ పూడిపోయినవి. కాలువలు పూడికలు తీయించకపోతే ఎట్లాగు ? డ్రైన్సు బాగుచేసి కాలువలు పూడికలు తీయించడానికి ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— డ్రైన్సు రిపేర్సు ప్రతి సంవత్సరము చేస్తూనే ఉన్నాము. తప్పనిసరి ఉన్న చోట్ల తప్పకుండా చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :— ప్రభుత్వము డ్రైన్సు పట్ల సరియైన శ్రద్ధ తీసుకోకపోవడమువలన డ్రైన్సు సిస్టము సరిగా లేక మా ఏరియాలలో ఉన్నటువంటి గుండేరు, భీమసిద్ధి, అయినపూడి క్రింద ఉన్నటువంటి కొన్ని లక్షల యకరాలు ప్రతి సంవత్సరము మునిగిపోతున్నవి. 13 సంవత్సరాల నుంచి మరమ్మత్తులు లేవు. మనిషి యెత్తున ఇసుక మేటలు పొలాల్లో వేసి ఉన్నవి. మాస్టరు ప్లాను వేసాము. యీ సంవత్సరము బాగు చేస్తామని అంటున్నాము. రైతాంగానికి రెండవ పంట వేసినట్లయితే ఎట్లాగు సాధ్యమవుతుంది ? రెండవ పంటకు నీరు యిస్తామని చెబుతున్నారు. ఈ మరమ్మత్తులు మెకానికల్ డివైజ్ లేకుండా యిది సాధ్యం కాదు. దీని విషయంలో మంత్రిగారు ఏమి ఆలోచిస్తున్నారో తెలపియవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— డ్రైనేజి కార్యక్రమాలు డ్రైనేజ్ బోర్డు తరపున నియమితులైన అధికారి పర్యవేక్షిస్తారు. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— మోడరనైజేషను స్కీము టేక్ అప్ చేయడానికి 450 కోట్ల రూపాయలు కావాలని, ప్రస్తుతం డబ్బు లేదని మంత్రిగారు చెబుతున్నారు. దీనివలన ఆరు లక్షల యకరాలకు ఉపయోగము కలుగుతుంది. మా ఏరియాలో రవీంద్రపాడు, దుగ్గిరాల గ్రామాలలో డ్రైన్సు

మునిగిపోయి గ్రామాల్లోకి నీరు రావడం, సెప్టిక్ లెట్రిన్సులోకి కూడా పైకి నీళ్ళు రావడం జరుగుతున్నది. దుగ్గిరాల రాకు వద్ద నీరు నిలువ ఉండిపోతున్నది. టెయిల్ ఎండ్ వారికి నీరు అందడం లేదు. మెయిన్‌టెనెన్స్ గ్రాంటు అని యకరానికి 20 రూపాయలు యివ్వాలి. దానిని తగ్గించి యివ్వడం వలన మెయిన్‌టెయిన్ చేయలేక పోతున్నారు. నీటి తీరువా రేటు డబుల్ చేశారు కనుక మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ కూడా డబుల్ చేసేందుకు ప్రభుత్వము ప్రయత్నము చేస్తుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— మెయిన్‌టెనెన్స్ గ్రాంటు యకరానికి 15 రూపాయల నుంచి 20 రూపాయలకు పెంచడం జరిగింది. ధర్మారావు గారు చెప్పినట్లుగా అత్యవసరమయిన వలెన్‌రబుల్ పార్ట్సు గురించి కార్యక్రమము చేపడుతున్నాము. లైనింగ్, మోడరనైజేషను కెనాల్స్ చాలా అత్యవసరము; విదేశీ సహాయము తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. నెదర్లాండు, అమెరికన్ దేశాల ఆర్థిక సహాయం కోసము ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ డి. వీరయ్య చౌదరి (పొన్నూరు) :— ఇరిగేషను శాఖకు, డ్రైనేజ్ శాఖకు సమన్వయం లేదు. అందువలన జరగవలసిన పనులలో లోపము జరుగుతున్నది. కాబట్టి ఈ రెండు శాఖల అధికారులను సమావేశపరిచి సమన్వయ లోపము లేకుండా చూసి డ్రైనేజ్ కార్యక్రమాలు చేపడుతారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— రెండు శాఖలు ఇరిగేషను క్రిందనే ఉన్నవి. కాని ఆఫీసర్సు మాత్రము వేరుగా ఉంటారు.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— కెనాల్ సిస్టము బాగు చేయడానికి 7వ ప్రణాళికలో ఎంత డబ్బు కేటాయించారు ? దీనికోసము ప్రత్యేకమైన నిధి ఉన్నదా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— రీసెంట్‌గా ఫ్లడ్స్ వచ్చిన తరువాత మాస్టరు ప్లాను తయారుచేశాము. ఎర్త్ వర్క్సు గురించి 40 కోట్ల రూపాయలు, డ్రైనేజ్ వర్క్సు గురించి 40 కోట్ల రూపాయలు, కేనాల్స్ లైనింగు మోడరనైజేషను గురించి 40 కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించాలని అనుకున్నాము. ఈ నిధులు ఎట్లాగు తెచ్చుకోవాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను.

## Diversion of Water from River Bhadra

52—

*3713–Q.–Sri M. Eranna (Alur) :-Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether there is any proposal to divert water from the River Bhadra flowing in Karanataka to Rayalaseema ; and

(b) if so, the details thereof?

శ్రీ కె. కృష్ణమూర్తి :—(ఎ) ఎండ్ (బి): కర్నాటక ప్రభుత్వము 20 టి. ఎం. సి. నీటి పరిమాణముతో ఎగువ భద్రా రిజర్వాయర్ నిర్మాణానికి ఆలోచన చేస్తున్నది. ఈ రిజర్వాయర్ నుండి అనంతపురం ఎగువ తాలూకాలు అయిన రాయదుర్గ, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపూర్, పెనుగొండ ప్రాంతాలకు నీరు మళ్లించడానికి లోగడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దీనిని ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టడానికి ప్రతిపాదన చేసింది. ఈ విషయం పరిశీలనలో వుంది. 8-50 a.m.

శ్రీ పుల్లెల ఈరన్న :—గౌరవ మంత్రి గారు ఎపుడూ పరిశీలనలో వుందని అంటారు. భద్ర వేరు, తుంగ వేరు. ఈ భద్రా నదికి కర్నాటక వారు రిజర్వాయర్ కట్టారు. తుంగ వచ్చి భద్రలో కలిసినందున, తుంగభద్రా రిజర్వాయర్ వచ్చింది. ఎపుడూ రాయలసీమకు 2 టి.ఎం.సి.లు, 3 టి.ఎం.సి.లు నీరు ఇస్తామని అంటారు. అసలు నీరు 60 శాతం నీరు రావలసి వుంది. భద్ర నుండి యిచ్చే 2 టి.ఎం.సి.ల నీరు మాకు అవసరం లేదు. మాకు రావలసిన 60 శాతం నీరు మాకు రాయలసీమకు ఇస్తే చాలు. నేను ఈ మధ్య 15—1—87న దరోగా ట్యాంక్ వద్దకు వెళ్లాను. దాని యొక్క కెపాసిటి 610.1 ఎం.సి.ఎఫ్. అని అక్కడ బోర్డులో వ్రాయబడి వుంది. అంటే ఈ ట్యాంక్ యొక్క పూర్తి నీటి పరిమాణం ఎంత? కె.సి; హెచ్.ఎల్.సి; ఆర్.డి.ఎస్. ఎల్.ఎల్.సి. కి ఈ నీళ్ళే పోతున్నాయి మంత్రిగారు దీనిపైన ఏమి జవాబు ఇస్తారు? మూడవ ప్రశ్న, ఎల్.ఎల్.సి. క్రింద 165 కి.మీ. దగ్గర లిఫ్టు ఇరిగేషన్ చేస్తే- బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కడితే, అక్కడుండే సురువాయి, ఇరుపాక, అంకెర్ల, ఆలూరు ఏరియాలలో 70 కి.మీ. వరకు ఆ కెనాల్ క్రింద లిఫ్టు ఇరిగేషన్ ఏదీ లేదు. 1000 ఎకరాలకు నీరు అవసరముంది. లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే త్రాగడానికి నీరు లభిస్తుంది. ఇటు రైతులు బాగుపడతారు. దీనిని ప్రభుత్వము ఆలోచించి ఏదయినా ప్రతిపాదన చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—తుంగ భద్ర బేసిన్‌లో పి.డబ్ల్యు.సి. ఎవార్డు క్రింద కర్నాటక ఎలాట్‌మెంట్ 328 టి.ఎం.సి.ల నీరుంది. దానిలో కేవలం 20 టి.ఎం.సి. ల నీరు వారు వాడుకోవలెను. ఈ 20 టి.ఎం.సి.ల నీటికి గాను కర్నాటక ప్రభుత్వము వారు అప్పర్ భద్రపై ఒక రిజర్వాయర్ కట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. ఈ విధంగా ఆలోచన చేస్తున్నప్పుడు మన రాష్ట్ర ముఖ్య మంత్రిగారు కర్నాటక ముఖ్య మంత్రి గారికి ఒక ఉత్తరం ద్వారా, ఆ రిజర్వాయర్‌ను ఉమ్మడి ప్రాజక్టుగా చేపట్టడానికి వీలుంటుందో లేదో ఆలోచించమని తెలిపారు. దీనిపైన అధికారుల మీటింగు 1985 లో జరిగింది. దాని తరువాత నేను కూడా అక్కడకు వెళ్ళాను. ఈ ఇస్యూని డిస్కస్ చేయడం జరిగింది. 100 కి.మీ. డెడ్ ఎండ్ తరువాత రెండు బ్రాంచీలున్నాయి. ఒకటి 150 కి.మీ. రెండవది 200 కి.మీ. కలవి. ఒక కర్నాటక బౌండరీస్‌లో 2 లక్షల ఎకరాలకు 20 టి.ఎం.సి.ల నీరు వాడుకొన్నప్పుడు, మన బార్డరులో ఎగువ ప్రాంతాలకు 300 కి.మీ. రన్ చేస్తే, ఏ మాత్రం నీరు దాని క్రింద

వాడుకోవచ్చునో ఆలోచించి ఆ ప్రాజెక్టు ఫీజిబుల్ అవునా కాదా దీర్ఘంగా ప్రభుత్వము ఆలోచిస్తున్నది. దరోగా ట్యాంకు గురించి, ఎల్.ఎల్.సి. గురించి అడిగారు. దాన్ని గురించి వేరే ప్రశ్న వేస్తే మంచిది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు) :— కర్నాటక ప్రభుత్వము ప్రాజెక్టు విషయం ఆలోచిస్తున్నదని అన్నారు. కర్నాటక ప్రభుత్వము ఆలోచన చేసే పరిస్థితిలో వున్నపుడు, మన అనంతపురం జిల్లాకు నీరు వస్తుందని అనుకోవడం — ఒక విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో ఇపుడే చొరవ తీసుకొని ప్రయత్నించడం అవసరం. ప్రస్తుతం అనంతపురం జిల్లా, కర్నాటక జిల్లాకు సంబంధించి, హెచ్.ఎల్.సి.ఎల్.ఎల్.సి; కెనాల్స్‌లో దాదాపు 30 శాతం సీపేజీ అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే, వాటిని మాడ్రనైజ్ చేయటానికి ప్రభుత్వము చర్య తీసుకొంటుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అనంతపురం జిల్లాలో ఎగువ ప్రాంతాల క్రింద ఈ ప్రభుత్వము 4 ప్రతిపాదనలు చేసింది.

1. పారెలెల్ హెచ్.ఎల్.సి. కెనాల్‌ను బుక్కపట్టణం ట్యాంక్ వరకు తీసుకొని రావడానికి, (2) కె.సి. కెనాల్ అసిస్టెన్స్‌కు 10 టి.ఎం.సి.ల నీటిని హెచ్.ఎల్.సి. కెనాల్ నుండి డ్రా చేయడం, (3) ఆర్.డి.ఎస్. ఇంప్రూవ్‌మెంట్ ఇంకా భద్రా వాటర్ యూజ్ చేయడం అంటే నేను ఇపుడు ఆన్సర్ చేసే ప్రతిపాదన ఈ 4 ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. వారు చెప్పినట్లుగా కె. సి. కెనాల్, ఎల్. ఎల్. సి. క్రింద ఇవి ఇదివరకే ప్రభుత్వ ఆలోచనలోకి వచ్చి వున్నాయి. దానికై ప్రపంచ బ్యాంకు నుండి ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేస్తున్నాను. కె సి. కెనాల్. సిస్టం, ఎల్.ఎల్ సి, ఆర్.డి.ఎస్. కూడా ఈ 7 ప్రాజెక్టులలో ఇమిడి వున్నాయి. సెక్రటరీ ఇపుడు అమెరికాలో వున్నారు. తప్పకుండా వారి సహాయం అందుతుంది. దాని ఇంప్రూవ్‌మెంట్ త్వరలో చేపడతామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :—వాటర్ సీపేజి విషయంలో ఆర్. డి. ఎస్. కెనాల్ గురించి చెప్పారు. పాత కాలువలు చెడిపోవడంవల్ల, తుంగభద్ర డ్యామ్ నుండి 80 వేల ఎకరాలు పారడానికి బదులుగా, 40 వేల ఎకరాలు కూడా పారడం లేదు. దాని కొరకు క్రిష్ణా, గోదావరి డెల్టాలలో ఏవిధంగానైనైతే 350 కోట్లు ఖర్చు పెడుతున్నారో ఇక్కడ కూడా అదే మాదిరిగా ఖర్చు పెట్టడానికి ప్రపోజల్ పెట్టారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఇంతకు ముందే తెలియజేశాను. ప్రపంచ బ్యాంక్ అసిస్టెన్స్ ఆర్.డి.ఎస్.కు వస్తుంది, ఇపుడు సెక్రటరీ ఇర్రిగేషన్ అమెరికాలో వున్నారు.

శ్రీ ఎన్. గాది లింగప్ప (గుత్తి):—అనంతపురం జిల్లాకు హెచ్.ఎల్.సి. కెనాల్ ద్వారా వచ్చే నీటిని కర్నాటక రాష్ట్రములో దరోజి ట్యాంకు దగ్గర గండి కొట్టి, దాదాపు 100 టి. ఎం. సి. నీటిని వాడుకొంటున్నారు;

ప్రతి సంవత్సరం. దీనివల్ల నెల రోజుల నుండి అనంతపురం జిల్లా చాలా ట్రబుల్ పడుతున్నది. కనీసం గత రెండు సంవత్సరాల నుండి జరుగుచున్న ఈ అక్రమ విధానము ఇకముందు జరుగకుండా, ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— పరిశీలన చేస్తాము.

శ్రీ మసాల ఈరన్న :— హెచ్.ఎల్.సి. క్రింద నైతేనేమి, ఎల్.ఎల్.సి. క్రింద నైతేనేమి పై లెండ్స్ క్రింద పన్ను కట్టే రైతులకు నీరు లేదు. కర్నాటకలో లక్ష 50 వేల ఎకరాలు సాగు అవుతున్నది. మా రాయలసీమ జిల్లాలలో కనీసం 500 ఎకరాలు కూడా లేదు. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వము చర్య తీసుకొంటుందా ? గౌరవ సభ్యులు గాధి లింగప్పగారు చెప్పింది నూటికి నూరు పాళ్లు నిజం. నేను రుజువు చేస్తాను. దరోగా ట్యాంకులో 100 టి.ఎం.సి. నీరుంది. రుజువు చేస్తాను, హౌస్ కమిటీని వేయండి. రాయలసీమకు వచ్చే నీటిని వారు వాడుకొంటున్నారు. ప్రభుత్వము వారితో మాట్లాడటానికి ఎందుకు భయపడుతున్నారు ? మా రైతులకు పూర్తిగా అన్యాయం జరుగుచున్నది. గట్టి చర్యలు తీసుకోడానికి సభలో హామీ ఇస్తారా ? నేను ప్రత్యేకించి దానిని దృష్టిలో పెట్టుకొని వున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—ఈ ప్రశ్న భద్రా వాటరుకు సంబంధించింది.

## Polytechnics in each District

53—

*6247- Q.—Sri K. Nageswara Rao (Kothagudem) :—Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state :

(a) whether there is any proposal to open atleast one Women's Polytechnic for two Districts each and one Boy's Polytechnic for each District ; and

(b) if so, the time by which they are expected to be started ?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు):—

(ఎ) అవునండి.

(బి) 7 వ పంచవర్ష ప్రణాళిక 1985–90 కాలంలో అమలు పరచడం జరుగుతుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— ఏ యే జిల్లాలలో మహిళా పోలిటెక్నిక్ 9-00 a.m.
కాలేజస్ పెడుతున్నారు. ఖమ్మం జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది వుంది. సెంట్రల్ గవర్నమెంటు వారు ఒక 600 కోట్లతో హెవీ వాటర్ ప్లాంటును కూడా అక్కడ పెడుతున్నారు. ఈ పరిస్థితులలో ఖమ్మం జిల్లాలో మహిళా పోలిటెక్నిక్ కాలేజి పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

(Mr. Deputy Speaker in the Chair).

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :— ఇప్పటికి 22 జిల్లాలలో బాయస్ పోలో టెక్నిక్ ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాకుళం, కరీంనగర్, నల్గొండ జిల్లాలలోను సికిందరాబాదులోను మహిళా పోలిటెక్నిక్కుస్స ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. 7వ ప్లానులో ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—ఇప్పటికి ఎన్ని జిల్లాలలో ఏర్పాటు చేశారు ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :— ఇప్పటికి 9 జిల్లాలలో ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఖమ్మంలో కొన్ని పరిశ్రమలు వస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో మహిళా పోలో టెక్నిక్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా ? ఏయే జిల్లాలలో ఇవి పెట్టేందుకు అవకాశం ఉంది అనుకుంటున్నారో వాటి పేర్లు చెబుతారా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :—ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం రెసిడెన్షియల్ పోలో టెక్నిక్ బాయిస్ కొరకు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా పోలో టెక్నిక్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమీ లేదు. శ్రీకాకుళం, సూర్యాపేట, కరీంనగర్, సికిందరాబాద్ ఇట్లా నాలుగు జిల్లాలలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— మహబూబ్ నగర్ జిల్లాలో పోలిటెక్నిక్ కొరకు ఒకతను ఇదివరకే ఒక బిల్డింగు కొంత లాండు ఇవ్వడం జరిగింది. ఆ బిల్డింగును ఇంతవరకు ఉపయోగించుకోలేదు. అది కోటి రూపాయలు ఖరీదు చేస్తుంది. ఆయన వ్రాసిన ప్రకారం అది దానికి వాడుకోకపోతే తిరిగి అతనికి వెళ్ళిపోతుంది. కాబట్టి దానిని వాడుకొనుటకు అక్కడ కూడా ఒక పోలిటెక్నిక్ పెట్టడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :— మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటికే రెండు పోలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. గౌరవ సభ్యులు మహిళ పోలిటెక్నిక్ అడుగుతున్నారు కాబట్టి పరిశీలిస్తాము.

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) :—హుస్నాబాద్ ఏరియాలో డ్రౌట్ ఏరియాలో ఒక పోలిటెక్నిక్ ఇవ్వడానికి పరిశీలిస్తామని ఇదివరకు అన్నారు. ఇప్పుడు ఈ సందర్భంలో అది వాగ్దానం చేస్తారా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :— ప్రభుత్వ విధానం ఇప్పటికి ఈ నాలుగు పోలిటెక్నిక్ కాలేజీలు ఓపెన్ చేయవలసి ఉంది. ఇవి ఓపెన్ చేసిన తరువాత కొత్త వాటి గురించి ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :—ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కోస్తా జిల్లాలలో గరల్స్ పోలిటెక్నిక్కుస్స ఎన్ని ఇచ్చారు ? తెలంగాణా జిల్లాలలో ఎన్ని ఇచ్చారు, రాయలసీమ జిల్లాలలో ఎన్ని ఇచ్చారు ? 1983 తరువాత ? వివరాలు చెప్పగలరా ?

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :— రీజియన్ వైజ్ అని ఏమీ లేదు, ప్రతి రెండు జిల్లాలకు ఒక గరల్సు పోలిటెక్నిక్ ఇవ్వడం జరుగుతుంది. తప్పకుండా తెలంగాణా, రాయలసీమ కూడా వీటిలో కవర్ అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—కోస్తా జిల్లాలు 9 ఉంటే ఇప్పటికి నాలుగు గరల్సు పోలిటెక్నికుస్ ఇచ్చారు. తెలంగాణాలో 9 జిల్లాలు ఉంటే ఇప్పటికి మూడు ఇచ్చినారు. రాయలసీమలో ఇప్పటికి నాలుగు గరల్సు పోలిటెక్నికుస్ ఉన్నాయి. ఈ విధమైన వ్యత్యాసమెందుకు ? జిల్లాలనే కాకుండా ప్రాంతాలను కూడా దృష్టిలో పెట్టుకుని చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :—ప్రభుత్వ విధానం ప్రకారం రెండు జిల్లాలకు ఒకటి ఇవ్వాలని. గౌరవ సభ్యుల సూచనను తప్పకుండా దృష్టిలో అది కూడా సెట్ రైట్ చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— సికిందరాబాద్‌లో గరల్సు కోసం గవర్నమెంటు పోలిటెక్‌నిక్ లేదు.

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :— వచ్చే సంవత్సరం సికిందరాబాద్‌లో ప్రభుత్వ పరంగా ఒక గరల్సు పోలిటెక్‌నిక్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథెని) :— కరీంనగర్ జిల్లా ఏజన్సీ ఏరియా అయిన మంథెన, మహాదేవపూర్ ఏరియాలలో అంతా గిరిజనులు. అక్కడ వారికి ఒక ఐ. టి. ఐ. గాని పోలిటెక్‌నిక్ గాని ఇవ్వకపోతే వారి బ్రెయిను డైవర్టు అయి వేరే ఉద్యమానికి తయారవుతారు. అటువంటి ప్రాంతాలలో పోలిటెక్‌నిక్‌లు పెట్టేందుకు ఆలోచిస్తారా ?

(Mr. Speaker in the Chair)

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :— కరీంనగర్ జిల్లాలో బాయస్ పోలిటెక్నిక్ ఇప్పటికే ఉంది. గరల్సు పోలిటెక్‌నిక్ కూడా పెట్టడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు సూచన దృష్టిలో పెట్టుకుని చూస్తాము?

శ్రీ ఎం. రామకృష్ణారావు(ఖమ్మం) :—ఎక్కడైతే పరిశ్రమలు ఉన్నాయో, ఎక్కడైతే పరిశ్రమలకొరకు భూములు పోగొట్టుకున్నారో అటువంటి చోట్ల ప్రిఫరెన్సు ఇచ్చి పెద్ద పెద్ద పరిశ్రమలు పెట్టిన చోటే పోలిటెక్‌నిక్కు పెట్టడానికి ఏమైనా ప్రిఫరెన్సు ఇస్తారా ? లేకపోతే ప్రయివేటు కాలేజీలకు పర్మిషన్ ఇస్తారా ?

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :— ఎక్కడైతే పరిశ్రమలు ఉన్నాయో ఆ ప్రాంతాలను సెలెక్టు చేసుకోడానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రయివేటు కాలేజీలకు పర్మిషన్ ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) : — చదువుకున్న తరువాత ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. బి. కాం. చదివిన తరువాత బేకార్ అవుతున్నారు. కాబట్టి టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉంటే బాగుంటుంది. మనకు ఆర్డినెన్సు ఫాక్టరీ వస్తున్నది, స్టీలు ప్లాంటు వస్తున్నది. ఆ యా ఇండస్ట్రీస్‌కి తగినటువంటి కోర్సుని అంటే వారికి ఉన్న రిక్వయిర్‌మెంటు ప్రకారం ఆ యా కోర్సులను అక్కడ పెడితే బాగుంటుంది. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో ప్రతి తాలూకాలలోను ఒక పోలిటెక్నిక్, ప్రతి జిల్లాకు రెండు మూడు ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి మన రాష్ట్రం నుంచి అక్కడకు వెళ్లిన విద్యార్థుల ఇస్తున్న డబ్బునుంచే వారు కాలేజీలు కట్టుకుంటున్నారు. మన డబ్బుతోనే
9-30 a.m. పెడుతున్నారు. తరువాత ఈ ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, స్టీలు ప్లాంటు మన రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్నాయి కాబట్టి వాటికి సంబంధించిన కోర్సులను కూడా యీ పోలిటెక్నిక్ కాలేజీలలో సబ్జక్టుగా ఇన్‌క్లూడ్ చేస్తారా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు : — ఆయా జిల్లాలలో ఉండే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని, యిపుడు నూతన విద్యావిధానాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని కొత్తగా కోర్సులను ప్రారంభం చేస్తున్నాము. యిపుడు నూతనంగా ఎలక్ట్రానిక్స్ సబ్జక్టు చాలా అవసరం కాబట్టి దానిని ప్రారంభించడం జరుగుతోంది. తరువాత మన రాష్ట్రంలో ప్రభుత్వపరంగా పోలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. త్వరలోనే యింకా యీ పాలిటెక్నిక్ కాలేజీలను ప్రభుత్వపరంగా ఓపెన్ చేయడం జరుగుతుందని చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబాలి (సుజాతానగర్): — యిపుడు ప్రశ్న వేసి నాగేశ్వరరావుగారి ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ఖమ్మం జిల్లా ఇండస్ట్రియల్ ఏరియాగా పెరుగుతున్నది అక్కడ యింకా ప్రభుత్వపరంగా పోలిటెక్నికల్ కాలేజీలు తెరిచి విద్యార్థులకు పరిశ్రమలలో ఉపయోగించే కోర్సులను ప్రవేశ పెట్టాలి. ఆ విధంగా ఒక జిల్లాలో పరిశ్రమలు ఉన్నా అక్కడ పోలిటెక్నిక్ కాలేజీలు లేక విద్యార్థులు లేక నాన్ లోకల్స్ ఆ ఫ్యాక్టరీలలో, పరిశ్రమలలో ఉద్యోగాలు సంపాదించుకోవడం వల్ల ప్రాంతీయ బేధాభిప్రాయాలు కూడా తలెత్తుతున్నాయి. కాబట్టి ఖమ్మం జిల్లాలో యింకా ప్రభుత్వం పోలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు : — ఖమ్మం జిల్లాలో యిప్పటికే మూడు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. అవి ఒకటి గవర్నమెంటు, ఒకటి ప్రయివేటు రంగాలలో ఉన్నాయి. రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీ కూడా ఖమ్మం జిల్లాలో ఓపెన్ చేయడం జరిగింది. అయినా ప్రత్యేకించి పరిశ్రమలు ఉన్నాయి కాబట్టి అదే జిల్లాలో యింకా పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయడం కుదరదు.

شری ابراهیم بن عبداللہ مسقطی :- ہمارے منسٹر صاحب نے فرمایا کہ سکندرآباد میں ایک پالیٹکنک کالج کھولا جارہا ہے۔ بہت ہی اچھی بات ہے۔ آپ اندازہ لگائیے کہ اولڈ سٹی میں آج تک ایک بھی پالیٹکنک کالج نہیں ہے کاٹے دھن میں کئی انڈسٹریز ھیں اسلئے کم سے کم اولڈ سٹی میں ایک پالیٹکنک کالج کی ضرورت ہے۔ سب سے زیادہ مسلمان اولڈ سٹی میں رہتے ھیں۔ سکندرآباد جا کر کس طریقہ سے پڑھ سکتے ھیں۔ حیدرآباد آندھرا پردیش کا صدر مقام ہے اسلئے یہاں پر کم سے کم دو پالیٹکنک کالج کھولے جائیں۔

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :—వచ్చే సంవత్సరం సికింద్రాబాదులో ఒక పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయడం కోసం ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. గత సంవత్సరం హైదరాబాదులో ఒకటి ఓపెన్ చేసాము.

شری ابراهیم بن عبداللہ مسقطی :- اولڈ سٹی میں ذکور کیلئے پالیٹکنک کالج کی بات نہیں کر رہا ہوں بلکہ اناث کیلئے کر رہا ہوں۔

مسٹر اسپیکر :- بڑی اچھی بات ہے کہ ذکور کیلئے تو کالج آگیا ہے آئندہ اناث کیلئے سونچینگے۔

شری ابراهیم بن عبداللہ مسقطی :- سوسائیٹیوں کی جانب سے تو چلائے جارہے ھیں بہت اچھی بات ہے لیکن میرے کہنے کا مطلب یہ ہے کہ گورنمنٹ کی طرف سے بھی کوئی کالج کھولا جائے۔

مسٹر اسپیکر :- میری رائے سے آپ کو اتفاق ہے۔

شری ابراهیم بن عبداللہ مسقطی :- جی ہاں ضرور اتفاق ہے۔

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— విద్యారంగంలో అభివృద్ధి అనేది వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత యివ్వాలనేది ప్రభుత్వం యొక్క ప్రిన్సిపుల్‌గా ఉండాలి. ఆ విధంగా కాక అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే యీ పాలిటెక్నిక్ కాలేజీలను ఓపెన్ చేస్తూ, వెనుకబడ్డ ప్రాంతాలలో రేపోమాపో ఓపెన్ చేస్తామని చెప్పడం న్యాయంకాదు. అసలు వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వానికి ఆలోచన ఉందా ?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :—అసలు యీ ప్రశ్న ఉత్పన్నంకాదు. ఎందుకంటే వెనుకబడిన ప్రాంతమనే కాకుండా ప్రతి జిల్లాలో కూడా పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాము. వెనుకబడిన, అభివృద్ధి చెందిన జిల్లాలు అనేది యిక్కడ ఉత్పన్నం కాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి పరిచే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. లేకపోతే వెనుకబడిన ప్రాంతాలు అదే విధంగా వుండిపోతాయి. కాబట్టి ప్రభుత్వం యీ విధంగా వెనుకబడిన ప్రాంతాల విషయం ఆలోచన చేస్తుందా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :— ఇప్పుడు వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి (చీరాల) :— చీరాలలో ఎక్కువగా చేనేత పారిశ్రామికులు ఉన్నారు. అక్కడ పాలిటెక్నిక్ కాలేజీ లేదు. చీరాలలో 80 ఎకరాల స్థలం కూడా యీ పాలిటెక్నిక్ కాలేజీకొరకు సేకరించి వుంది. కాబట్టి వేటపాలెంలో కానీ, చీరాలలో కానీ ఎక్కడో ఒకచోట పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందేమో మంత్రిగారు పరిశీలన చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :— ప్రతి జిల్లాకు పాలిటెక్నిక్ కాలేజీ కావాలని అడిగే ప్రశ్న యిక్కడ ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి):—అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే యీ పాలిటెక్నిక్ కాలేజీలు పెడుతున్నారు ? మంత్రిగారు జవాబులో 9 పాలిటెక్నిక్ కాలేజీలు రాష్ట్రంలో పెడుతున్నామన్నారు ? ఏ ఏ జిల్లాలలో ఎన్ని కాలేజీలు పెట్టడానికి ఎంత డబ్బు కేటాయించారు ? రాయలసీమలో ఎక్కడెక్కడ యీ కాలేజీలు ప్రభుత్వం పెట్టబోతున్నదో మంత్రిగారు చెబుతారా ?

శ్రీమతి ఇ. శీతారామమ్మ (కూచినపూడి):—నా నియోజకవర్గం చాలా వెనుకబడి ఉంది. అక్కడ ఎస్.సి. లు, ఎస్.టి. లు చాలామంది ఉన్నారు. కాబట్టి మాకు లేడీ పాలిటెక్నిక్ కాలేజీ అవసరం చాలా ఉంది కాబట్టి ఏర్పాటు చేస్తారా ? మా ఏరియాలో యీ కాలేజీ ఏర్పాటు చేయడానికి బిల్డింగ్సు చాలా ఉన్నాయి. కాబట్టి అక్కడ గరల్స్ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు:—రాయలసీమ ఏరియాలో చిత్తూరులో, పలమనేరు ప్రాంతంలోనూ, కడప జిల్లాలోనూ యీ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కావిస్తున్నది. అట్లాగే యింకా నాలుగు జిల్లాలు శ్రీకాకుళం, నల్లగొండ జిల్లా సూర్యాపేట, కరీంనగర్, సికింద్రాబాదులలో యీ లేడీ పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నాను.

9-20 a.m. Mr. Speaker :—Questions 54 and 55 are postponed at the request of the concerned Ministers.

## Reservoir on Varahalugedda

56—

*5145-Q.—Sarvasri D. Narayana Rao (Pathapatnam) and V. Narasimha Rao (Kothuru:)-Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that the foundation stone was laid for a reservoir on Varahalugedda, Lothoor in Srikakulam Dist.;

(b) if so, the stage at which the construction of the said reservoir stands at present and the expenditure incurred so far thereon ; and

(c) the time by which it is expected to be completed and water supplied to the Goppili and other areas ?

చిన్న తరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ టి. నాగేశ్వరరావు):—

(ఎ) అవునండీ.

(బి) గొప్పిలి—రెంటికోట బ్రాంచీలపై మట్టి కట్ట వేసే పని చాలావరకు పూర్తి అయింది. ముఖద్వారం వద్ద మాత్రం పనిపూర్తి కావలసివుంది. దీనిపై 8.30 లక్షల రూపాయలు వ్యయం చేయడం జరిగింది.

(సి) ఇప్పుడు మిగిలివున్న పనిని నిర్ధారించడమవుతున్నది. సవరించిన అంచనాను తయారు చేయడం జరుగుతున్నది. ఏజెన్సీని నిర్ధారణచేసి, సవరించిన అంచనాను మం రు చేసి, ఏజెన్సీ నిర్ణయించిన తరువాత మిగిలిపోయినపనిని పూర్తి చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ డి. నారాయణరావు:—అధ్యక్షా, వరహాలగడ్డపై రిజర్వాయరు నిర్మాణానికి 1977 లో శంఖుస్థాపన చేయడం జరిగింది. 10 సంవత్సరాలు అవుతున్నా ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడం దురదృష్టకరమైన విషయం. దీని నిర్మాణాన్ని ప్రభుత్వం ఎందుకు ఆపివేసిందో వివరించాలని కోరుతున్నాను. దీనిని పూర్తిచేయడానికి ఇంకా ఎంత డబ్బు ఖర్చవుతుంది ? నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ టి. నాగేశ్వరరావు:—రిజర్వాయరు నిర్మాణానికి 1977 లో శంఖుస్థాపన చేసిన మాట వాస్తవమే. అయితే రెంటికోట బ్రాంచి ఆయకట్టు దారులు కోర్టుకు వెళ్ళడం వల్ల కోర్టు ఆదేశాల మేరకు పనిని నిలిపివేయడం జరిగింది. దీని నిర్మాణానికి ఇంకా 4 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. దీనిని వచ్చే సంవత్సరం నాటికి పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నారాయణరావు:—రిజర్వాయరు నిర్మాణానికి మొదట 12 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేసారు, అందులో 8 లక్షలు ఖర్చయింది. మిగతా 4 లక్షల రూపాయలు సరిపోవు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దీనికోసం ఏమైనా కేటాయించారా ?

శ్రీ టి. నాగేశ్వరరావు:—ఇంకా కోర్టు లిఖితపూర్వకమైన ఆదేశాలు ఇవ్వలేదు. అయినా అంచనాలు సవరించడం జరుగుతుంది. అంచనాలమేరకు వచ్చే సంవత్సరం పనిని పూర్తి చేయడం జరుగుతుంది.

## Abolition of Kasimpet Jagir

57—

*6077-Q,—Sarvasri M.B. Chowhan (Devarakonda) G. Yadagiri Reddy (Ramannapet) and V. Narayana Rao (Sirpur) :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether Kasimpet Jagir of Chivyemla Mandal of Nalgonda District has been abolished ;

(b) whether there are any protected tenants on the said lands ; and

(c) whether any pattas have been issued in the name of Jagirdar for the lands which were in the possession of the Ryots and if so, the reasons therefor ?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :—(ఎ) నల్గొండ జిల్లాలో ఉన్న జాగీర్ జాబితా ప్రకారం కాసింపేట పేరు జాబితాలో లేదు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ యం. బి. చౌహాన్ :—ప్రశ్నలోని "ఏ" భాగానికి సమాధానం చెపుతూ కాసింపేట పేరు జాగీర్ లిస్టులో లేదని మంత్రిగారు అన్నారు. అట్లాగే "బి" భాగానికి 'సి' భాగానికి "తావులేదు" అని చెప్పారు. అలాంటప్పుడు ఆ భూములపై ఉన్న ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు హక్కుభుక్తం కల్పించే విధంగా పట్టాలు ఎందుకు ఇవ్వలేదు ? మీరు రక్షిత కౌలుదారీ చట్టాన్ని అమలుచేసి అక్కడి కౌలుదార్లకు భూమిని స్వాధీనం చేసాక అక్కడి జాగీర్దారు వారిని బేదఖలు చేసారని తెలిసింది. అది నిజమేనా ? అలా చేసినట్లయితే కౌలుదార్లకు పట్టాలు ఇవ్వడానికి మీరు సిద్ధమేనా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇది జాగీర్ విలేజ్ కాదనీ చెప్పాను. ఇది జాగీర్ గ్రామాల జాబితాలో ఉన్నదనే ఉద్దేశంతో గౌరవ సభ్యులు ప్రశ్న వేసారు. ఇది జాగీర్ గ్రామాల లిస్టులో లేదు, కాని సెటిల్‌మెంట్‌లో పట్టాలు ఇవ్వడం జరిగింది. కొందరు నవాబు కాలంలో కౌలుకు తీసుకొన్నారు, అందులో కొందరు సబ్-లీజుకు కూడా ఇచ్చారు. వారికి అప్పటి సెటిల్‌మెంట్‌వారు పర్మినెంట్ పట్టాలు ఇవ్వడం జరిగింది. పోతే కాసింపేటలో వున్నటువంటి లేక దురాతిపల్లిలో వున్నటువంటి మెయిన్ విలేజెస్‌లోగానీ, హామ్లెట్స్‌లోగానీ కాసిం అనే అతని వారసులు మహమ్మద్ యూసుఫ్, ఉస్మాన్ అలీ, మహమూద్ అలీ మొదలైనవారికి 632 ఎకరాల 18 సెంట్లు ఉన్నాయి. ఇంకా యూసుఫ్ అలీ అనేవారికి 578 ఎకరాలు ఉన్నాయి. ఇవి జాగీర్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారంగా వచ్చినవి కావు, ఇది జాగీర్ విలేజ్ కాదు. వాళ్లకు పట్టాలుగా వచ్చినట్లు తెలుస్తోంది. వారికి భూసంస్కరణలు కూడా వర్తింపజేసారు. ఫలితంగా కాసిం

వారసుల నుంచి 29 ఎకరాల పైచిలుకు భూమిని తీసుకొని 22 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇక ప్రొటెక్టెడ్ టెనెంట్స్ విషయం చెప్పారు. సెక్షన్ 38 (ఇ) క్రింద 85 మంది ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు 80 ఎకరాల 37 సెంట్లకు సంబంధించి సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది. ఇది జాగీర్ విలేజ్ కాదు కాబట్టి కొందరి ప్రైవేటు ప్రాపర్టీ కాబట్టి ఇది టెనెంట్స్‌కు, ల్యాండ్ ఓనర్సుకు మధ్యగల వ్యవహారం. అందువల్ల ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతువారీ పట్టాలు ఇచ్చే ప్రశ్న రాదని మనవిచేస్తున్నాను. రైతులవారీ పట్టాలు కాక ఆక్టు క్రింద ఏమైనా ఉంటే ప్రభుత్వం జోక్యం చేసుకొంటే బాగుంటుంది. ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు సంబంధించి పట్టాలు ఇవ్వలేదని కానీ, అన్యాయం జరిగిందని కానీ ఏమైనా స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు అది జాగీర్ విలేజ్ కాదన్నారు. కాని అక్కడ సెటిల్‌మెంట్ జరిగిందన్నారు. జాగీర్ విలేజ్ కానప్పుడు సెటిల్‌మెంట్ ఎందుకు అయిందో సెలవివ్వాలి. ఇకపోతే ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు 80 ఎకరాల మేరకు పట్టాలు ఇచ్చామన్నారు. ఆ భూమి సీలింగ్ పరిధిలోకి వచ్చిందన్నారు, అలాంటప్పుడు 600 ఎకరాల మేరకు కొందరి చేతుల్లో ఎలా ఉంటుంది ? ఈ 600 ఎకరాలలో ఎంత భూమిని పంచిపెట్టారు ? అసలు ఈ భూమిపై ఎంతమంది రక్షిత కౌలుదార్లు ఉన్నారు ? వారందరికి పట్టాలు ఇవ్వబడ్డాయా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—సెటిల్‌మెంట్ అనేది జాగీరుకు సంబంధించిన గ్రామాలలోనూ, అన్ని గ్రామాలలోనూ జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలలో ఇటీవలి కాలంలో సెటిల్‌మెంట్ జరగలేదు. ఆ గ్రామంలో ఎప్పుడు సెటిల్‌మెంట్ జరిగింది ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఇది ఈ ప్రభుత్వం వచ్చాక జరిగిన విషయం కాదు. నవాబు కాలంలోనే సెటిల్‌మెంట్ జరిగినట్లు, అప్పుడు ఇచ్చినట్లు ఉంది. 85 మంది ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు పట్టాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆ భూములమీద వున్న మొత్తం రక్షిత కౌలుదార్లు ఎందరు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—85 మంది ఉంటే వారందరికి పట్టాలు ఇచ్చినట్లు దాఖలాలు ఉన్నాయి. ల్యాండ్ సీలింగ్ యాక్టు ప్రకారం 29 ఎకరాలు సర్‌ప్లస్‌ల్యాండ్ ఉంటే దానిని కాసింగారి వారసులనుండి తీసుకోవడం జరిగింది. ప్రొటెక్టెడ్ టెనెట్స్‌నుంచి కాదు. 22 మందికి దానిని పంచడం జరిగింది. అసలు మీకు ఏమి కావాలో చెప్పండి, సమస్య ఏమిటి ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—రక్షిత కౌలుదార్లకు పట్టాలు ఇచ్చారా అంటే 85 మందికి ఇచ్చామంటున్నారు. అసలు మొత్తం ఎంతమంది రక్షిత కౌలుదార్లు

ఉన్నారో ఎంక్వయిరీ చేయించండి. 35 మందికే పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదు. ఇవన్నీ విచారణ జరిపించండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— 35 మంది రక్షిత కౌలుదార్లే కాక ఇంకెవరైనా వుంటే తప్పకుండా విచారణ చేయిస్తాము. ఎవరిచేత విచారణ చేయించాలో కూడా చెప్పండి. కలెక్టరు చేత విచారణ చేయిస్తే చాలా అని అడుగుతున్నాను. నల్లగొండ జిల్లా కలెక్టరును ఎంక్వయిరీ ఆఫీసరుగా వేస్తాము

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— జాయింట్ కలెక్టరు చేత చేయించండి, చాలు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— కలెక్టరు లేదా జాయింట్ కలెక్టరును ఎంక్వయిరీ ఆఫీసరుగా వేస్తాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— కాసింపేట గ్రామంలో 1100 ఎకరాల భూమి రైతుల చేతులలో ఉంది. ఆ భూమిని జాగిర్దారుకు నజరానాగా ఇచ్చినట్టు రైతుల దగ్గర దాఖలాలు ఉన్నాయి. 1952 లో ఖాసరా అమలుపరచబడింది. సెటిల్‌మెంట్ అంటున్నారు. 1945, 1946 తరువాత తెలంగాణా జిల్లాలలో నవాబు సెటిల్‌మెంట్ చేయించలేదు. సెటిల్‌మెంట్ చేయించారు అనేది తప్పుడు రిపోర్టు. తరువాత 1952 లో ఖాసరా ప్రకారం మొత్తం రైతుల పేర ఖాసరా అమలు కావలసివుండింది. ఇది ఎందుకు కాలేదు ?

ఈనాటికి కూడా 16 ఖానాలో 600 ఎకరాల సేద్యం చేస్తున్నట్లుగా
0 a. m. రైతులకు ఇంకా అమలుకానివారు కొందరున్నారు. మొన్న 1972 సీలింగు చట్టం ప్రకారంగా రికార్డు ఆఫ్ రైట్స్‌లో కూడా రానివారు రైతులు కొందరు వున్నారు. కనీసం కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చి ఈ 15 ఖానాలో అమలు కాని రైతులకు రికార్డు ఆఫ్ రైట్స్, రక్షణ కల్పించి ప్రభుత్వం వారికి భూమినుంచి బేదఖలు కాకుండా కలెక్టరుచే రక్షణ కల్పిస్తారా ? గ్రామం తో సహా కాసీమ్ పేట జాగీరువారి ఇండ్లను కూడా తొలగిస్తారని రైతులకు బెదిరిస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు, 400 రైతుల కుటుంబాలు వదిలిపెట్టే పరిస్థితి ఉంది. వారిని అర్థంతరంగా భూములనుంచి తీసేస్తున్నారు. వారు భూములు లేని రైతులు కాబట్టి ప్రభుత్వం వెంటనే రక్షణ కల్పించడానికి మొదటి చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— కాసీమలి అనే అతను కౌలు రైట్స్ ఉన్నట్లు 1905 లో వున్న రికార్డులోనే అది సూచించి ఉంది. తరువాత నిజాం గవర్నమెంటులో సెటిల్‌మెంటు జరిగినట్లుగా ఇప్పుడు చెప్పుతున్నారు. ఇదేగాక, 1354 ఫస్లీ అనగా 1945 లోనే వారికి సబ్సిక్వెంట్ సెటిల్‌మెంట్ . . . .

( ఇంటరప్షన్ )

నేను ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉన్నాను. అక్కడి పేదవారికి గాని, టెనెంట్స్‌కు కాని, మరొకరికి కాని అక్రమం జరిగితే ఈ ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నది. అందుకని అడిగాను — నల్లగొండ కలెక్టరు ఎంక్వయిరీ చేయాలా? లేదా జాయింటు కలెక్టరు

చేయాలా ? కలక్టరుగారిని, జాయింటు కలక్టరుగారిని గాని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేస్తాము. గౌరవనీయ శాసనసభ్యులు వద్ద ఏ ఇన్ ఫర్ మేషన్ ఉన్నా ఎక్కడ అక్రమం జరిగినా వెంటనే నాకు, కలక్టరుకు పాస్ ఆన్ చేయండి ?

శ్రీ మహమ్మద్ రజబలి :— మంత్రిగారు చెప్పింది చాలా బాగుంది. దానిలో కంట్రోవర్సీ లేదు. కాని, తమకు తెలియంది కాదు, తెలంగాణా ప్రాంతంలో పూర్వపు జాగీర్దార్ వ్యవస్థ అబాలిషన్ అయిన తరువాత అప్పుడు రైత్వారీ పట్టాలు ఇచ్చారు. సెటిల్ మెంటు జరిగిందని నేను మనవి చేస్తున్నాను. అబ్సెంట్ లాండు లార్డ్సు అంతా కూడా ఎగ్రికల్చరు లాండు వారి పేరుతో పెట్టుకున్నారు. అక్కడ సాగు చేసే రైతుల పేర్లు రికార్డు ఆఫ్ రైట్స్‌లో రావడం లేదు. అది మా ఆందోళన. తమరు ఎంక్వయిరీ చేస్తే 1973 ఏక్టు ప్రకారం చేస్తే, సీలింగు ఏక్టుకు లోబడి ఉందా లేదా అని విచక్షణ తేలాలి. కాబట్టి క్రమంగా చేస్తున్నటువంటి వారు ఎందుకని సర్వే సెటిల్ మెంటులో ఎలిమినేట్ కాబడాలి? ఆ విషయంలో వారికి రక్షణ కావాలి. ఆ విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— కలక్టరుగారికి ఇచ్చిన ఇన్ ఫర్ మేషన్‌లో ఏముందంటే, ఆ నిజాం గవర్నమెంటు బంజరు భూములు కొంతమందికి 100 ఎకరాలు కౌలుకు ఇస్తూవచ్చారు. వారు టరమ్ లీజుకు ఇచ్చి వారి దగ్గర డబ్బుకలక్టు చేస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా ఏ పాయింట్స్ ఇచ్చినా కూడా వెంటనే ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది. తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాం. గౌరవనీయ సభ్యులు ఏ సూచనలు చేసినా, వాటిని కాగితం మీద కంప్లయింట్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :— అలాంటి గ్రామాలు ఖిల్‌మస్తా, ఇజారా, పన్‌మక్తా, ఇలాంటి కెటగిరిలోకి వస్తాయి. ఇటువంటప్పుడు ఆశామిష్కి-కౌల్దారు చట్టం ఇవన్నీ కూడా వాటికి వర్తిస్తాయి. కాబట్టి, అసలు అవి ఏ కేటగిరిలోకి వచ్చాయో మంత్రిగారికి సరైన సమాచారం ఇవ్వబడలేదు. వారన్నట్లుగా జాగీర్దారు కాకపోవచ్చు. కాని, ఆ కోవకు చెందిన మిగతా భాగాలు ఉండవచ్చు. వారు అన్నట్లుగా కలక్టరుగారిని, జాయింటు కలక్టరుగారిని పంపించి విచారణ చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది? ఒక గడువు పెట్టండి ? ఎంత గడువు లోపల ఈ పని పూర్తి చేస్తారు?

నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— 35 మంది ప్రొటెక్టెడ్ టెనెంట్స్‌కు ఇచ్చిన పట్టా సర్టిఫికెట్లు కూడా ఎగ్రికల్చరు టెనెంట్స్ ఏక్టు ప్రకారం ఇచ్చారు. టైమ్ బౌండ్ పెట్టి ఎంక్వయిరీ, ఫలానా తేదీన పూర్తి చేయడానికి ఆదేశించడం జరుగుతుంది. ఏ ఇన్ ఫర్ మేషన్ ఉన్నా మాకు పాస్ ఆన్ చేయండి ?

## Bridges on N.H. 5

58—

*6397-Q.—Sarvasri T. Bhadraiah (Palakonda), S. Prabhakara Rao (Narsannapet) and G. A. Suryanarayana (Srikakulam) :— Will

the Minister for Roads and Buildings be pleased to state:

(a) the number of bridges on the N.H. 5 in Andhra Pradesh connecting Howarah to Madras that are in bad condition; and

(b) the number of bridges proposed to be taken up for construction and the number taken up for execution so far?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):— (ఎ) హౌరా–మద్రాసులకు కలుపుతున్న ఆంధ్ర ప్రదేశ్‌లోని 5వ నెంబరు జాతీయ రహదారిపై మంచిస్థితిలోలేని వంతెనలు అయిదు వున్నాయి.

(బి) వంతెనలు అయిదింటినీ తిరిగి నిర్మించాలని ప్రతిపాదించడమయింది. నాలుగు పనులకు అంచనాలను ఇప్పటికే మంజూరు చేయడమయింది. పనులను చేపట్టడమవుతున్నాయి. అయిదవ వంతెనకు సంబంధించి అంచనా తయారవుతుంది.

శ్రీ టి. భద్రయ్య:—అధ్యక్షా, ఎన్.హెచ్ 5, అనేది స్టేట్ హైవే, దీనిపై బలహీనమైన 5 వంతెనలున్నాయి. ఈ బలహీనమైన బ్రిడ్జిల మీద చాలా వరకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మధ్య విజయవాడ దగ్గర ప్రమాదం జరిగిన సంగతి మీకు తెలుసు. వాటిని నివారించడానికి బ్రిడ్జిల దగ్గర ఇద్దరు మనుష్యుల చొప్పున ఉంచే ప్రతిపాదన ఉన్నట్లు ఉన్నది. మరి బలహీనంగా ఉన్న బ్రిడ్జిల దగ్గర ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా? పంచవర్ష ప్రణాళికలో ఎన్.హెచ్. 5–మీద 5 వంతెనలు నిర్మిస్తున్నట్లు తెలుస్తున్నది. అవి పాత, బలహీనంగా ఉన్న వాటి స్థానంలో నిర్మిస్తున్నారా? లేక కొత్తగా నిర్మిస్తున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:— అధ్యక్షా, ఎన్. హెచ్. 5 లో ఉన్నటువంటి బలహీనమైన బ్రిడ్జిలు అయిదు ఉన్నాయి. అందులో నాలింటికి పాతవాటి స్థానంలో కొత్తవాటిని నిర్మించడం జరుగుతుంది. ఆ తరువాత బ్రిడ్జి దగ్గర మనుష్యులను ఉంచే ప్రతిపాదన ఏమీ లేదు. కాని, ప్రమాదం జరుగుతుందనే విషయం ఉంటే దానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## Delay in Payment of Pensions to Agricultural Labourers, Widows, Etc.

59—

*5190-Q.- Sarvasri Ch. Ramachandra Rao (Tallarevu) and S. Satyanarayana Rao ( Avanigadda):-Will the Minister for Scheduled Castes Welfare and Cultural Affairs be pleased to state :

(a) whether it is a fact that the old age pensions, pensions to Agricultural Labourers and widow pensions are not paid in time ;

(b) if so, the reasons therefor ; and

(c) the steps taken to prevent the delay ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి కె. ప్రతిభా భారతి ):— (ఎ) సంబంధించిన జిల్లాలలోని జిల్లా ట్రెజరీ అధికారులు త్రైమాసిక ఆరంభం లోనే ఈ పథకాల క్రిందికి వచ్చే పింఛనులను ముందుగా మని ఆర్డరు ద్వారా పంపడం జరుగుతున్నది ఫింఛనులు చెల్లింపు జాప్యానికి సంబంధించి ప్రత్యే కించి ఏవిధమైన ఫిర్యాదులు అందలేదు. ఏ జిల్లాలోను జాప్యం గురించి నిర్దిష్టంగా తెలియపరచలేదు. ఈ ప్రశ్న వేసిన సంవత్సరంలో కూడా చెల్లింపు విషయంలో జాప్యం జరగలేదు. ఒకవేళ జాప్యం జరిగితే ఈ విషయం గురించి విచారణ జరపవచ్చు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఫింఛను చెల్లింపు మొత్తాలను ముందుగానే అనగా ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే విడుదల చేయడం జరుగుతున్నది. 1985–86 సంవత్సరంలో అన్ని జిల్లా ట్రెజరీ అధికారులందరకు ఫింఛను చెల్లింపుకై ఈ క్రింద తెలియజేసిన తేదీలలో పైకాలను విడుదల చేశారు.

| | |
|---|---|
| వృద్ధాప్య పింఛను | 10–4–1985 |
| వితంతు పింఛను | 10–4–1985 |
| భూములు లేని వ్యవసాయ కార్మికుల పింఛను | 10–4–1985. |

జిల్లా ట్రెజరి అధికారులు కోరిన అదనపు మొత్తాలను సకాలంలో విడుదల చేయడమయింది. ఈ పింఛను చెల్లింపు విధానాన్ని పోస్టు ఆఫీసు సేవింగ్సు ద్వారా, బ్యాంకు అకౌంటు సదుపాయం ద్వారా క్రమక్రమంగా ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించడమయింది. ఈ విధంగా చేల్లిస్తే పింఛను చెల్లింపులలోని జాప్యాన్ని తొలగించడానికి అవకాశముంటుంది.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, అసలు డబ్బు ఇవ్వడం లేదు.

Sri D.K. Samarasimha Reddy :—This is an important question, Sir. You must give opportunity to all the Members.

Sri N. Raghava Reddy:—Sir, Half-an-hour discussion may be allowed on this.

Mr. Speaker :—A lengthy statement has been made by the Minister. I am here to see that justice is done. Some Members are also asking for half-an-hour discussion. So, I request the Hon. Minister to circulate the statement made to all the Members.

I will postpone this question.

Sri P. Venkatapathi :—What happened to this question, Sir.

Sri G. Butchayya Chowdary :—Are you allowing supplement ries on this, Sir ?

Mr. Speaker :—I am not allowing. I am postponing th question.

The Question postponed.

Admmissions to Private B.Ed. Colleges

60—

* 5595-Q.-Sarvasri A. Chittaranjan (Achanta), J. Venkai (Allur), P. Venkatapathi (Sattenapalli) and N. Raghava Reddy:—W the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the private B.Ed. Colleges ha admitted candidates who have not passed the entrance examinati during 1985–86 taking huge amounts disregarding the stipula ions the Government ;

(b) if so, the steps taken to cancel admissions of suc candidates ; and

(c) the steps taken to prevent recurrence of such illeg admissions during the academic year 1986–87 ?

విద్యాశాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు ) :- (ఎ) హైదరాబాదు ఉస్మానియా విశ్వ విద్యాలయం 1985 లో గవర్నమెంట కామన్ ఎంట్రెన్సు ఎగ్జామినేషను బోర్డు కన్వీనరు బి.ఇడి. ప్రవేశాల విషయంలో అల్ప సంఖ్యాక సంస్థలుగా చెప్పుకుంటున్న 8 ప్రైవేటు కాలేజీలు మినహా ప్రైవేటు విద్యా కళాశాలలకు అభ్యర్థులను కేటాయించడమయింది. 1985-86లో ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులుకానట్టి అభ్యర్థుల నుంచి పెద్ద మొత్తాలు తీసుకొ చేర్చుకొన్నట్లు, తెలిపే నివేదికలేమీ లేవు.

(బి) హైదరాబాదు, ఉస్మానియా విశ్వ విద్యాలయం 1985 లో బి.ఇడి. కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ బోర్డు కన్వీనరుద్వారా అభ్యర్థు కేటాయింపు పొందకుండానే ఈ క్రింది విద్యా కళాశాలలు అల్ప సంఖ్యా సంస్థలుగా చెప్పుకొని నేరుగా చేర్చు కోవడం జరిగింది.

(1) సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్ సికింద్రాబాదు.

(2) సెయింట్ జోసఫ్స్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమన్ గుంటూరు.

(3) ఎ.ఎల్. కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, గుంటూరు.

(4) శ్రీ రాయలసీమ క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, కర్నూలు

(5) ఎ.ఎల్. మదీనా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మహబూబ్‌నగర్

(6) ఆంధ్రకేసరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్. ఒంగోలు.

(7) సిద్ధార్థ బి.ఇడి. కాలేజీ, కావలి.

(8) తర్లుపాడు కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్. తర్లుపాడు.

ఈ విద్యా కళాశాలలలో మొదటి మూడు విద్యా కళాశాలలు మైనారిటీ సంస్థలుగా హైకోర్టు తీర్పునిచ్చింది. కర్నూలులోని రాయలసీమ క్రిస్టియన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, మైనారిటీ సంస్థగా చెప్పుకొంటూ హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు రావలసివుంది. కాని ప్రభుత్వం ఏ విద్యా కళాశాలను ఇంతవరకు మైనారిటీ సంస్థగా గుర్తించలేదు. మైనారిటీ సంస్థలుగా తమకు హక్కువున్నదని క్లెయిము చేస్తూ మిగతా విద్యా సంస్థలు హైకోర్టులో రిట్టు దరఖాస్తులు దాఖలు చేశాయి. అవి పెండింగులో వున్నాయి. హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 407/86 రిట్టు దరఖాస్తులో తీర్పు నిస్తూ విద్యా కళాశాలలకు అభ్యర్థులను కేటాయించాలని కన్వీనరును కెంచి ఆదేశించింది. ఈ ఆదేశం ఉన్నప్పటికినీ, ఈ పై కళాశాలలు అంటే మెహబూబ్‌నగరులోని ఎ.ఎల్. మదీనా కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఒంగోలులోని ఆంధ్ర కేసరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, కావలిలోని సిద్ధార్థ బి.ఇడి. కాలేజీ. తర్లుపాడులోని తర్లుపాడు కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషను వారు తమ ఇష్టానుసారం నేరుగా చేర్చుకోవటం జరిగింది. 1985-86 లో విద్యార్థులను బి.ఇడి. పరీక్షలకు అనుమతించరాదని సంబంధించిన విశ్వ విద్యాలయాలకు వ్రాయటం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, బి.ఇడి. కళాశాల నుంచి నివేదికలు 9-40 a. m. రాలేదన్నారు. నేను కూడా ఒక ఫిర్యాదు పంపించాను. బి.ఇడి. కళాశాలలో అర్హతలేని వారిని చేర్చుకొంటున్నారని ఫిర్యాదు పంపించాము. అవి అందలేదేమో అర్థం కావడం లేదు. వారిపై చర్య తీసుకోకుండా చాలా టెక్నికల్‌గా కళాశాలలనుంచి నివేదికలు రాలేదన్నారు. ఎవరినుంచైనా ఫిర్యాదులు వచ్చాయా ? వస్తే ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు :—ఎంట్రెన్స్ టెస్టులో పాసైన వారినే చేర్చుకొన్నారు. అయితే మెరిట్‌పై వచ్చిన అభ్యర్థులను కాకుండా ఎంట్రెన్స్ టెస్టులో పాసైన కొందరిని డబ్బులు తీసుకొని చేర్చుకొన్న మాట వాస్తవమే. ఈ విషయంలో ఒంగోలు కాలేజి కరెస్పాండెంట్‌ను అరెస్టు చేయడం జరిగింది. అందరిమీద చర్యలు తీసుకొందామంటే హైకోర్టులో రిట్స్ పెండింగులో ఉన్నాయి. ఖచ్చితంగా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—Postponed question is again postponed at the request of the Minister.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Postponement of collection of Land Revenue in Flood Effected Areas

60-A.—

S.N.Q. No. 7020-T.—Sarvasri K. Bapi Raju (Kaikalur), G. Butchaiah Chowdary, K. Venkata Rao (Malleswaram) and R. Sobhanadry Chowdary :—Will the Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal to postpone collection of land tax in the areas effected by recent floods and drought ; and

(b) if not, whether the Government consider the same now ?

రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):— అధ్యక్షా, మీకు అన్సర్ పంపాక రివైజ్డ్ అన్సర్ వచ్చింది, అది ఇంగ్లీషులో ఉంది, దానిని తెలుగులో తర్జుమాచేసి చదువుతాను.

(ఎ) మరియు (బి) : వరదలు వచ్చిన జిల్లాలలో ల్యాండ్ రెవెన్యూ కలెక్షన్ విషయంలో స్పెషల్ రెమిషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోతే 14 జిల్లాలలోని 587 మండలాలు కరువుకు గురి అయినట్టు ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ 587 మండలాలలో ల్యాండ్ రెవెన్యూ కలెక్ట్ చేయడం లేదు. ఈ మండలాలలో ల్యాండ్ రెవెన్యూ కలెక్షన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయబడుతున్నాయి క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ వచ్చి డెసిషన్ తీసుకొనేదాకా కరువు ప్రాంతాలలో ల్యాండ్ రెవెన్యూ కలెక్షన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరుగుతోంది.

శ్రీ కె. బాపిరాజు :— ల్యాండ్ రెవెన్యూ కలెక్షన్‌ను సస్పెండ్ చేస్తామన్నారు. పూర్తిగా రద్దుచేస్తారా అన్నది నా ప్రశ్న. ఎందుకంటే మొదట రైతులు వాయిదా అడిగారు, దానిని దృష్టిలో పెట్టుకొని మేము తొందరపాటుతో కలెక్షన్‌ను వాయిదా వేయమని మాత్రమే అడిగాం, కాని ప్రశ్న వేసిన తరువాత రియలైజ్ అయ్యాము. అందువల్ల రెవెన్యూ వసూళ్లు వాయిదా వేయడం కాదు, మాఫీ చేస్తే ధర్మంగా ఉంటుంది. పంటలు పోయాయి. కాబట్టి పూర్తిగా వైప్ చేసారనే అనుకొంటున్నాము. దీనికి సమాధానం చెపుతారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వరదలు వచ్చిన జిల్లాలలోని గ్రామాలను మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకోవడం జరిగింది. కేటగిరి I లో

Category – I – Crop losses exceeding 75%, full remission without survey No. wise azamayish ;

Category – II – Crop losses between 50% to 75%, half remission without survey No. wise azamayish; However, wet land losses cases will be considered on the basis of azamayish after the survey-wise details ;

Category – III – Crop losses below 50%, as per the eligibility after the survey wise azamayish.

ఇక వాటర్ రేట్ కు కూడా ఈ రెమిషన్ అన్వయిస్తుంది. ఇదే కాదు, వరద ప్రాంతాలలో ల్యాండ్ సెస్, బెటర్ మెంట్ కాంట్రిబ్యూషన్, డ్రైనేజ్ సెస్ స్పెషల్ ల్యాండ్ టాక్స్ వగైరా కలెక్షన్లను పోస్ట్ పోన్ చేయడం జరిగింది.

శ్రీ కె. బాపిరాజు :— మంత్రిగారు లిబరల్ గా తీసుకొన్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— వరద ప్రాంతాలలో స్పెషల్ రెమిషన్ ఇచ్చినందుకు కృతజ్ఞలు. అట్లాగే కరువు ప్రాంతాలలో వసూళ్లను వాయిదా వేస్తామన్నారు. అక్కడ ఎలాంటి పంటలు రానందున అక్కడకూడా పూర్తి రెమిషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? మీరు శిస్తు మాఫీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏ తేదీన ఆదేశాలు ఇచ్చారు, ఏ నెంబరు ఆర్డరుద్వారా ఇచ్చారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— గత సంవత్సరం కలెక్టర్ల నుంచి రిపోర్ట్సు వస్తుండగానే ఆయా మండలాలలో కరువు ప్రాంతాలను డిక్లేర్ చేయడం జరిగింది. అయితే ఆ తరువాత నాబార్డ్ వారు, ఫైనాన్సింగ్ ఇనిస్టిట్యూషన్స్ వారు క్రాప్ కటింగ్ ఎక్స్పరిమెంట్ చేయకుండా కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేసినందువల్ల రికవరి విషయంలో ఇబ్బంది పడుతున్నామని, కాబట్టి క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్ చేసాకే కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేస్తే బాగుంటుందని సూచించడం జరిగింది. అయినా 587 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా డిక్లేర్ చేయకపోయినా వాటిని కరువు పీడిత ప్రాంతాలుగా పిడెంటిపై చేయడం జరిగింది. అక్కడ అన్ని బెనిఫిట్స్ ఇవ్వడం జరుగుతోంది. అక్కడ ల్యాండ్ రెవెన్యూ మొదలైనవి కలెక్ట్ చేయడం లేదు. పోస్ట్ పోన్ చేశారు. క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్ వచ్చి ఫైనల్ డిసిషన్ తీసుకొనేదాకా అక్కడ కలెక్షన్ చేయడం జరగదు క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్ వెంటనే పంపించమని 9-50 a.m. నేనునిన్న సాయంత్రం రిలీఫ్ కమిషనర్ కి ఫోన్ చేసి చెప్పాను. గత రెండు మాసాలుగా ఎన్ జివోస్ స్ట్రయిక్ లో ఉన్నందువల్ల సకాలానికి క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్ రిపోర్ట్సు అందలేదు. ఇక జాప్యం జరగకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఒకవేళ డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ గా డిక్లేర్ చేయకపోయినా

బెనిఫిట్స్ ఇవ్వడములో లోటు లేకుండా చూడడం జరుగుతుంది. తొందరలోనే క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్ రిజల్ట్స్ తెప్పించుకొని ఒక డెసిషన్ తీసుకొని ఏమిచేయాలనేది నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— వరద ప్రాంతాలకు ఇచ్చిన ఆదేశాల డేట్ ఎప్పుడు జారీ చేయడం జరిగిందో చెపుతారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నేను రిలీఫ్ మినిస్టర్‌గా ఉండే టప్పుడు 17-9-86 తేదీ నాడు జి. వో ఎమ్. ఎస్ నెం. 1153 లో ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు స బంధించి ఉత్తరువులు జారీచేశాను.

శ్రీ కె. వెంకటరావు :— ఇప్పుడు మంత్రిగారు చెపుతూ జి వో ఇస్యూ చేసిన సంగతి చెప్పారు. దానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అయితే కొన్ని చోట్ల ఎమ్. ఆర్. ఓస్ మాకు జి. వో సర్క్యులేట్ కాలేదని చెప్పడం జరుగుతోంది. దీని మీద వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— తప్పకుండా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి .— మంత్రిగారు కరువు ప్రాంతాలకు సంబంధించి శిస్తు రెమిషన్ ఇస్తున్నామంటున్నారు. అసలు శిస్తే లేదు. రెమిషన్ ఇచ్చామని చెప్పడములో అర్థంలేదు. క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ అంటున్నారు. ఇవి చేయడం ఆలస్యం అయింది రేపు వస్తాయి అంటున్నారు. అసలు క్రాపే లేదు. పంటలు ఎండిపోయాయి. రెండు నెలక్రితం ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎండిపోతే జనవరిలో ఎలా ఎక్స్‌పెరమెంట్ చేస్తారు. ఎట్లా మీకు రిపోర్టు వస్తుంది ? అసలు ఆ పేరు మీద అప్పులు వాయిదా పడకుండా పని జరుగుతోంది. అప్పుడే కొన్ని గ్రామాలలో చేయడం జరిగింది. వాటి ఆధారముగా ఈ వేళ పంట కూడా లేదు మీరు చేద్దాము అన్నా, మొత్తం మెట్ట పంటలు అయిపోయాయి. ఇప్పుడు ఆ పరిస్థితులలో మీరు ఎక్స్‌పెర మెంట్ చేయడానికి ఏమీ మిగలలేదు. కనుక దయచేసి అప్పుడు చేసిన కటింగ్స్-ఏవయితే చేశారో-ఆధారముగా అన్ని చోట్ల అనవారీ సర్టిఫికేట్స్ ఇస్యూ చేయిస్తారా ? లేకపోతే యిప్పుడు మీరు లేని పంటకు ఎక్స్‌పెరమెంట్ ఎట్లా చేస్తారో దయచేసి చెప్పండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—శిస్తు రెమిషన్ విషయం నేను చెప్పినది, జి.వో. ఇస్యూ చేసినది వరద ప్రాంతాలకు సంబంధించినది, కరువు ప్రాంతాలకు సంబంధించినది కాదు. కరువు ప్రాంతాలలో పంట అసలుపోయి ఉంటే పూర్తిగా శిస్తు రెమిషన్ వస్తుంది. కాని దానికి క్రాప్ కటింగ్ పంట పోయి పూర్తిగా ఉంటే వీలుకాదు. పంట వచ్చిన దానికి సంబంధించి నేను చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పంట పోయింది అంటూ సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాశారు. టీమ్ వచ్చి వెళ్ళింది. మళ్ళీ పంట అంటే అసలు మాకు అర్థం కావడం లేదు, ఇంక మేము ఏమి చేయాలి. మాకు అర్థం కాకుండా పోతోంది. పంట పోయింది అని మేము గోల చేసాక ఆలస్యంగా మీరు వ్రాశారు. అసలు పోయిన ప్రాంతాల సంగతి నేను అడుగుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పటికే పూర్తిగా కరువువల్ల పంట పోయి ఉంటే దాని గురించి ప్రశ్న లేదు. దానికి క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరమెంట్ ఉండదు. పండిన చోట కొన్నిచోట్ల జరిగింది. కొన్నిచోట్ల జరుగుతోంది. పోయిన సంవత్సరం ప్రభుత్వం క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరమెంట్ దాకా ఎదురుచూడకుండా కలక్టర్స్‌కి రిపోర్ట్సును బట్టి మండల్స్‌ను డ్రౌట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేసింది. కాని ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్ దీని మీద ప్రతిబంధకాలు కల్పిస్తున్నాయి. అందువల్ల క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్ రిజల్ట్స్ వెంటనే తెప్పించుకొని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఏ పరిస్థితులలోను రైతాంగమునకు కాని, కార్మికులకు కాని యిబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు కలక్షన్ లేకుండా సస్పెండ్ చేయడం జరుగుతూంది డ్రౌట్ ఏరియాస్‌లో.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :—మంత్రిగారు శెలవిచ్చినట్లుగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాలకు ఒకటి, డ్రౌట్ ఏరియాలకు ఒకటి. డ్రౌట్ ఏరియాల విషయములో యితమిద్దముగా లేదని వారు ఒప్పుకుంటున్నారు. స్పెసిఫిక్‌గా జి.వో. ఇప్పించాలని మా ఆదుర్దా, మా ఏంగ్జయింటీ. దీనిలో రెండు రకాలు. కొంత మాగాణి భూమి, అసలు సాగులేని భూమి. దాని గురించి మంత్రిగారు క్లారిఫై చేశారు. రెండది, వర్షాభావంతో ఊడ్చి ఆ తరువాత పోయిన భూమి, పంట పండనటువంటి భూమి. ఇవి ఎప్పుడు సర్వే చేయాలనే సమస్య విషయం ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎందువల్లనంటే గత ప్రభుత్వాల కాలములో కూడా మనకు అనుభవం ఉంది, మీరు యిచ్చిన డైరెక్షన్స్ మిస్‌యూజ్ చేసే అవకాశం వుంది, రైతాంగము ఇబ్బందిపడే అవకాశం వుంది. క్రాప్ సర్వే అనేమాట పెట్టినట్లయితే ప్రతి రైతు అధికారుల దగ్గరకు వెళ్ళవలసి ఉంటుంది, వారి యొక్క ప్రాపకం మీద ఆధారపడవలసి వస్తుంది. అందువల్ల స్పెసిఫిక్‌గా ఒక నిర్ణయం తీసుకొని రైతాంగానికి సహాయ పడాలని కోరుతున్నాను. క్లారిఫై చేయమని అడుగుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—డ్రౌట్ ఎఫెక్టెడ్‌గా డిక్లేర్ చేయక పోయినా 587 మండలాలను డ్రౌట్ ఎఫెక్టెడ్‌గా గుర్తించడం జరిగింది. ఐడెంటిఫై చేయడం జరిగింది. బెనిఫిట్స్ కోసం వెంటనే జి.వోస్ ఇష్యూ చేయడం జరిగింది. ఇన్‌పుట్స్ సబ్సిడీ ప్రతి జిల్లాలో ముఖ్యమంత్రిగారు స్వయముగా తిరిగి అక్కడికక్కడే ఎనౌన్స్ చేసి ఖరీఫ్ పంట పోయి ఉన్న డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఉన్న వారికి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక ఔషధాలు ఎన్ని ఎకరాల భూమి ఉన్నా—స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కే కాకుండా పెద్ద రైతులకు కూడా సగము సబ్సిడీకి, 50 శాతం సబ్సిడీలో ఇవ్వడం

జరిగింది. ఇదే కాకుండా వ్యవసాయ బావులకు ఇన్ బోర్ వెల్స్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు సంబంధించి ఫీజు మాఫీ చేయడం జరిగింది. ఇక ఓల్డ్ పెన్షన్స్, న్యూట్రిషన్ కార్యక్రమాల లాంటివి అనేకం తలపెట్టడం జరిగింది. ఎందుకంటే ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ అడ్డుపడుతున్నందువల్ల మాత్రమే వీటిని డ్రౌట్ ఎఫెక్టెడ్ మండల్స్‌గా డిక్లేర్ చేయలేదు కాని ఐడెంటిఫై చేయడం జరుగుతోంది. తొందరగా క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్స్ రిజల్ట్స్ తీసుకువచ్చి వెంటనే వాటిని ఆధారము చేసుకొని డ్రౌట్ ఎఫెక్టెడ్ మండల్స్‌గా డిక్లేర్ చేయడానికి ప్రయత్నం చేస్తామని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కె అప్పలనాయుడు (ఉత్తరాపల్లి) :—గత సెప్టెంబరు—అక్టోబరు నెలల్లో పడిన అధిక వర్షాల వల్ల విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో చాలా గ్రామాలలో చాలా ఇళ్ళు కూలిపోయాయి. వాటికి ఎప్పుడో లిస్టులు తయారు చేశారు. ఇంతలో సమ్మె వచ్చింది. ఆ కారణం చేత వారికి సరయిన సబ్సిడీ ఇవ్వడం జరగలేదు. కాబట్టి దయచేసి ఇప్పుడు వెంటనే ఆ పడిపోయిన ఇళ్ళ ఆసాములకు సబ్సిడీ యిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నదా అని తమ ద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— వరదల వల్ల ఇళ్లు పడిపోయిన వారిని బ్రహ్మాండముగా ఆదుకోవడం జరిగింది. ఒక ఇల్లుకు కూడా తప్పకుండా డబ్బు ఇవ్వడం జరిగింది. మళ్ళ కంప్లయింట్స్ వచ్చినా కూడా మళ్లీ విచారణ జరిపి డబ్బు ఇవ్వడం జరిగింది. ఎక్కడా లోటు లేకుండా జరిగిందని సెంట్రల్ టీమ్ కూడా బ్రహ్మాండముగా సంతోషపడింది. కార్యక్రమం వార్ ఫుటింగ్ మీద ఇళ్లు కూలిపోయిన వారికి ఇళ్లు కట్టించుకొనే దానికి డబ్బు ఇవ్వడం జరిగింది. స్పెసిఫిక్ ఇనెస్టెన్సెస్ ఏమయినా ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురమ్మని నేను కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు రాష్ట్రములో 585 మండలాలను డ్రౌట్ ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని. ప్రకటించడం జరగలేదని అన్నారు. రైతాంగానికి అనేక రాయితీలను, సౌకర్యాలను అప్పుడే అందిస్తున్నామని కూడా చెప్పారు. ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్స్ వారి నమ్మకం కొరకే వాటిని ప్రకటించడానికి ఆలస్యం పడుతోంది. క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరమెంట్స్ కావాలని అన్నారు. ఈ గుర్తించడంలోను, ప్రకటించడం లోను ఇంత బ్రహ్మాండమైన తేడా ఉండడం వల్ల, దాని వలన క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరమెంట్స్ రిజల్ట్స్ రావాలన్నారు. ఈ గుర్తింపునే ప్రకటింపుగా చేస్తే ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్స్ వారితో క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి బేరసారాలు చేసుకోడానికి, రాయితీలు పొందడానికి రైతాంగానికి సౌకర్యముగా ఉంటుంది, దానికి అనవసరమైన జాప్యం చేయడానికి ఈ ఆలస్యం దోవదం చేస్తున్నది. గుర్తింపు బాగానే జరిగింది. గుర్తింపుని ప్రకటింపుగా మార్చ డానికి ఇంత కాలాతీతం కావడం అనవసరం. వెంటనే గుర్తింపుని ప్రకటింపుగా చేస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—దీని విషయం మనవి చేశాను. నేను 10-00 a.m. రిలీఫ్ మినిస్టర్ గా ఉండగానే రెండు సార్లు నోట్ ఇష్యూ చేశారు 587 మండలాలని కరువుప్రాంతాలుగా చేయడం జరిగింది. ఎల్.ఐ.సి. వారు ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వారు రీషెడ్యూల్ ఆఫ్ లోన్స్, లోన్స్ రికవరి ఇబ్బంది వస్తుందని, ఏ గైడ్ లైన్స్ మీద ఆ రకంగా డిక్లేర్ చేశారని, క్రాప్ కటింగ్ ఎక్స్ పెరిమెంట్స్ చూడకుండా కేవలం కలెక్టరు రిపోర్టుని బట్టి ఆ రకంగా కరువు ప్రాంతాలుగా చేస్తే ఇబ్బంది వస్తుందని, ఆ రకంగా చేసి ఇబ్బందులు కలుగచేస్తున్నారని చెప్పడంతో క్రాప్ కటింగ్ ఎక్స్ పెరిమెంట్స్ చేస్తే, చెయ్యాలని అనుకోవడం అయిందని క్రాప్ కంటింగ్ ఎక్స్ పెరిమెంట్స్ చేయడంలో జాప్యం జరిగింది. ఇప్పుడు దాదాపుగా పూర్తి కావస్తున్నది. కన్సాలిడేటెడ్ రిపోర్టు చేసి, ఆ ప్రకారం వెంటనే 587 మండలాలలో ఎన్ని ఎలిజిబిలిటీ ఉంటే, అన్ని కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయడం జరుగుతుంది. డిక్లేర్ చేయనంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వం ఆగలేదు, అన్ని బెనిఫిట్స్ రైతులకు, కార్మికులకు ఇచ్చింది, ఇస్తోంది, ఇస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇవ్వవలసింది ఇవ్వరు. అప్పులు వాయిదా వేయలేదు. సబ్సిడీ విషయం చెబుతారు. అక్కడ గోళ్లూడగొట్టి వసూలు చేస్తుంటే, మంత్రిగారు బ్రహ్మాండం అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—చాలా వివరంగా చెప్పారు కదా ?

శ్రీ కె. వెంకటరావు :—ప్రత్యేకంగా నిజాంసాగర్ ఆయకట్ క్రింద కొన్ని ఏరియాలలో డ్రాట్ డిక్లేర్ చేసినా, అవి కమాండ్ ఏరియా కావడం వలన లాభం లేదు. డ్రవుట్స్ ఎఫెక్టెడ్ ఏరియాలకంటే మా వద్ద చాలా నష్టం జరిగింది. దాదాపు నాట్లు వేయడం, ఎండిపోవడం జరిగింది. విలేజెస్ ఐడెంటిఫై చేయడం చాలా లేట్ గా జరిగింది. కమాండ్ ఏరియా కావడం వల్ల రైతులు ఇబ్బంది పడతారు. కమాండ్ ఏరియా క్రింద ఆధార పడి ఉండడంతో ఇబ్బంది కలుగుతోంది. కనుక మా కమాండ్ ఏరియాలో ఇండివిడ్యువల్ విలేజిగా తీసుకొని క్రాప్ కటింగ్ చేయాలి. అట్లా చేయడానికి అస్కారం లేదు కనుక యూనిట్ గా తీసుకొని చేయాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకొంటున్నాము. ఆ విధంగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల):—మండలాన్ని గుర్తించామని మంత్రిగారు అన్నారు. ఎప్పుడు ప్రకటిస్తారని రాజేశ్వరరావుగారు అడిగితే జవాబు లేదు. ప్రతిది బ్రహ్మాండంగా జరుగుతుంది అంటే ఏమి జరుగుతుంది? రైతులని అధికారులు వేధించడం బ్రహ్మాండంగా జరుగుతోంది. దానికి చెప్పాలి. ఏ పనులు అవుతున్నాయో తెలియటంలేదు. ఏమి చెప్పినా చిత్తశుద్ధితో అనడం తప్ప మరొకటిలేదు. చిత్తశుద్ధి, దేశంలో, మరెక్కడా లేదు—ఈ మూడు కలిపితే ఒక సెంటెన్స్ అవుతుంది. చిత్తశుద్ధి దేశంలో మరి ఎక్కడా లేదు అనే కనిపిస్తోంది.

Mr. Speaker:—You are not permitted to say so many things. Please ask the supplementaries?

Sri D.K. Samarasimha Reddy:-Sir, let them come forward with the list immediately before this House, because wherever we go, every mandal is said to be declared as Drought Affected Area and we do not have the list.

Mr. Speaker:—For this, it does not require so much of interpretation.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—వీలయినంత త్వరలో, అతి త్వరలో డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా చేయవలసినవి చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్ పేట్):—ఈ కరువు ప్రాంతాలలో కాలేజీ ఫీజులు కలెక్టు చెయ్యము అని చెప్పారు. జి.వో. ఇచ్చినట్లు, నోటీసు పంపుకున్నట్లు చెప్పారు. ఇంతవరకూ అటువంటిదేమీ రాలేదని తప్పకుండా కట్టాలి అని నల్గొండ, తదితర ప్రాంతాలలో ప్రిన్సిపాల్స్ వేధిస్తున్నారు. కనుక వెంటనే కాలేజీలకి సర్క్యులర్స్ ఇప్పిస్తారా?

మిస్టర్ స్పీకర్:—ల్యాండ్ టాక్స్ గురించి ఇది, ఫీజులగురించికాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—ఈమాట అంటారనే ఇంతవరకూ చెప్పలేదు. మంత్రిగారు ఫీజుల మాఫీ గురించి చెప్పారని క్లారిఫికేషన్ అడిగాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—విద్యాశాఖ నుంచి ఇప్పటికే ఆదేశాలు జారీ చేయబడినాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—నల్గొండ ఉదాహరణ చెప్పాను. సమావేశాలు పూర్తి అయ్యే లోగా ఈ కరువు ప్రాంతాలను డిక్లేర్ చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—సమావేశాలతో నిమిత్తం లేకుండా వీలయినంత త్వరలో అతి త్వరలో చేయడం జరుగుతుంది.

## Short Notice Question postponed for further supplementaries from 7-1-1987

### (Fly Overs in Hyderabad City)

20—A—(S.N. Q. No. 7018—F)

హోంశాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—

మునిసిపల్ శాఖ మంత్రిగారికి వేసిన ప్రశ్న ఇది. సినిమాటోగ్రఫీ సంబంధించి గౌరవసభ్యులు బాల్ రెడ్డి గారు, ఇంద్రసేనారెడ్డి గారు తదితరులు అడిగారు. 1983 సంవత్సరం తరువాత ఈ జంట నగరాలలో ఒక్క సినిమా హాల్ నిర్మాణానికి కూడా పర్మిషన్ ప్రభుత్వం ఇవ్వలేదు. 1980లో ఒక్క దానికి ఇవ్వడం జరిగింది. 1983లో పర్మిషన్ ఇవ్వలేదు కానీ హైకోర్టు ఆదేశం

ప్రకారం 11-4-91న రాజయ్య అనే వ్యక్తికి హాలు కట్టుకోడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అంతేకాని లైసెన్సింగ్ అథారిటీ, కమీషనర్ ఆఫ్ సిటీ పోలీస్ ఏ సినిమా హాలుకి పర్మిషన్ ఇవ్వలేదు. దీనికోసం చాలా జాగ్రత్తగా ఆలోచించిన తరువాత పర్మిషన్ ఇవ్వడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సినిమాటోగ్రఫీ యాక్ట్ రూల్స్‌కి సంబంధించి, మునిసిపల్ శాఖ, ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు ట్రాఫిక్, పబ్లిక్ హెల్తు, టౌన్ ప్లానింగ్, లా అండ్ ఆర్డర్ వారి నుంచి పర్మిషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ వచ్చిన తరువాతనే కన్సిడర్ చేస్తున్నాము. పార్కింగ్ ఆఫ్ ప్లేసెస్ జాగ్రత్తగా చూస్తున్నారా అని అడిగారు బాల్ రెడ్డి గారు. దానికి కూడా కొన్ని రూల్స్ ఉన్నాయి. 50 సీట్లు ఫస్ట్ క్లాసుకి ఉంటే 10-10 a.m.
ఒక కారు పెట్టుకోవడానికి, అలాగే ఒక మోటారు సైకిలు కానీ స్కూటరు గానీ పెట్టుకోవాలంటే 50 సీట్లు, 25 సీట్లు ఉంటే సైకిల్సు పెట్టుకోవడానికి ఇవన్నీ చూసి ఇవ్వడం జరుగుతుంది. పెట్టిన కండిషన్స్, రూల్స్ ఫుల్‌ఫిల్ అయితేనే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. ఏది ఏమయినా రూల్స్ అమలు జరపడమే కాకుండా 1983 తరువాత క్రొత్త సినిమాహాల్స్ కట్టడానికి పర్మిషన్ ఇవ్వలేదని స్పష్టంగా చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మేము అడిగిన దానికి సమాధానం చెబుతాను అంటూ, మేము అడిగిన దానిని అవాయిడ్ చేసారు. సిటీలో కొన్ని థియేటర్స్ చాలా కంజెస్టెడ్‌గా ఉండి ఏదయినా అపాయం జరిగితే కొన్ని వందల మంది చనిపోయే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి, పాత ప్రభుత్వం చేసినటువంటి ఎగ్జంప్షన్ ఇచ్చిన సినిమా థియేటర్లకు కూడా ఇప్పటికయినా కూడ ఆ రకమయిన కంజెస్టెడ్‌గా లేకుండా, ఏ రకమయిన అన్‌వాంటెడ్ ఇన్సిడెంట్సు జరగకుండా ఉండడానికి ఏ రకమయిన చర్యలు తీసుకుంటారు ? ఇప్పటికయినా ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—స్పెసిఫిక్‌గా ఎలిగేషన్ గానీ, లేకపోతే ఒక ప్రత్యేకమయిన సినిమాహాలుకు సంబంధించి కానీ అడిగారా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—ప్రత్యేకంగా పద్మావతి అని ఎగ్జాంపుల్ గా మాత్రం చెప్పాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మీరు చెప్పింది వెంకటరమణ, పద్మావతి థియేటర్లకు లిఫ్ట్స్ పెట్టారు కానీ సినిమాలు వదిలినప్పుడు ఆ లిఫ్టులు వాడడం లేదు అని అన్నారు. వెంకటరమణ, పద్మావతి సినిమా హాల్సుకు సంబంధించి ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లుగా అపాయం జరిగినట్లుగా వ్యవహరించినా, లైసెన్సులు పెట్టినప్పుడు ఇచ్చిన కండిషన్సు ఉపయోగించక వయొలేట్ చేసినా తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. వారి ఆందోళన అర్థం చేసుకొని ఎక్కడయితే ఎనామలీస్ ఉన్నాయో వాటిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేసాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—నేను స్పెసిఫిక్‌గా అడిగాను. ఈ యొక్క థియేటర్సు కన్‌స్ట్రక్షను కొరకు అక్కడ కొన్ని ఎక్జంప్షన్సు ఇచ్చారు. వెంటిలేషన్ గానీ, బయటకు వెళ్ళడానికి దారులు కానీ సక్రమంగా లేవు. ఇప్పటికయినా దానిని రెవ్యూ చేసి ఆ రకమయిన ఆట్మాస్ఫియర్ కలుగజేస్తారా? ఇచ్చిన కండిషన్సు వారు నిర్వహిస్తున్నారా, లేదా అన్నది తరువాతి ప్రశ్న.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—మాకు ఉన్న అధికారాలకు లోబడి వారు ఇచ్చిన సజెషన్సు దృష్టిలో పెట్టుకొని ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర:—అసలు ప్రశ్న ట్రాఫిక్ కంజెస్టెడ్ అన్నది ఎక్కువగా ఉంది, దానికి ఏమి ఆలోచిస్తున్నారు అంటే జవాబు సరిగా లేదు. రెండవది స్పెసిఫిక్‌గా రూల్స్ ప్రకారం మేము పర్మిషన్ ఇస్తున్నాము అని మంత్రిగారు అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముషీరాబాద్‌లో రామకృష్ణా స్టుడియోస్‌ను థియేటర్స్‌గా మార్చడానికి ఏ రూల్స్ ప్రకారం ఈ ప్రభుత్వం ఆ రోజున ఇచ్చింది? పర్మిషన్ ఇవ్వలేదా? అప్పుడు ఏ రూల్స్ చూసారు? దానికి జవాబు చెబుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ఈ ప్రశ్న దానికి సంబంధించింది కాదు.

శ్రీ ఏ. నరేంద్ర:—ఎందుకు కాదు?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—దిస్ క్వశ్చన్ డజ్‌నాట్ అరైజ్. క్రొత్త సినిమా హాల్సుకు పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—రూల్స్, రెగ్యులేషన్స్ పాటించారా? ట్రాఫిక్ రద్దీ, . .

శ్రీ వసంత నాగేశ్వరరావు:—1938 సంవత్సరం తరువాత జంట నగరాలలో ఏ సినిమా హాలుకు పర్మిషన్ ఇవ్వలేదు. కట్టబడలేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—1983 తరువాతే ఈ ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చింది. రామకృష్ణా స్టుడియోస్‌ను థియేటర్స్‌గా కన్వర్టు చేయడానికి ఈ ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చింది. అది కౌన్సిల్‌లో కూడా పెద్ద గొడవ అయింది. వాస్తవం అని తేలింది. సభను మన మంత్రిగారు తప్పుడు దోవకు పట్టిస్తున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— క్రొత్త సినిమా హాల్సు కట్టడానికి 1983 తరువాత పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—పర్మిషన్ వచ్చింది. పర్మిషన్ ఇచ్చారు. నేను రుజువు చేయగలను. రామకృష్ణా స్టుడియోస్‌ను థియేటర్స్‌గా మార్చడానికి ఈ ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది, నేను రుజువు చేయగలను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఆ విషయాన్ని పరిశీలించాలి. నేను అన్నది క్రొత్త సినిమా హాల్‌కి అప్లికేషన్సు పెట్టుకున్న వాటికి కట్టడానికి పర్మిషను ఇవ్వలేదు. రామకృష్ణా స్టుడియోస్‌కు సంబంధించి సినిమాటోగ్రఫీ రూల్స్ ప్రకారం ఇచ్చారో, లేదో తెలుసుకొని చెప్పమంటే చెబుతాను.

శ్రీ ఏ. నరేంద్ర:—తెలుసుకొని చెప్పడం ఏమిటి? స్పెసిఫిక్‌గా ఉంది. చదవండి.

"A number of traffic congestion centres in Hyderabad" ఆన్సర్ సరిగా ఇవ్వాస్తారని నేను నమ్ముతున్నాను, స్పెసిఫిక్‌గా కాదు అంటే నేను కూర్చొంటాను.

మిస్టర్ స్పీకర్:—ఈ ప్రశ్న యొక్క ముఖ్య ఉద్దేశం ఎక్స్ రోడ్స్‌లో ట్రాఫిక్ రద్దీ ఉండి కంజెస్టెడ్‌గా ఉంది అని.

శ్రీ ఏ. నరేంద్ర:—రామకృష్ణా స్టూడియోస్ కూడా ఎక్స్‌రోడ్స్‌కి సంబంధించినదే.

మిస్టర్ స్పీకర్:—పర్మిషన్ ఇచ్చిన దానికి సంబంధం కాదు. ఫ్లయ్-ఓవర్స్ కట్టడానికి సంబంధం ఉంది.

శ్రీ ఏ. నరేంద్ర:—ఈ సభలోనే ఇప్పుడే చెప్పారు.

మిస్టర్ స్పీకర్:—ఇర్రెలవెంట్ ఆన్సర్‌కి ఇక్కడ సంబంధం లేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—వారు ఇర్రెలవెంట్ ఆన్సర్ ఇచ్చారు.

Mr. Speaker:—Here, the question is - whether any traffic congestion and if so the fly overs have to be built up. What are the proposals for that?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఫ్లయ్-ఓవర్‌కి సంబంధించిన ప్రశ్నకు ఆన్సర్ చెప్పవలసిన అవసరం నాకు లేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—ట్రాఫిక్ కంజెస్టెడ్ గురించి ఏమి చెబుతారు? ఓవర్ క్లౌడెడ్‌గా ఉంటున్న ఏరియాలో ఇంకా రెండు థియేటర్సుకు పర్మిషన్ ఏ విధంగా ఇచ్చారు? రిలవెంటు క్వశ్చనే. మొదట ట్రాఫిక్ కండిషన్ గురించి, ఫ్లయ్-ఓవర్ వేస్తున్నారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—మేము రెండు థియేటర్సుకు పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ ఏ. నరేంద్ర:—ఇచ్చారు. ఇవ్వలేదు అంటే ఎలా? నేను రుజువు చేయగలను. నేను సవాలు చేస్తున్నాను. కౌన్సిల్‌లో కూడా పెద్ద గొడవ అయింది.

మిస్టర్ స్పీకర్:—ట్రాఫిక్ కండిషన్ గురించి చెబుతారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇందులో అడిగిన ప్రశ్న ఏమిటి? హైదరాబాదులో ఆరు నుండి ఏడు వరకు సినిమా థియేటర్లను అనుమతించినట్టి రద్దీ అధికంగా గల కేంద్రాలు ఎన్ని ఉన్నాయి? చార్మినార్ క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్ వంటి ప్రాంతాల్లో రద్దీని తగ్గించడానికి ఫ్లయి ఓవర్ బ్రిడ్జిలను నిర్మించే ప్రతిపాదన ఏదయినా ఉన్నదా? అసలు ఈ ఫ్లయి ఓవర్స్

నిర్మించే ప్రతిపాదన ఉన్నదీ లేనిదీ మంత్రిగారు చెప్పరు. అదీ కాకుండా 83 తరువాత పర్మిషన్స్ ఇవ్వలేదు అంటున్నారు. పర్మిషన్స్ ముచ్చట ఇందులో ఎక్కడన్నా ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్ :—లేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—అడిగినది వదిలి పెట్టి అనవసర మయిన గందర గోళం సృష్టిస్తున్నారు దయచేసి....

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఐ యామ్ రిలవెంట్.

(అంతరాయం)

తమరు దయచేసి అర్థం చేసుకోండి రాఘవరెడ్డిగారూ. స్పీకర్ సర్ అసలు ఇది మునిసిపలు అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారి క్వశ్చన్. అయినప్పుడు ఆ యొక్క ప్రశ్నకు సంబంధించిన దానిలో గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు, బాల్‌రెడ్డిగారు వేసిన సప్లిమెంటరీ ప్రశ్నలకు నన్ను ఆన్సర్ చెప్పమని ఆరోజు తమరు ఆదేశం ఇచ్చిన మేరకు నేను చెబుతున్నాను. అంతేకాని రాఘవరెడ్డి గారు అర్థం చేసుకోవడం లేదు అంటే అది నా దురదృష్టం.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—1983 తరువాత మేము పర్మిషన్ ఇవ్వలేదూ అని అంటే 83 తరువాత ఇచ్చారా లేదా అది వేరే రద్దీ ఎలా తగ్గిస్తారని అంటే 83 తరువాత పర్మిషన్ ఇవ్వలేదు అంటే ఎలా ? కడుపులో నొప్పి అంటే కళ్లకు మందు వేసుకొనునట్లు ఉంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అడిగిన సప్లిమెంటరీలో అది ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :—ఈ సినిమాహాల్స్ గురించి కూడా వారు సరయిన ఆన్సర్ ఇస్తున్నారు. కానీ అసంపూర్ణంగా ఇస్తున్నారు. సినిమా హాల్స్ వల్ల ట్రాఫిక్ ఉంది అది రెండవ పార్టులో ఉంది. నరేంద్రగారు చెప్పినట్లు రామకృష్ణా స్టూడియోస్ కన్వర్షన్‌కు వచ్చింది. మంత్రి గారి సమాధానం సరిగా లేదు. తరువాత తెలుసుకొని చెబుతామని అన్నారు. దయచేసి ఈ ప్రశ్న రేపటికి వాయిదా వేయించండి.

మిస్టర్ స్పీకర్ :—నో, మొన్న ఈ ప్రశ్న అడిగినప్పుడు కొంత ఆలోచించిన మీదట ఈ మంత్రిగారికి కూడా సంబంధం ఉందని వీరిని అడిగారు. కంబైన్డ్‌గా అడిగారు కాబట్టి కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. మొన్న మునిసిపల్ మంత్రిగారు సమాధానం చెప్పారు. అది అసంతృప్తిగా ఉందని ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు ఎన్ని సినిమాహాల్సు పర్మిషన్ గురించి అడిగింది ? 6, 7 సినిమా హాల్సు ఉండడం వల్ల రద్దీ ఎక్కువ అయింది కాబట్టి ఫ్లయి ఓవర్స్ కడతారా లేదా ? అన్నది ప్రశ్న. Whether there are any rules and regulations governing licences for cinema halls ? For this question, there are already rules and regulations and the Minister need not answer. The rules are followed and it s irrelevant.

హాల్స్ ఫాలో చేస్తున్నారా, లేదా అన్నది రిలవెంట్. రెండవది ఏమిటంటే 10-20 a.m.
రూల్స్ వున్నవా, లేదా అంటే రూల్స్ వున్నవని అందరికి తెలుసు. దాని గురించి మంత్రిగారు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరము లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, రూల్స్, నిబంధనలు పాటించినారా లేదా అన్నది రిలవెంట్ క్వశ్చన్ వున్నదని మీరు అన్నారు. నరేంద్రగారు అన్నది కూడా అదే. మంత్రిగారు రామకృష్ణా స్టూడియో దాని కన్వర్షన్ కొరకు రూల్స్‌ను అతిక్రమించి చర్య తీసుకొన్నారా అని మంత్రిగారిని అడిగారు. కానీ వారి దగ్గర సరైన సమాధానం లేదు. పరిశీలించి చెబుతామని మంత్రిగారు అన్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—దీనికి సంబంధించి 3 రోజుల తమరి ఆదేశం ప్రకారం నాకు సర్క్యులేట్ చేసిన సప్లమెంటరీలు .. .

మిస్టర్ స్పీకర్ :—నేను ఏ ఆదేశము ఇచ్చినా ప్రశ్న వరకే beyond that question I will not ask you take up. ఎన్ని థియేటర్లకు మీరు పర్మిషన్ ఇచ్చినది సమాధానం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—తమ ఆఫీసునుంచి నాకు వచ్చిన దాని ప్రకారంగా సప్లమెంటరీలకు నేను చెప్పవలసిన జవాబు ప్రభుత్వం 1983వ సంవత్సరం తరువాత ఏ రకమైన సినిమా హాల్స్‌కు పర్మిషన్ ఇవ్వలేదు. రూల్స్ రెగ్యులేషన్స్ ప్రకారమే మా కమీషనర్ పర్మిషన్స్ ఇస్తున్నారు. ఏదయినా పర్మిషన్ వస్తే హైకోర్టు ఆదేశము ప్రకారంగా ఒక సినిమా హాలుకు వచ్చింది.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—Mr. P. Ramachandra Reddy garu, is there anything assisting the House ?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (సంగారెడ్డి) :—దీనిపైన ఇంత కాంట్రివెన్షన్ అక్కరలేదు. ట్రాఫిక్ కంజషన్స్ వున్న మాట నిజమే. అబౌట్ పర్మిటెడ్ సినిమాస్. రెండు కారణాలు వున్నాయి. సినిమా వదలినప్పుడు పోలీసు వాళ్లు సైలెన్స్ స్పెక్టేటర్స్‌గా వుంటారు. మనుషులు కదలకుండా ప్యాసింజెర్స్‌ను తీసుకవెళ్లడానికి ఆటోలు, రిక్షాలు వచ్చి నిలబడతాయి. ఇది వాస్తవము కావాలంటే మంత్రిగారిని ఏ సినిమా హాలు ముందర నిలబడి చూడమనండి. మొత్తం రోడ్లను ఖాళీ రిక్షాలు, ఆటోలు బ్లాక్ చేసి పెడుతున్నాయి. దానిని రెగ్యులేట్ చేయాలి. ఆటోలను, రిక్షాలను వరుసగా నిలబెట్టి ప్యాసింజర్లను అక్కడికి వచ్చేటట్లు, ఒకరి తరువాత ఒకరు ఎక్కేలా ఏర్పాటు చేయాలి. రెండవది ఇలాంటి ఇరుకు స్థలాలలో, సిటీలలో ఫ్లైఓవర్ లేదా అండర్ గ్రౌండ్ అనండి – మద్రాసులో సబ్‌వే చేసినారు, బొంబేలో సబ్‌వే చేసినారు. అందువలన అక్కడ ప్యాసింజెర్స్ సేఫ్‌గా వెళ్లగలుగుతున్నారు. ఇలాంటివి చేయడానికి ఏమయినా సమాధానం వున్నదా అని అడుగుతున్నాము. అదృష్టవశాత్తు హోమ్ మినిష్టర్‌గారు సమాధానం ఇస్తున్నారు. ఇంతకంటే పనికి మాలిన ట్రాఫిక్ పోలీసులు ఆల్ ఇండియాలో ఎక్కడ వెతికినా కనిపించరు,

సినిమాలకు సంబంధించి కానీ, ఏదయినా వేలలో ఎంగ్జాపుల్స్ చెబుతాము. ఇంక వి. ఐ. పిలు వచ్చినప్పుడు మా గతి చూస్తే పోలీసులు ఎంత ఎఫిషియెంటో తెలుస్తుంది, అది ఇప్పుడు రిలవెంటే కాదు.

మిష్టర్ స్పీకర్ :— వి. ఐ. పి. లకు మంచి పరిస్థితి వున్నదని మీ ఆలోచనా ?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— నేను సజషన్ ఏమిస్తున్నానంటే ముఖ్యమంత్రిని వదిలిన తరువాత మా గతి ఏమవుతుందో రిపబ్లిక్ డే రోజున మన ఇద్దరం నిలబడి చూస్తాము అధ్యక్షా, వి. ఐ. పి లు వెళ్ళగానే పోలీసులులంతా గుమిగూడి మమ్మలను ప్రజల దయాదాక్షిణ్యాల మీద వదలిపెడతారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—రామచంద్రారెడ్డిగారి భావన నాకు అర్థం అయింది. వారన్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు తక్కువగా వున్న మాట నిజమే. అయితే నగరంలో పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని పోలీసులను పెంచవలసిన మాట వాస్తవమే. కానీ వున్న సిబ్బంది మాత్రము బాగా పని చేస్తున్నరనే సంతృప్తి నాకు వున్నది.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—I will not allow anybody. Please resume your seats.

(ఇంటరప్షన్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— మంత్రికాగానే ఏమి దయ్యం పడుతుందో తెలియదు కానీ వాస్తవాలు మరచిపోయి కండ్లకు కనపడేది కూడా కనపడదు. ఇంతకంటే ఏమయినా అన్యాయం వున్నదా? మంత్రిగారిని రమ్మనండి, ఈ రోజు ఈ వినింగ్ వెళ్ళి చూద్దాము. ఎక్కడయినా రిక్షాలు, ఆటోలవలన ఒక గంట ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ఎన్.టి.ఆర్. థియేటర్ ముందు నిలబడి చూద్దామా ఇదే పరిస్థితి. అబిడ్స్‌లో వున్న రామాచారి ఇండ్లు సినిమా హాల్‌గా కన్‌వర్ట్ చేయడము వలన అక్కడ నిలబడి చూచినా ఇదే పరిస్థితి. ఎన్ని చోట్ల అని చూద్దాము. దొంగపని చేయమని ప్రోత్సహించినట్లు అవుతుంది. దీనిని రెక్టిఫై చేయాలి.

శ్రీ ఎ. నరేంద్ర:— ఇప్పుడు మంత్రిగారు సభ ముందు మరొకసారి సమాధానం చెప్పారు. 1988వ సంవత్సరం తరువాత పర్మిషన్ ఇవ్వలేదని ఖచ్చితంగా చెబుతున్నారు. నేను అదే మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—I will not allow any question on that.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):— మంత్రిగారు చెబుతున్నారు గదా పర్మిషన్ యివ్వలేదని?

Mr. Speaker:—That was already answered. You please resume your seat. మీరు అడిగిన దానికి నేను సమాధానం చెప్పాక I will not allow anybody to ask anything about that.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర:— మంత్రిగారు మిస్‌లీడ్ చేస్తున్నారు. దీనిని మీరు కూడా నమ్ముతున్నారా?

మిస్టర్ స్పీకర్: — మిస్‌లీడ్ చేస్తున్నారా లేదా అనే దానికి ఈ స్టేజ్‌లో ఒక నిర్ణయానికి రాను. మిస్‌లీడ్ చేస్తున్నట్లు మీ దగ్గర ప్రూఫ్ వుంటే There are hundred and odd ways to project but here I will not allow you as you like.

శ్రీ ఎ. నరేంద్ర:— ఇప్పుడు సమాధానంలో 1983వ సంవత్సరం తరువాత యివ్వలేదని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:— ప్రశ్నకు సమాధానం వచ్చినది గదా?

శ్రీ ఎ. నరేంద్ర:— తమరి ద్వారా అదే అడుగుతున్నాను. 1983వ సంవత్సరం తరువాతనే రామకృష్ణా థియేటర్‌కు పర్మిషన్ ఇచ్చినట్లు నేను రుజువు చేయగలను. దాని మీద మంత్రిగారు సమాధానం ఏమి ఇస్తారు. ఒకవేళ ఇప్పుడు సరైన సమాధానం చెప్పలేకపోతే రేపటికి ఇన్‌ఫర్మేషన్ సభ ముందు పెడతారా?

మిస్టర్ స్పీకర్:— నరేంద్రగారు వేరే ప్రశ్న వేయండి.

శ్రీ ఎ. నరేంద్ర:— వేరే ప్రశ్న కాదండి. ఇది రిలవెంట్.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— నేను క్రొత్త పర్మిషన్ ఇవ్వలేదన్నాను. దీనికి సమాధానం లేదు. నన్ను అడిగిన దానికి సమాధానం చెప్పాను.

శ్రీ ఎ. నరేంద్ర:—లాస్ట్ ప్రశ్నకే నేను సమాధానం అడుగుతున్నాను ప్రశ్న Whether those rules and regulations were followed in the case of cinema hall's licences? అందుకనే అడుగుతున్నాను. 1983వ సంవత్సరం తరువాత..

Mr. Speaker:— He has denied it.

శ్రీ ఎ. నరేంద్ర:— రామకృష్ణా థియేటర్ విషయంలో ఏ రూల్స్, రెగ్యులేషన్స్ చూసి వారు లైసెన్స్ ఇచ్చారా అని అడుగుతున్నాను. ఇందులో తప్పేమి వున్నది. రిలవెంట్ కాదని అంటే నేను కూర్చొంటాను. ఈ ప్రశ్నను మీరు కూడా చదివారు గదా. ప్రధాన ప్రశ్నకు సంబంధించినది కాదా మీరే చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— నేను కన్‌సర్న్డ్ కాదు.

శ్రీ ఎ. నరేంద్ర :— ఎలా కాదు. ప్రశ్నను ఫాలో కావాలి సార్.

మిస్టర్ స్పీకర్ :— నేను తుణ్ణంగా ప్రశ్నను ఫాలో అవుతున్నాను. You do not advice me on that. I am following. I am reading much more that any Member. Don't think I am not following the question. In will not allow anybody on that.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— అధ్వాన్నం, సినిమా థియేటర్ల దగ్గర రద్దీగా వున్నదని మేము అంటున్నాము. దీనికి లైసెన్సింగ్ ఇవ్వడంలో రూల్స్,

రెగ్యులేషన్స్ పాటించినారా అన్న విషయము దీనిలో స్పష్టంగా వున్నది. మంత్రి గారు సమాధానం ఇస్తూ రూల్స్ పాటిస్తున్నామని చెప్పలేదు, మేము పరిశీలిస్తామని అన్నారు. ఇరెగ్యులర్ గా అందులో రామకృష్ణా స్టూడియో కన్వర్షన్ వున్నదని స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాము. దీనితోపాటు ఎన్ని థియేటర్లకు అక్రమంగా లైసెన్స్లు ఇచ్చినారు ? ఒకవేళ అలా ఇచ్చినట్లయితే వాటిని రద్దు పరచడానికి చర్యలు తీసుకొంటూరా అనేది సూసప్లమెంటరీ ప్రశ్న. అది రిలవెంటే. అది చెప్పాలి.

Mr. Speaker :— No. No please. He has already said it. తొందరపడకండి. దానికి చాలా స్పెసిఫిక్ ఆన్సర్......

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— రామకృష్ణా స్టూడియో అంటేనే తొందరపడకండని అంటే ఎలా ? రామకృష్ణా స్టూడియోస్కు అన్ని ఎగ్జంప్షన్స్ వుండాలనా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :— రామకృష్ణా థియేటర్ అనే కాదు, ఏ థియేటర్ అయినా అంతే.

Sri Ch. Vidhyasagar Rao :— Sir, it has got importance and it was discussed in the Council also. It has got its importance.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్న చాలా క్లియర్ గా వుంది. జవాబు కూడా చాలా క్లియర్ గా వుంది. You are making more and more on that. అంత తప్పితే ఇంక ఏమీ ప్రత్యేకం లేదు.

Sri Ch. Vidhyasagar Rao :— Sir, the Minister is not having the proper information. You can postpone this for to-morrow.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— మాకు కూడా ఛాన్స్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :— నేను మీకు ఛాన్స్ యివ్వడం ఏమిటి ? క్వశ్చన్లో ఎవరి పేర్లు వున్నవో వాళ్ళ పేర్లు ఎగ్జాస్టు అయిన తరువాత మీకు ఛాన్స్ ఇచ్చేది.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— తమరి అనుమతి క్లారిఫై చేస్తున్నాను. గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడు రామకృష్ణా థియేటర్ కు ప్రత్యేకంగా నాకు సంబంధం లేదు.

(ఇంటరప్షన్)

10-10 a.m. దయచేసి వినండి. ఇది వరకు ఒకసారి ప్రస్తావనకు వచ్చింది యీ విషయం, అప్పుడు రామకృష్ణా స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ జయకృష్ణగారు లెటర్ వ్రాశారు, మేము థియేటర్ విషయంలో, మేము చేంజ్ కోరడంలేదు— అని వ్రాయడం జరిగింది. దానిపై సుస్పష్టం చెయ్యడం జరిగింది. కాని, లేనిదాని కొరకు యీ విధంగా గలాభా చెయ్యడం, టైమ్ వేస్ట్ చెయ్యడం మంచిది కాదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అందుకే నేను స్వయంగా వచ్చాను, ఈనాడు— శాసనసభ్యుల తరపున ఎవరైనా బంధువులు వుండవచ్చు.

మంత్రుల తరఫున బంధువులు వుండవచ్చు, వారు ప్రపంచంలో ఏ వ్యాపారమూ చెయ్యకూడదా ? ఒకసారి, గౌరవ సభ్యులు ఆ విషయం సెలవిస్తే నేను విని సంతోషిస్తాను. ఎవరైనా, ఏదయినా చట్టబద్ధంగాని విషయం చేస్తే, వారు ఎవరైనా సరే, శిక్షార్హులే. కేవలం ప్రతిది రాజకీయం చేసి, యీనాడు అనుమతి యిస్తున్నారనడం పొరబాటు. రామకృష్ణ సినిమా స్టూడియో ఎం. డి. జయకృష్ణ గారు వాళ్ళకార్యక్షేత్ర థియేటర్ గా కన్వర్టు చెయ్యడం లేదని, ఆ విషయం ప్రత్యేకంగా తమద్వారా నేను మనవిజేస్తున్నాను. ఈ విధమైన అభాండాలు, పాలకవర్గంలో వున్నామని, తెలుగు దేశం పార్టీపై వెయ్యడం మంచిదికాదని తమద్వారా సుస్పష్టం చేస్తున్నాను. పవిత్రమైన, హద్దులుమీరి ప్రవర్తించడం గాని, స్వపర భేదాన్ని పాటించడంగాని జరగదని తమద్వారా నేను వారికి సవినయంగా మనవిజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—I will not permit. I am requesting you to resume your seat. This sort of anarchy I will not allow. Unless I permit you, you are not supposed to say anything. If all the Members stand at a time, it is not possible to conduct the House.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—హాఫెనవర్ నుంచి మేం అడుగుతున్నాం, మాకు అవకాశం యివ్వడం లేదు. మీరు 'ఏనార్కి' అంటే ఎట్లా ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—దయచేసి, కూర్చోండి. నేను అనుమతి యిస్తే తప్ప మీరు మాట్లాడడానికి వీల్లేదు, ప్లీజ్.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—రామకృష్ణ స్టూడియోకు సంబంధించిన పర్మిషన్ యిచ్చారా, లేదా......

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ముఖ్యమంత్రిగారు చెప్పారు. జయకృష్ణ గారు మాకు అవసరం లేదన్న తరువాత, పర్మిషన్ కొశ్చన్ డజ్ నాట్ ఎరైజ్...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—హాఫెనవర్ నుంచి ప్రయత్నిస్తుంటే వారికి అవకాశం యివ్వలేదంటున్నారు, నరసింహారెడ్డిగారు....

శ్రీ నాయని నరసింహారెడ్డి :—ఇవ్వలేదు....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—దయచేసి కూర్చోండి....

(రికార్డ్ ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్దనరెడ్డి :—మాకు అవకాశం యివ్వాలి....

మిస్టర్ స్పీకర్ :—ఈ షార్టునోటీస్ క్వశ్చన్ సర్వశ్రీ నరేంద్రగారు, బద్దం బాల్ రెడ్డిగారు, రవీంద్రనాథ్ రెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగారు అడిగారు. కనీసం ముందు వారందరికి అవకాశం యివ్వాలిగదా, ఆ పేర్లు పూర్తిగాకముందే నరసింహారెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు అడుగుతూ వుంటే, యింక ఆ పేర్లు ఎప్పటికి పూర్తికావాలి ? మీరు ఓపిక పట్టకపోతే ఎట్లా?....

శ్రీ నాయని నరసింహారెడ్డి :—మిగతా వారికి అవకాశం యిస్తున్నారా? లేదా? రాఘవరెడ్డిగారు ఎట్లా మాట్లాడారు? మేము గత అసెంబ్లీలో క్వశ్చన్ వేశాము. మీరు ఎలవ్ చెయ్యడంలేదు....

(ఇంటరప్షన్స్)

మీరు మమ్మల్ని 'అనార్కి' అంటారా, శాసనసభ్యులు అనార్కి చేస్తున్నారంటారా మేము అనార్కి చేస్తున్నామా? మీరు అధ్యక్షులుగా వుండి, యిట్లా అనడం....

Mr. Speaker :—You have to know English. I have used it properly. Mr. Reddy, you please sit down....

(Interruptions)

I am naming Mr. Narasimha Reddy. I am asking him to withdraw from the House.

(Interruptions)

You cannot browbeat like that. I will not allow such things to happen. I am adjourning the House for fifteen minutes.

I adjourn the House 15 minutes for tea.

(The House then adjourned 15 minutes at 10-36 a.m. for tea.)

The Houss reassembled at 11-20 a m.

(Mr. Deputy Speaker in the Chair.)

Mr. Deputy Speaker:—Matter under Rule 304, Calling Attention Matters are postponed.

All the Papers are deemed to have been laid on the Table.

## PAPERS LAID ON THE TABLE :

G. O. Ms. No. 1062, REV. (G), D/29-8-1986

"A copy of the amendment to the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Rules, 1974 issued in G. O. Ms. No. 1062, Rev. (G), dt. 29-8-1986 and published in the extraordinary issue of the Andhra Pradesh Gazette dated the 29-8-1986, as required under sub-section (2) of section 27 of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973."

G. O. Ms. No. 997, REV. (U), D/ 14-8-1986

"A copy of the amendment to the Andhra Pradesh Stamp (Prevention of Undervaluation of Instruments) Rules, 1975 issued in G.O. Ms. No. 997, Rev. (U) dt. 14-8-1986 and published in the extraordinary issue of the Andhra Pradesh Gazette dt. 14-8-1986, as required under section 75 A (2) of the Indian Stamp Act, 1899."

G. O. Ms. No. 536, GA (O.L.I). D/21-10-1986

"A copy of the notification issued in G. O. Ms. No. 536, G.A; (O.L. I.) Dept., dt. 21-10-1986 as required under sub-section (2) of section 8 of the Andhra Pradesh Official Language Act, 1966."

26 TH ANNUAL REPORT (1985-86) OF THUNGABHADRA STELL PRODUCTS LTD.

"A Copy of the 26th Annual Report for the year 1985-86 of Thungabhadra Steel Products Limited together with the Auditors Report thereon, as required under section 619-A (2) of the Indian Companies Act 1956."

G. O. Ms. No. 48, I. & C. A. D. D/25-6-1986

"A copy of the amendments to the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Rules, 1985 issued in G. O. Ms. No. 48, Irrigation and Command Area Development Department, dt. 25-6-1986 and published in Rules Supplement to Part—II of Extraordinary issue of the Andhra Pradesh Gazette dt. 9-7-1986 as requird under sub-section (2) of section 47 of the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Act, 1984."

G. O. Ms. No. 893, REV., D/26-7-1986

"A copy of the amendments to the Andhra Pradesh Entertainments Tax Rules, 1939 issued in G.O. Ms. No. 893, Rev., dt. 26-7-1986 and Published in Rules supplement to Part—II of extraordinary issue of the Andhra Pradesh Gazette dt. 26-7-1986 as required under sub-section (6) of section 16 of the Andhra Pradesh Entertainments Tax Act., 1939."

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

(Contd)

(20-A-SNQ. No. 7018-F-FLY-OVERS IN HYDERABAD CITY)

11-20 a.m. శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా... ...

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—అది పూర్తి కాలేదు అధ్యక్షా.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—జన రద్దీగల ప్రాంతాలలో సినిమా హాల్స్‌కి పెర్మిషన్ ఏవిధంగా యిచ్చారని అడగడం జరిగింది. అది పూర్తి కాలేదు అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఆ మేటర్ పూర్తయిపోయింది.

శ్రీ ఎ. నరేంద్ర :—సభ వాయిదా పడకముందు చర్చిస్తున్నది పూర్తి కాక ముందు వేరే సబ్జెక్ట్‌కి వెడితే ఎట్లా? దానికి సరియైన సమాధానమివ్వించ వలసిన అవసరం వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అది పూర్తి అయింది.

శ్రీ ఎ. నరేంద్ర:—స్పీకర్‌గారు ఆ స్థానము నుంచి దిస్ ఈజ్ ఆఫ్ అనార్కి ఐ విల్ నాట్ అలౌ అని ఉపయోగించడం ఎంతవరకు శోభనీయంగా వుందనేది ఒకసారి మననిచేయవలసివుంది. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ ఈ సభలో గౌరవనీయులైన సభ్యులనుద్దేశించి ఐ విల్ నాట్ అలౌ దిస్ ఈజ్ ఆఫ్ అనార్కి అంటే ఏమి వచ్చింది సభకు? అది కూడా తమకు తెలియచేయవలసిన అవసరం వుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఇక్కడ జరిగినదంతా మరచిపోయి లాండ్ గ్రాబింగ్ బిల్లును తీసుకోవాలని బి.ఎ.సి నిర్ణయించింది.

శ్రీ ఎ. నరేంద్ర :—అది ఎంతవరకు సరియైనదనేది సమాధానమివ్వించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—పంచాయతీ రాజ్ మంత్రిగారు బిల్లును మూవ్ చేస్తారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఇంతకుముందు సభలో జరిగిన చర్చకు సంబంధించి స్పీకర్‌గారి ఛాంబర్‌లో బి.ఎ.సి.లో చర్చించడం జరిగింది. సభ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్ణయించుకున్న ప్రకారం క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకొని టీ బ్రేక్‌కి అడ్జర్నమెంటు, మరల సమావేశము కావడం అని నిర్ణయించు కున్న పద్ధతి. నర్సింహారెడ్డిగారు మాట్లాడిన మాటలు. స్పీకర్‌గారి సమాధానం దాన్ని గురించి అక్కడ చర్చించుకోవడం జరిగింది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—నాకు అవకాశం యివ్వాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—స్పీకర్‌గారు ఏమి అన్నారు, నర్సింహారెడ్డిగారు ఏమి అన్నారనేది అప్రస్తుతం. వారికి అవకాశమిచ్చి తరువాతి ఐటమ్‌కి వెళ్లడం మంచిది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇక్కడ అది లేదు. ఆ చర్చ అయిపోయింది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—అది క్లియర్ కావాలి. అయిపోలేదు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—బి.ఎ.సి లో అనుకొన్న నిర్ణయాలు రేపటి నుంచి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఆ చర్చ అయిపోయింది.

శ్రీ ఎ నరేంద్ర :—చర్చ అసంపూర్ణముగా వుండగా సభ వాయిదా పడింది. దానిని చర్చించడానికి ఆలా చేయాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఆ ప్రశ్న మీద చర్చ ముగిసింది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—మాకు అవకాశం యివ్వాలి. హౌస్ ఒడ్జర్న్ అయింది టీ బ్రేక్ కోసం కాదు. ఆ ఇస్యూ పూర్తి కాలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—బిల్లును మూవ్ చేయాలని పంచాయతీ రాజ్ మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఎజండా ప్రకారం తరువాతి బిజినెస్‌లోకి వెళ్లాము.

శ్రీ నాయని నరసింహా రెడ్డి :—అధ్యక్షా, ఈ విషయంలో చర్చ పూర్తి కాకుండానే హౌస్ ఎడ్జరన్ అయింది. ముషిరాబాద్, ఆర్.టి.సి. క్రాస్‌రోడ్ నా కాన్‌స్టిట్యూయన్సిలో వుంది. అక్కడ రద్దీ ఎక్కువగా వుంటుంది. ఇదివరలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ముఖ్యమంత్రి, ఆనాటి మునిసిపల్ శాఖా మంత్రి అక్కడ కొత్త థియేటర్స్‌కు మేము అక్కడ పర్మిషన్ ఇవ్వము అని చెప్పారు. రామకృష్ణస్టూడియోస్‌ను రెండు థియేటర్స్‌గా కన్వర్టు చేయడం జరిగింది. ఆనాడు దానికి పర్మిషన్ ఇవ్వని ఆర్.పి. సింగ్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారని కూడా పత్రికలలో వచ్చింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు దానిని విత్‌డ్రా చేసుకున్నామని చెప్పారు. విత్‌డ్రా చేసుకుంటే సంతోషం. అక్కడ తరువాత రెండు థియేటర్స్ కొత్తగా వచ్చాయి, ఇంకా ఓపెన్ కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కన్‌స్ట్రక్టు చేయబడ్డాయి. అక్కడ రద్దీ ఎక్కువగా వుంటుంది కనుక ఇంకా ఓపెన్ కాని థియేటర్స్‌ను ఆపటానికి ప్రయత్నిస్తారా ? 11-30 a. m.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—నేను మొదటినుండి చెబుతూనే వచ్చాను. 83 తరువాత సినిమాహాల్స్‌కు పర్మిషన్ ఇచ్చారా అని నరేంద్రగారు అడిగితే పని మొదలు అయితే, పని పూర్తి అయితే పర్మిషన్ ఇచ్చినట్లు లెక్క. రామకృష్ణ సినిమాహాల్స్ అవసరం లేదని జయకృష్ణ వ్రాసిన తరువాత, 83 తరువాత 11-4-83 నాడు హైకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం రాజీ అనే ఆయనకు సినిమాహాలు కట్టుకోటానికి తప్ప ఇంక దేనికీ సిటీలైసెన్సింగ్ అథారిటీ ఒక్క పర్మిషన్ కూడా ఇవ్వలేదు. పర్మిషన్ లేకుండా ఎవరైనా కట్టినట్లు మా దృష్టికి

వస్తే మేము చర్య తీసుకుంటాము అని హామీ ఇస్తున్నాను. హైకోర్టు ఆదేశం ప్రకారం తప్ప ఇంకే సినిమాహాలుకు పర్మిషన్ ఇవ్వలేదు. ఒక వేళ రామకృష్ణ సినిమాహాలుకు పర్మిషన్ ఇచ్చారని అన్నా కూడా నాకు అవసరం లేదని 83 ల్లోనే జయకృష్ణగారు వ్రాసిన తరువాత ఇప్పుడు అది అవసరం లేదని మనవిచేస్తున్నాను.

## BUSINESS OF THE HOUSE.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, నేను అతి ప్రాముఖ్యమైన విషయం మీద ఎడ్జరన్ మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలో నీటి ఎద్దడి, కరువు గురించి ఇవ్వడం జరిగింది. ఈ రోజే కాదు, 1985 ఆగష్టులోనే ఈ ఇష్యూను నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. హైదరాబాదులో నేను విద్యార్థి దశ నుండి వుంటూ గత 30 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా వుంటున్నాను. ఇంత ఇబ్బంది ఎప్పుడూ పడలేదు. ఈనాడు రోజు విడచి రోజు నీరు ఇస్తున్నాము. జనవరిలోనే ఈ పరిస్థితి వుంటే ఇక ఏప్రెల్, మే నెలల్లో పరిస్థితి ఎలా వుంటుందో చెప్పలేము. నేను ఆ రోజు మాట్లాడుతూ శ్రీనివాసరావు కమిటి రిపోర్టు వుంది. అందులో వారు నాగార్జునసాగర్ నుండి, గోదావరి నుండి, శ్రీశైలం నుండి సర్వే జరిపి ఏది రెమ్యునరేటివో, ఏది తక్కువ ఖర్చు అవుతుందో సూచించారు. వారిచ్చిన రిపోర్టును ఇంప్లిమెంట్ చేయండి అని నేను చెప్పడం జరిగింది. ఎన్నిసార్లు నేను ఈ ఇష్యూను హౌస్‌లో రెయిజ్ చేసినా ముఖ్యమంత్రిగారు సోర్స్ చెబుతాము అని చెప్పటమే జరుగుతున్నది. కాని ఇంతవరకూ ఆ సోర్స్ చెప్పలేదు. ఈనాడు మెహబూబ్ నగర్, మెదక్, నల్గొండ జిల్లాలనుండి డ్రౌట్ పరిస్థితుల వల్ల చాలా మంది హైదరాబాద్ పట్టణానికి వస్తున్నారు. స్నానాల మాట అటుంచి త్రాగటానికి వారికి నీరు దొరకని పరిస్థితి వుంది. ఇది మోస్ట్ ఇంపార్టెంట్ ఇష్యూ కనుక దీనిని ఎలౌ చేయాలని కోరుతున్నాను. మోస్టు పబ్లిక్ అర్జెంట్ ఇంపార్టెన్స్, రీసెంట్ అక్కరెన్స్ అని రూల్స్, సెక్షన్స్‌కు పోతే ప్రయోజనం వుండదు. ఒక ఎడ్వకేట్ ఇంట్లో దొంగ పడి దోచుకొంటూ వుంటే నువ్వు దొంగతనం చేస్తున్నావు, నీకు ఫలానా సెక్షన్ ప్రకారం శిక్షపడుతుంది అని ఆ ఎడ్వకేట్ అన్నాడటా. దానితో ఆ దొంగ ఆ ఎడ్వకేట్‌ను తాళ్ళతో కట్టివేస్తే నీవు ఇంకా ఘోరంగా ప్రవర్తిస్తున్నావు, ఎక్కువగా శిక్ష పడుతుంది సుమా అని అన్నాడట, అట్లా రూల్స్, సెక్షన్స్ అని కాకుండా ఏప్రెల్, మే నెలల్లో ప్రజలు హైదరాబాదు వదిలివెళ్లే పరిస్థితి రాకుండా వుండాలంటే తమరు దీని ప్రాముఖ్యతను, అవసరాన్ని గుర్తించి ఈ ఎడ్జరన్ మెంట్ మోషన్‌ను ఎలౌ చేయాలని కోరుతున్నాను.

11-40 a. m. మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—బాగారెడ్డిగారూ, మీరు యిచ్చినటువంటి నోటీసు డిస్ఎలౌ అయింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ వాయని నర్శింహారెడ్డి :—మేమందరం కూడా నోటీసు యిచ్చినాము.

## Government Bills

The Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987.

Minister for Agriculture (Sri R. Rajagopala Reddy):- Sir, I beg to move :—

"That leave be granted to introduce the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :—

"That leave be granted to introduce the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies Bill, 1987."

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Mandala Praja Parishads,
Zilla Praja Parishads and Zilla Pranalika,

Abhivrudhi Mandals (Amendment) Bill, 1987.

Minister for Panchayat Raj (K. Ramachandra Rao) :–Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika Abhivrudhi Mandals (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandal Praja Parishads, Zilla Praja Pariahads and Zilla Pranalika Abhivrudhi Mandals (Amendment) Bill, 1987.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 (L A. Bill No. 8 of 1987).

Minister for Revenue (Sri Nallapareddi Srinivasul Reddy) :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment)Bill, 1987 be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

## BUSINESS OF THE HOUSE

( కొంత మంది ప్రతిపక్ష సభ్యులు స్పీకరుగారి పోడియం వద్దకు వెళ్లిరి )

మిస్టరు డిప్యూటి స్పీకరు:—స్పీకరు పోడియం దాకా మీరు రావడం మంచి పద్ధతి కాదు. శాసనసభ జరుగకుండా స్పీకరు పోడియం వద్దకు రావడం మంచిది కాదు. ఏమైనా మీరు శాసనసభ నియమావళికి లోబడి ప్రవర్తించాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:—మేము నోటీసు యిచ్చాము, మేము కూడ మాట్లాడుతాము.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—మీరు దయచేసి స్పీకరు పోడియం వద్దకు రాకూడదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—మాకు నీళ్లు రావడం లేదు, ఎప్పుడు మాట్లాడ నిస్తారు ?

మిస్టరు డిప్యూటి స్పీకరు:—ఈ సమస్య మీద టైము యిస్తాను అని చెబుతున్నాను. ఎప్పుడు టైము అనేది యిప్పుడే చెప్పలేను. డెఫినెట్‌గా టైము యిస్తాను. మీరు దయచేసి మీ మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:—మీరు ఎలా చేయండి.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—అర్జన్సీని బట్టి అర గంట లేక గంట టైము యిస్తాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:—ఎప్పుడు యిస్తారు ?

మిస్టరు డిప్యూటి స్పీకరు:—22 నాడు గాని లేక 23 నాడు గాని ఏ రోజు అయినా ఎలాం చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. మా అపోజిషన్ పార్టీ వారందరు కూడ ఎడ్జర్న్‌మెంటు మోషన్ యిచ్చారు. దాని మీద బాగారెడ్డి గారు మాట్లాడారు. మీరు రిజక్టు చేశారా ? ఎలౌచేశారా ? రిజక్టు చేస్తేఎందుకు చేశారు అనేది చెబుతూ, ఎవరెవరు నోటీసు యిచ్చారు. ఏమి నోటీసు యిచ్చారు అనేది అంతా చదివి యీ రకమైనటువంటి అడ్జర్న్‌మెంటు మోషను యిస్తే చైర్ డిస్‌ఎలౌ చేస్తే దానిని చదివి యీ యీ రీజన్స్ మీద డిస్‌ఎలౌ చేస్తున్నానని చెప్పాలి మీ ఒపీనియన్ కూడ చెప్పాలి. ఈ హైదరాబాదు సిటీలో మంచినీటి అవసరం మీద డిస్కషను అవసరం లేదనుకుంటే అది అయినా చెప్పాలి - యీ చైర్ అవసరం లేదనుకుంటున్నది అని చెప్పాలి, మీరు ఏమి అనుకుంటున్నారో చెప్పండి.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—ఇచ్చిన ఎడ్జర్న్‌మెంటు మోషను డిస్‌ఎలౌ అయింది. డిస్‌ఎలౌ అయిన దానికి యిప్పుడు చెప్పేది లేదు. ఆ మేటర్ అర్జంటు అన్నారు గాబట్టి 22 నాడు లేక 23 నాడు షార్ట్ డిస్కషనుకు ఎలౌ చేశాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, పంచాయతీరాజ్ మినిష్టరుగారు ఏమి చెప్పారో ఆ సందర్భములో వినబడ లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. తమరు వినాలి. తరువాత తమ నిర్ణయం యివ్వండి. పంచాయతీరాజ్ బిల్లు, రక్షక పరిషత్తు బిల్లు రెండు ప్రవేశపెట్టబడినాయని చెబుతున్నారు. అయితే ఆ విధంగా ప్రవేశపెట్టడం తప్పు అని మనవి చేస్తున్నాను. Rule 90 (1) Any member or member in-charge of the Bill desiring to move for leave to introduce a Bill, shall give notice of his intention and shall, together with the notice, submit a copy of the Bill and an explanatory statement of Objects and Reasons which shall not contain arguments.... తరువాత సబ్ రూల్ (4) లో దీ పీరియడ్ The period of notice of a motion for leave to introduce a Bill under this rule shall be seven days expiring on the day previous to the day on which the motion is made unless the Speaker allows the motion to be made at shorter notice అని వుంది మీరు యీ రూల్సును ఎందుకు పెట్టారంటే యీ సభకు వారం రోజుల ముందు యీ బిల్లును అందించాలని. ఆ బిల్లు అందించిన తరువాత మెంబర్సు అందరు బాగా చదివి అర్థం చేసుకొని డిస్కషను చేయడానికి అవకాశం కల్పించారు. ప్రత్యేకమైనటు వంటి పరిస్థితులలో స్పీకరుగారు వాటి అన్నింటిని తొలగించే అధికారం ఇందులో వుందని తమరు చెప్పబోతున్నారు. నాకు తెలుసు కాని అది సక్రమమైనటువంటి పద్ధతి కాదు. ప్రతిసారి ఏ బిల్లు అయినా ప్రవేశపెట్టినప్పుడు అధ్యక్షులవారు తమకున్న అత్యవసర అధికారాలను వాడడములో సభ్యుల హక్కులను హరించి వేసినట్లు అవుతుంది. అది సమంజసమైనటువంటి పద్ధతి కాదు. క్షమించాలి. మేమంతా ప్రజాప్రతినిధులం. ఇక్కడికి వచ్చింది ప్రజల మేలు కోరి చేసే చట్టాలను పరిశీలించి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి. ఆ అధికారం మాకు ఉంది. ఆ అధికారం మాకు లేకుండా చేస్తే మీరు అన్యాయం చేసినవారు అవుతారు. ఈ రూల్సును తిరస్కరించడానికి చేసినవి కావు. అందుచేత ఈ బిల్లులను వారం రోజులు ఆపిపెట్టాలని మనవిచేస్తున్నాను.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :— స్పీకరు ఏలా చేయవచ్చునని రూల్సులో ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరు ఎలా చేయకూడదని మనవి చేస్తున్నాను. మీ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని చెబుతున్నాము. ప్రతిసారీ అలాగే చేస్తున్నారు. ఆ విధంగా చేయడం సమంజసం కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. సభ్యుల హక్కులను కాపాడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— శ్రీ నర్సిరెడ్డిగారు ఒక విషయం ప్రస్తావించారు. స్పీకరుగారికి వేవ్ చేసే అధికారం ఉందని సభ్యులకు తెలుసు, బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూడా చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ బిల్లు కాపీస్ అన్ని రాజకీయ పక్షాల కార్యాలయాలకు చేరుస్తామని చెప్పి హైదరాబాద్‌లో ఉన్న అన్ని రాజకీయ పక్షాల కార్యాలయాలకు ముందుగా

చేర్చడం జరిగింది. వారి పార్టీల తరఫున చర్చించి అసెంబ్లీలో చర్చించుకొనడానికి కావలసిన వ్యవధి ఇవ్వడం జరిగింది. మండల ప్రజా పరిషత్ బిల్లు, కర్షక పరిషత్ బిల్లు చాలా ముఖ్యమైనవి. అందువల్ల పార్టీ కార్యాలయాలకు ముందుగా ఆ కాపీస్ చేర్చాము. ఏ పరిస్థితులలోను ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. 22వ తేదీన మండల ప్రజా పరిషత్ బిల్లు, 23వ తేదీన కర్షక పరిషత్ బిల్లు చర్చించి కన్సిడరేషనులోకి తీసుకోవాలని బిఎసి నిర్ణయించడం జరిగింది. ఇందులో ఎవరికీ ఇబ్బంది లేదు. బిల్సు ఇంట్రడ్యూస్ చేసేప్పుడు గడువు వేవ్ చేసే అధికారం స్పీకరుకు ఉంది. ఆ ప్రకారంగా ఈ బిల్సు ప్రవేశ పెట్టడం జరిగింది, ఎవరికీ ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నాకు తెలిసినంతవరకు ఈ రోజుకు కూడా మా పార్టీకి ఆ కాపీస్ అందలేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :—మా కాంగ్రెస్ పార్టీకి కూడా అందలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఈ విధంగా తొందరపాటుతో చేయడం వల్లనే పంచాయతీరాజ్ బిల్సుకు ఈ రోజున సవరణలు ప్రవేశ పెట్టుకుంటున్నాము. దీనిని ప్రజల ముందుకు తీసుకొని వెళ్ళకుండా మళ్లీ సవరణలు ప్రవేశ పెడుతున్నాము మనం తొందరపాటుతో ఈ బిల్సు పాస్ చేస్తున్నాము. బిఎసిలో నిర్ణయం తీసుకుంటే తీసుకొని ఉండవచ్చు. బిఎసి నిర్ణయాలన్నీ ఈ సభ్యుల యొక్క ఆలోచనలకు అనుగుణంగా ఉండాలనే విషయం గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—శాసన సభా నియమావళి ఉంది కదా.

శ్రీ సి. నర్సిరెడ్డి :—నిజమే ఉంది. ఈ రూల్సు అన్నీ ప్రక్కకు పెట్టే అధికారం స్పీకరుగారికి ఉంది. ఆ రూల్సును ఎందుకు ప్రక్కకు పెట్టవలసి వచ్చిందో చెప్పండి. ఇవి ముఖ్యమైన బిల్సు అని రెవిన్యూ మంత్రిగారు చెబుతున్నారు. అటువంటప్పుడు ముఖ్యమైన ఆలోచనలు కూడా చేయవలసి ఉంటుంది. దానికి టైము అవసరం కదా. అందుచేత ఈ రూల్సును త్రోసి పుచ్చి ఇప్పుడు ఈ బిల్సును ఇంట్రడ్యూస్ చేయడానికి అనుమతించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :—స్పీకరుకు డిస్క్రిషను ఉంది. శాసనసభా నియమావళి ప్రకారం చేయడం జరిగింది.

శ్రీ ఆర్ చెంగారెడ్డి :—ఆ బిల్సు కాపీస్ అన్నీ పార్టీలకు పంపించామని రెవిన్యూ మంత్రిగారు అంటున్నారు. అవి మా పార్టీ ఆఫీసుకు రాలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—హైదరాబాద్‌లోని రాజకీయ పార్టీల కేంద్ర కార్యాలయాలకు ఆ బిల్లుల కాపీస్ చేరాయి. బిఎసిలో ముఖ్య మంత్రిగారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అన్ని పార్టీల కేంద్ర కార్యాలయాలకు ఆ బిల్లుల కాపీస్ చేరాయి. సాంప్రదాయానికి, కన్వెన్షన్‌కు విరుద్ధంగా

శ్రీ నర్సిరెడ్డిగారు చెబుతున్నారు. ఇంట్రొడక్ష్యన్ చేసేప్పుడు వీటిని స్టాల్ చేయడానికి శ్రీ నర్సిరెడ్డిగారు ప్రయత్నం చేయడం దురదృష్టకరం. స్పీకరు గారు రూల్సును వేవ్ చేశారు. వచ్చే బంపొఫ్లెన్స్ ఉంది కనుక 22వ తేది ఉదయం, సాయంత్రం మండల ప్రజా పరిషత్ బిల్లును చర్చించడం జరుగుతుంది. రాత్రి 10 గంటలు అయినా, 2 గంటలు అయినా చర్చించడం జరుగుతుంది. 23వ తేదీ ఉదయం, సాయంత్రం కర్షక పరిషత్ బిల్లును చర్చించడం జరుగుతుంది. ఇందులో ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (రాయల్పాడు) :—అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. హౌసు అడ్జర్న్ అయినప్పుడు మంత్రిగారు రెండు బిల్లులను ఇంట్రొడ్యూస్ చేసారు. పంచాయితీ రాజ్ బిల్లు యొక్క ముఖ్యమైన ఉద్దేశం ఏమిటంటే సోషియో ఎకనమిక్ రిపోర్టును బట్టి బ్యాక్‌వర్డు క్లాసెస్ రిజర్వేషన్సు చేయాలని దాని సారాంశము. ఈ శాసన సభలో పెట్టకముందే జిల్లా యంత్రాంగానికి సోషియో ఎకనమిక్ రిపోర్టును బట్టి లెక్కలు తీసుకోవాలని ఆదేశాలు పంపించడం జరిగింది. శాసన సభను కాన్ఫిడెన్సులోకి తీసుకోకుండా ఆర్డర్సు ఇవ్వడం, ఇప్పుడు దానిని రాటిఫై చేసుకోవడానికి ఇక్కడ పెట్టడం సాంప్రదాయం కాదు. అది శాసనసభను గౌరవించినట్లు కాదని మనవిచేస్తున్నాను. నేను టెలిఫోనుచేసి సోషల్ వెల్ఫేరు డైరెక్టరుతో మాట్లాడాను. చిత్తు కాగితాలు తయారైనాయి కాని ఆ రిపోర్టు ఇంకా గవర్నమెంటుకు ఇవ్వలేదని, 1981లో ప్రారంభించినా 1986 వరకు చిత్తు కాగితాల మీదే ఉంది, అది జిల్లాలలోనే ఉంది కాని మాకు రాలేదని సోషల్ వెల్ఫేరు డైరెక్టరు చెప్పారు. బ్యాక్‌వర్డు క్లాసెస్ రిజర్వేషన్ చేసేప్పుడు శాసన సభ ముందు రిపోర్టు సప్లయి చేసి ఈ రిపోర్టు ప్రకారం చేస్తున్నామని చెప్పాలి. ఆ రిపోర్టు ఇంకా గవర్నమెంటుకు రానేలేదు. ఏ జిల్లాలో ఏ మండలి ఏ విధంగా అయింది శాసనసభకు తెలియ చేయవలసిన అవసరం ఉంది. సోషియో ఎకనమిక్ రిపోర్టును శాసనసభ ముందు పెట్టవలసిన అవసరం ఉంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—నేను నా పాయింటు ఆఫ్ ఆర్డరును ఇంకా పూర్తి చేయలేదు, నన్ను పూర్తి చేయనీయండి. I am not oojecting for introducing the Bill. హౌస్ ఆర్డరులో లేనప్పుడు బిల్లు ప్రవేశపెట్టారు. మంత్రి బిల్లు ఆవశ్యకత గురించి ఎయిమ్స్ అండ్ ఆబ్జక్టు గురించి చెప్పవలసిన అవసరం ఉంది. Otherwise it becomes the Privilege Motion. సోషియో ఎకనమిక్ రిపోర్టు రాకముందే జిల్లా యంత్రాంగానికి బి. సి. లకు రిజర్వేషన్సు గురించి సోషియో ఎకనమిక్ రిపోర్టు ప్రకారం చేయండి అని చెప్పడం ఈ సభను అవమానం చేసినట్లు అవుతుంది. ప్రివిలేజి అవుతుంది. ఈ సభ ముందు సోషియో ఎకనమిక్ రిపోర్టు ముందుగా పెట్టవలసిన అవసరం ఉంది. 12-00 noon

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— బిల్ ఆల్‌రడీ ఇంట్రొడ్యూస్డు. మీరు ఏమన్నా చెప్పదలచుకుంటే బిల్లు కన్సిడరేషన్‌కు వచ్చినప్పుడు చెప్పవచ్చు.

Sri N. Amarnath Reddy:—How can we take up the consideration of the Bill without saying anything by the Minister ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఏ పరిస్థితులలో కూడా ఇంట్రొడక్షను స్టేజిలో బిల్లును స్టాల్ చేసిన సంఘటన ఈ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చరిత్రలో లేదు. అటువంటి కన్వెన్షను లేదు. కన్సిడరేషనుకు మూవ్ చేసేప్పుడు ఆ మంత్రి ముందుగా ఏమన్నా చెప్పగలిగితే చెపుతారు. కానీ ఇంట్రొడక్షను స్టేజిలో బిల్లు స్టాల్ చేయవలసిన అవసరం లేదు. సభ్యుడు ఇక్కడ బిల్లు మూవ్ కాకముందే ఏర్పాటు కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని అంటున్నారు. అందులో తప్పు ఏమీలేదు. లెజిస్లేషన్ ఏ విధంగా చేస్తారో ఆ విధంగానే మలుచుకుంటాము. ముందుగానే ఎక్కడ పోలింగు బూతులు పెట్టాలి, రిజర్వేషన్సు ఎలా పెట్టాలి అనే విషయాలు రెండు మూడు విధాలలో ప్రభుత్వం ఆలోచించుకుని, సోషియో ఎకనమిక్ పద్ధతి ఏమి అని ఆలోచించి తయారుచేసుకోవడంలో తప్పులేదు. ఈ బిల్లు పాస్ అయిన తరువాత ప్రకటిస్తాము. ఈ సభకు అవమానం జరగలేదు. బిల్లు పాస్ అయిన తర్వాత దానికి అనుగుణంగానే అమలు జరుగుతు దిగానీ లెజిస్లేషన్‌కు అనుగుణంగానే అమలుజరుగుతుందిగానీ మరొకవిధంగాకాదు కాబట్టి ప్రివిలేజికి భంగం ఏమీ జరగడం లేదు. కన్సిడరేషన్‌కు మూవ్ చేసేప్పుడు మంత్రి ఎక్స్‌ప్లయిన్ చేస్తారు. ఇందులో తప్పు ఏమీలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— సభ నియమాలలో ఏడు రోజుల గడువు ఇవ్వాలని ఉంది. ఏడురోజుల గడువు సాధారణంగా ఉండవలసి ఉంటుంది. ఇది ప్రజాస్వామ్య ఆలోచనా విధానానికి అనుగుణంగా చేసినటువంటి రూలు. మీరు ఎగ్జంప్షను ఇవ్వవచ్చు ప్రతిదానికీ మీరు ఎగ్జంప్షన్ ఇస్తూపోతే దానికి అర్థము లేకుండా పోతుంది. బిల్లు ప్రాధాన్యతను బట్టి ఇవ్వాలి. రాష్ట్రం మొత్తానికి వర్తించే ప్రాముఖ్యతగల బిల్లు- ఇందులో ఇస్తే ఎలా ? ప్రభుత్వానికి ఇందులో వచ్చేది ఏమిటి ? అన్నిటికి ఎగ్జంప్షను ఇస్తూ- స్పీకరుకు అధికారం ఉంది కనుక ఇచ్చాము అని మీరు ప్రకటించడం బాగాలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— బి. ఏ. సి. సమావేశము జరిగి అర్ధ గంట కూడా కాలేదు. అక్కడ రాఘవరెడ్డిగారు కూడా ఉన్నారు- అన్ని ప్రతిపక్షాల నాయకులు ఉన్నారు. అక్కడ నిర్ణయించినది ఏమంటే- ఈరోజు ఈ బిల్లు ఇంట్రొడ్యూస్ చేయడానికి మూవ్ చేసి 22 వ తేదీన పంచాయితీ బిల్లు, 23 వ తేదీన కర్షక పరిషత్తు బిల్లు రావాలని నిర్ణయించారు. నాయకులు వారి పార్టీ సభ్యులందరు దీనికి కట్టుబడి ఉండేలా చూస్తామని చెప్పారు. ఇక్కడ మళ్లీ ప్రస్తావించడం ఏమిటి ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పిన విషయానికి- మేము అక్కడ ఒప్పుకున్న విషయం నిజమే, తరువాత ఇక్కడ ఏమన్నా ఇర్రెగ్యులర్ విషయం జరుగుతుంటే-పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చెయ్యము అని చెప్పలేదు. బి. ఏ. సి. లో ఒప్పుకున్నాము కాబట్టి ఇర్రెగ్యులర్ బిజినెస్ జరిగినా ఊరుకుంటామా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—స్పీకర్ అధికారం మీద చర్చ అనవసరం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— బి.ఎ.సి. ప్రొసీడింగ్సు గురించి ఇక్కడ చెప్పడం బాగా లేదు. బి ఏ సి. లో 9 వ తేదీ బిలు అందించాలని మేము చెప్పాము. 18 వ తేదీన అందించారు. 18 వ తేదీన పార్టీలకు అందించారు. ఆ విధంగా బి. ఏ. సి. నిర్ణయం మీరు తప్పారు కదా ? ఎప్పుడు చర్చకు తీసుకుంటాము అనే విషయం అక్కడ చర్చించాము తప్ప ఎప్పుడు ప్రవేశపెట్టాలి అన్న విషయం చెప్పలేదు. బి.ఏ.సి. విషయాలు ఇక్కడ చెప్పడం బాగాలేదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— వ్యవసాయ శాఖా మంత్రి బిలు ప్రవేశపెట్టిన సందర్భంలో ఒక విషయం చెప్పాల్సివుంది - ఇంతకుముందు ఒక జి ఓ. ఉంది - జి.ఓ నెం. 160 తేదీ 1 - 4 - 81 ఉంది. అప్పుడు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం జారీ చేసిన జి ఓ. అది. ఈ బిల్లుకు దానికి పెద్ద తేడా ఏమీ ఉన్నట్టులేదు — ఈ జి.ఓ. అమలుచేస్తే సరిపోతుంది ఈ బిల్లు అవసరం లేకుండా అని అభిప్రాయపడుతున్నాను.

Sri R. Rajagopala Reddy :– Now it is only in the introductory stage.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— జి.ఓ. ఎమ్ ఎస్ నంబరు 160 తేదీ 1 - 4 - 81 జారీ అయింది. దానిని అమలు చేస్తే సరిపోతుంది — మంత్రిగారు దానిని తెప్పించుకుని పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :— ఆ జి.ఓ. కూడా తెప్పించి బిల్లు కన్సిడరేషన్ టైములో పరిశీలించవచ్చు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, యీ బిల్లు మీద డిస్కషన్‌కు ఇన్సియేట్ చేసే ముందు ఆ 304 విషయం యేమి అయింది ? ఎప్పుడు వస్తుందో చెప్పాలి. 12-10p.m.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది రేపు వస్తుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, దానికి నేను జవాబు చెప్పవలసి ఉంది. కాని రేపు ఢిల్లీకి మీటింగు అటెండ్ కావడానికి వెళ్లవలసి ఉంది. కనుక దీనిని డే ఆఫ్టర్ టుమోరోకు తీసుకొని రావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఎస్. ఇది డే ఆఫ్టర్ టుమోరో వస్తుంది.

## GOVERNMENT BILL

Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987.

Sri D.K. Samara Simha Reddy:—Sir, A perusal of the amendments that are proposed to be made to the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 are aimed to achieve twin

objectives viz., expeditious disposal of cases that are comingup before the Tribunal as well as before the Special Court and empowering the Special Courts with special powers by constituting with a retired Judge of the Supreme Court or a retired Chief Justice of the High Court or a sitting Judge of High Court or a Senior Member of Indian Administrative Service. There is a saying Justice Delayed is Justice Denied. There is another saying - Justice Hurried is Justice Burried also.

I do not understand the following --

"Provided that in the opinion of the Special Tribunal .. to be presided by the District Judge .. " Whether it is person designate or a District Judge, it is not made clear.

Added to this, please see -

"Provided that if, in the opinion of the Special Tribunal, any case brought before it is Prima Facie frivolous or vexatious, it shall reject the same without any further enquiry;

Provided further that if in the opinion of the Special Tribunal any case brought before it is a fit case to be tried by the Special Court it may for reasons to be recorded by it transfer the case to the Special Court for its decision in the matter."

On page 9, you will find -

(7) Every case brought before the Special Tribunal shall be disposed of finally by the Special Tribunal, as far as possible, within a period of six months from the date of its having been brought before it.

Here I would like to submit that we know the procedural wangles and we come across them. "Every case ..shall be disposed of, as far as possible, within a period of six months..With the rider 'as far as possible' we are giving scope for them to prolong the cases.

We are dealing not with ordinary type of people under this Act. We are dealing with most sophisticated and most criminal litigents who are having considerable influence in the society and also in the power circles. They are mostly the land grabbers. When we deal with such people by giving this type of liver to them, the purpose of amanding the Act, will be defeated. Let the Government once again think over the matter and delete the words "as far as possible". Make it mandatory and substitute it with the words 'shall be' disposed of within six months. When a matter is filed before the Special

Tribunal, it has got the authority to refer it to the Special Court which will be presided over by a retired Judge of the Supreme Court or a retired Chief Justice of a High Court or a sitting Judge of the High Court or a Member of Indian Administrative Service. It is also being empowered with appellete powers. There is no enabling provision here.

It is definitely a laudable amendment.

You cannot take away the rights of a person conferred on him by Art. 226 of the Constitution, by this amendment. This amendment required to be carefully drafted if the Government is really sincere in getting the matters disposed of by this Court quickly.

Thank you Sir.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, యీ బిల్లు చాలా ప్రధానమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్దేశింపబడిన దీనిని నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ఇప్పుడు ఈ బిల్లును సవరించి దానిని అమలుపరచి, యీ నాడు పేరుకొని ఉన్న అన్ని సమస్యలకు, యిబ్బందులను పరిష్కరించగలుగుతామా అనే సందేహాలు ఉన్నప్పటికి తొందరగా యీ ట్రిబ్యునల్స్, స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసి వారికి వుండే పవర్స్ సక్రమంగా ఉపయోగించుకొనే యేర్పాటు చేసి దానిని అమలు చేస్తే బాగుంటుంది. ఈనాడు సమాజంలో వాస్తవంగా జరుగుతున్న పరిస్థితులను బట్టి యీ ల్యాండ్ గ్రేబర్సును అరికట్టలేని బిల్లు లేకపోవడం కొంత కారణం కావచ్చును. అసలు ఉద్దేశ్యం లేనివారు అధికారంలో ఉన్నారు; మంత్రులు కాదు; క్రింద ఉన్న పోలీస్ ఆఫీసర్స్, వరకు మరియు మున్సిపాలిటీలలో, కార్పొరేషన్‌లో వున్న అధికారులు, పోలీసు డిపార్టుమెంటులో వున్న పోలీసు సబ్ యిన్స్‌పెక్టర్, డి.ఎస్.పి. లు యితరత్రా ఉన్న అధికారులు, పైన వుండే అధికారులు అనేకమంది సహాయంతోనే, సంఘ వ్యతిరేక శక్తులు గవర్నమెంటు భూములు, ప్రయివేటు భూములు, మత సంస్థ భూములు దురాక్రమణ చేసి యిళ్లు వేసుకొని నివశిస్తున్నారు. కోర్టులు స్టే యిస్తున్నారు. అ స్టే వెకేట్ అయిన తర్వాత ప్రభుత్వంలో వున్న బాధ్యత కలవారి సపోర్టుతోనే వారు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను దురాక్రమణ చేస్తున్నారు. ఈవాళ ఈ బిల్లు ఇక్కడ ప్రవేశపెట్టినప్పుడు దాని ప్రకారంగా కోర్టులు ఏర్పాటు 12-20 p.m. చేసి ఆ కోర్టులు తీర్పులు యిచ్చినప్పుడు తీర్మానాలు యిచ్చినప్పుడు దాని మీద సుప్రీంకోర్టుకు అప్పీలు పోవచ్చును. యిచ్చినటువంటి తీర్మానాలు, జడ్జిమెంట్సు అమలు పరచడం అనేది అధికారులు మీద ఆధారపడి ఉంటుంది. వారు అమలు చేయకుండా ఉంటే అటువంటి వారికి ప్రభుత్వము సహాయ పడుతుందా? శిక్షపడి రుజువు అయినప్పుడు అధికారులు ప్రమేయం ఉందని రుజువు అయినప్పుడు వారికి కూడా శిక్ష పడేటట్టు చట్టములో సవరణ పొందుపరచవలసిన బాధ్యత

రాష్ట్రప్రభుత్వము పైన ఉందని నేను మనవి చేస్తున్నాను. అటువంటి సహాయ పడే అధికారులకు కూడా దీనిని ఇంప్లిమెంటు చేస్తే దురాక్రమణ లేకుండా పోతుందని మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారు తమ భూము లను అమ్ముకుని పట్టణాలలో ఆ డబ్బు పెట్టి కొన్ని గజాలు కొనుక్కుంటే దౌర్జన్యపరులు అహింసాపద్ధతులలో ఆ భూములను దౌర్జన్యముగా ఆక్రమించు కుంటున్నారు. కొనుక్కున్న వారు కొన్ని సంవత్సరాలు తరువాత వచ్చి చూస్తే వారి స్థలము దౌర్జన్యకారులు ఆక్రమించుకుని ఉంటున్నారు. కాబట్టి కోర్టును ఏర్పాటు చేయడమే కాకుండా అధికారులను కూడా ఇందులో చేర్చాలి. అందులో ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంటు, మునిసిపల్ కార్పొరేషను అధికారులను దృష్టిలో పెట్టుకుని వారి మీద కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని సవరించి, ఆవిధంగా సవరించుతామని ప్రభుత్వము హామీ యిస్తూ, ఆ పద్ధతిలో ప్రభుత్వము నిర్ణయము చేయాలని దీనికి అవసరమైన సవరణ చేయాలని. అప్పుడు ఈ చట్టాన్ని సక్రమంగా నిర్వర్తించగలుగుతామని మనవి చేస్తూ ఈ బిల్లును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రామకృష్ణరావు :—అధ్యక్షా, వాస్తవంగా ఈ బిల్లు హర్షించ దగినదే. జరుగుతున్న ఆక్రమణలను ఆపు చేసే ఉద్దేశ్యము తీసుకువస్తున్న ఈ సవరణ చట్టాన్ని ఆమోదిస్తున్నాను. కాని బిల్లు చేసేటప్పుడు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. దానికి అవసరమైన సవరణ ద్వారా ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను ఈ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. స్పెషల్ కోర్టు, స్పెషల్ ట్రిబ్యునల్స విషయంలో రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి ఆర్ రిటైర్డ్ చీఫ్ జస్టిస్‌ను ఎపాయింట్ చేయాలని అన్నారు. అట్లా అయితే ఆ జడ్జి మీద వత్తుడులు తీసుకుని రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వర్కింగు జడ్జినే పెడితే బాగుంటుంది. లేకపోతే మీరు ఈ చట్టాన్ని ఏ సదుద్దేశ్యంతో అయితే ప్రవేశపెడుతున్నారో ఆ సదుద్దేశ్యం లేకుండా పోతుందని, లోపభూయిష్టంగా తయారు అయ్యే అవకాశం ఉంటుందని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ చట్టములో చిన్న వారికి హట్ డ్వెల్లర్స ఏ విధమైన రక్షణ కల్పించేందుకు ప్రొవిజను లేదు. 40, 50 గజాలు పెట్టుకుని చట్టానికి వర్తించినట్లయితే వారికి ప్రమాదము లేకుండా పోతుంది కాబట్టి దాని కోసము జాగ్రత్త తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అందుకు తగిన ప్రొవిజను యిందులో పొందుపరుస్తారని ఆశించుతున్నాను. స్పెషల్ కోర్టు కాగ్నిజెన్సు తీసుకోవడానికి—ప్రభుత్వము నిర్ణయించి ఈ టౌనులో ఇన్ని గజాలు, ఇంత దూరము వరకు, ఇన్ని కిలోమీటర్లు దూరము అని కాకుండా ప్రభుత్వము నిర్ణయం చేసే విధంగా పెట్టుకుంటే తరువాత ఎప్లికేషను వచ్చినప్పుడు ఆ విధంగా నిర్ణయించుకుంటే బాగుంటుంది. చిన్న టౌనులో 100 చదరపు గజాలు కాగ్నిజెన్సులోకి తీసుకుంటే పెద్ద టౌన్సులో విలువను బట్టి నిర్ణయించే విధానం ప్రవేశపెడితే పేదవారికి ప్రమాదం ఉండదు. అటువంటి నిర్ణయం ప్రవేశపెట్టక

పోతే పేదవారికి నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉంటుంది. వారికి రక్షణ కల్పించే విధంగా ఈ చట్టాన్ని ఉపయోగించవలసిందిగా కోరుతూ నేను హృదయపూర్వకంగా ఈ చట్టాన్ని ఆమోదిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కారవాన్) :—అధ్యక్షా, నిజంగా ఈనాడు ఈ బిల్లును తెలుగు దేశం ప్రభుత్వం తీసుకుని రావడం పట్ల నేను వ్యక్తిగతంగా కాకుండా నా పార్టీ తరఫున వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 1982 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణ నిషేధించే చట్టాన్ని తేవాలనుకున్నా యిప్పటికైనా యీ తెలుగుదేశం ప్రభుత్వం భూబకాసురుల చేత సామాన్య ప్రజానీకం పీడింపబడే పరిస్థితులలో ఈ సాహసోపేతమైన సవరణ చట్టాన్ని సుప్రీంకోర్టు జడ్జి శ్రీ చంద్రచూడ్ చేసిన సూచన విధంగా ఈ సవరణ బిల్లు తీసుకుని వస్తున్నందులకు నేను అభినందిస్తున్నాను. కుల, మత, జాతి, వర్గ భేదాభిప్రాయాలు లేకుండా హిందూ దేవాలయాల ఆస్తులు, ముస్లింల వక్ఫ్‌బోర్డుల ఆస్తుల స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, సామాన్య ప్రజల యొక్క స్థలాలు భూబకాసురులు ఆక్రమించుకుని స్వైర విహారం చేస్తూ ఉంటే ప్రభుత్వము కిమ్మనకుండా చూస్తూ ఊరకుంటున్నది. సామాన్య ప్రజలకు రక్షణ కల్పించకుండా భూబకాసురులు వారి స్థలాలు కాజేస్తుంటే ప్రభుత్వము కిమ్మనకుండా ఊరకున్నది. కాబట్టి ఈ చట్టము వలన వారికి రక్షణ కలుగుతుందని వారికి రక్షణ కల్పించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సామాన్య ప్రజానీకానికి అన్యాయం జరుగుతూ ఉంటే భూఆక్రమణదారులు విశృంఖలంగా స్వైర విహారం చేస్తూ ఉంటే పైగా పోలీసు డిపార్టుమెంటు వారికి చేయూత నిస్తున్నది. దేవాలయ స్థలాలు, వక్ఫ్ బోర్డు స్థలాలు, ఆఖరికి స్మశానవాటికలు కూడా భూబకాసురులు ఆక్రమించుకునే పరిస్థితులు ఈ నాడు ఉన్నాయి. దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో తెలుసుకోవలసిన పరిస్థితులు ఉన్నాయి. ఇందుకు ముఖ్యంగా వారికి తోడ్పడే అధికారుల విషయంలో ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంటులో కానిస్టేబుల్ నుంచి పై లెవలు ఏ.సి.బి. వరకు భూఆక్రమణదారులతో కుమ్మక్కై అదే విధంగా మునిసిపల్ కార్పొరేషను అధికారులు, టౌను ప్లానింగు అధికారులు కూడా వీరితో కుమ్మక్కై ఈ భూబకాసురులకు చేయూతనిస్తున్నారు. ఇదే విధంగా హైదరాబాదు పట్టణములో గత 10, 15 సంవత్సరాలుగా సాగుతున్నప్పుడు అప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెసు పార్టి ఈ పరిస్థితిని తెలుసుకున్నప్పుడు భూఆక్రమణ నిషేధించే చట్టాన్ని తీసుకుని రావడానికి ప్రయత్నిస్తే ఆ బిల్లుకు రాష్ట్రపతి అనుమతి లేకుండా పోయింది. ఈ నాడు కొత్త సవరణను ఈ తెలుగుదేశం ప్రభుత్వము తీసుకుని వస్తున్నప్పుడు దీని ద్వారా భూభకాసురులను అడ్డుకునేందుకు హిందూ దేవాలయాల స్థలాలను, ముస్లిం వక్ఫ్‌బోర్డు స్థలాలను, ప్రభుత్వ స్థలాలను వీరి నుంచి ఈ తెలుగుదేశం ప్రభుత్వం కాపాడుకోగలుగుతుందా అని అడుగుతున్నాను. చట్టాలు చేయవచ్చు. కాని చట్టాలను కాపాడవలసిన వారే భక్షకులుగా తయారవుతోంటే ఏ రకంగా

12-30 p.m.

కాపాడతారు ? ఒక ఉదాహరణ చెపుతున్నా. నా నియోజకవర్గంలోని గోలకొండ ప్రాంతంలోని భూముల విషయమై పదే పదే ముఖ్యమంత్రిగారికి, హోం మంత్రిగారికి, ప్రధాన మంత్రిగారికి తెలియజేస్తున్నా ప్రయోజనం లేకుండా ఉంది. గోలకొండ జిల్లా వద్దగల రేషన్ బాగ్‌లో చారిత్రాత్మకమైన కట్టడాలు ఉన్నాయి. అక్కడ 25 ఎకరాల భూమి ఉంది. బాధ్యత కలిగిన పౌరులు, ఎన్ని రిపోర్టు యిచ్చిన అక్కడ భూ ఆక్రమణదారులు అక్కడ సమాధులను నేలమట్టంచేసి భూములను అమ్ముకొంటుంటే, అక్కడ ఉన్నదు హరిజన యువకులు చనిపోతే, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఈ నాటికి ఆ భూమిని రక్షించే పాపానపోలేదు. ఆసిఫ్‌నగర్ డివిజన్ ఎ.సి.పి. రమణారెడ్డి గారు జోక్యం కల్పించుకొని భూఆక్రమణదారులకు రక్షణ కల్పిస్తోంటే టౌన్ ప్లానింగ్ వారుగానీ, రెవెన్యూ మంత్రిగారుగానీ, హోం మంత్రిగారు గానీ మా బాధలు వినే పరిస్థితిలో లేరు. అక్కడే కాదు, మొగల్ కాలాలో 1980 లో హుడా వారు ఎక్వయిర్ చేసిన 99 ఎకరాల భూమిని భూఆక్రమణ దారులు ఆక్రమించుకొని ఇళ్లు కట్టించుకొంటుంటే పోలీసువారు పట్టించుకోవడం లేదు—పోలీసు వారే స్వయంగా నిలబడి కట్టిస్తున్నారు. అక్రమ కట్టడాలను కూలగొట్టడానికి కార్పొరేషన్ ఉద్యోగులు వస్తే వారిని కొట్టి పంపించడం జరుగుతోంది. ఈ రకంగా నా నియోజకవర్గంలో ఏ.సి.పి. రమణారెడ్డి నాయకత్వంలో భూ ఆక్రమణదారులు ప్రతి గజం భూమిని ఆక్రమించుకొని డబ్బులు పంచుకొంటున్నారు, జల్సాలు చేసుకొంటున్నారు. ఈ విషయమై పదేపదే ముఖ్యమంత్రిగారికి, హోం మినిస్టరు గారికి మెమొరెండంలు యిచ్చినా అలాంటి అవినీతిపరుడైన అధికారిపై ఏ చర్యా తీసుకోలేదు. చివరికి పోలీసు స్టేషన్ ఎదురుగా వున్న స్థలాన్ని ఆక్రమించుకొన్నా చర్య తీసుకోలేదు. అంతేకాదు, విజయనగర్ కాలనీలోని హౌజింగ్ బోర్డు భూమిని ఏ.సి.పి. నాయకత్వం క్రింద భూఆక్రమణదారులు ఆక్రమించుకొన్నా దానిని అరికట్టలేదు. ఏ. సి. పి. రమణారెడ్డి బేనామీ పేర్లతో భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోంది, భూములను పంచుకోవడం జరుగుతోంది. ఉద్యోగం చేసుకొని పొట్టపోసుకొనే ఉద్యోగుల భూములను కూడా ఆక్రమించుకోవడం జరుగుతోంది, ఉదాహరణకు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌కు చెందిన ఇంజనీర్లు హౌజింగ్ సొసైటీ పేర 17 ఎకరాల భూమిని కొనుక్కొని సీలింగ్ పర్మిషన్ తీసుకొని, లేఅవుట్ మంజూరు చేయించుకొంటే అందులో 8 ఎకరాల భూమిని ఏ సి. పి. రమణారెడ్డి భూ ఆక్రమణదారులకు అప్పగించి ఎంప్లాయీస్‌కు 9 ఎకరాలు మాత్రమే ఇవ్వడం జరిగింది. భూ ఆక్రమణ దారులకు ఇచ్చిన భూమిలో ఆయన ప్లాట్లు పంచుకోవడం జరిగింది. ఒక ఏ. సి. పి. ఈ రకంగా చేస్తోంటే ముఖ్యమంత్రికి, హోం మంత్రికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. నన్ను హత్య చేయడానికి భూఆక్రమణదారులు ప్రయత్నిస్తున్నారని పదేపదే ముఖ్యమంత్రికి, హోం మంత్రికి చెప్పినా

ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇది ఎక్కడి న్యాయం? నేను ఎం. ఎల్. ఏ. గా వుండి ఒక చిన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పట్టించుకోక చట్టాలను చేస్తే మేము చట్టాలను చేసామని చెప్పుకోవడానికేనా అని అడుగుతున్నాను. గత 35 సంవత్సరాలుగా నా నియోజకవర్గం అంధకారంలో ఉంది, వీధి దీపాలు వెలుగవు, రోడ్లు సరిగా లేవు, అక్కడ అనేక సమస్యలు ఉన్నాయి. మహేంద్రనాథ్ గారికి తెలుసు, అక్కడ ఒక ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలం - అన్నపూర్ణ దేవాలయ స్థలం - మొత్తం 5 వేల గజాల భూమిని సేకరించి సంవత్సరం క్రితం ఇచ్చినప్పటికీ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఈనాటికీ సబ్-స్టేషన్ నిర్మాణానికి అక్కడ పని ప్రారంభించలేదు; శంఖుస్థాపన జరగలేదు. ఎందుకంటే ఆ భూమిని ఖబ్జా చేసుకొనడానికి భూ ఆక్రమణదారులు ప్రయత్నిస్తున్నారు. అక్కడ రజకులు ఉన్నారు, వారికీ ఈ భూమికి సంబంధం లేదు. వారికి దోభీఘాట్ ఉంది. ఇప్పుడు ఏ. సి పి. రమణారెడ్డి ప్రోద్బలంతో భూ ఆక్రమణధారులు ఆ భూమిని ఖబ్జా చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ స్థలంలో ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్‌ను ఇంతవరకూ ఎందుకు ఏర్పాటుచేయలేక పోతున్నారని అడుగుతున్నాను. అంతేకాదు, హౌజింగ్ బోర్డు ల్యాండ్‌ను ఆక్రమించుకోవడం జరిగింది. భూ ఆక్రమణ దారులు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. అందుకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పోలీసు డిపార్టుమెంటువారే కారకులని మీదృష్టికి తెస్తున్నాను ఇక మునిసిపల్ కార్పొరేషన్ విషయం చూస్తే కార్పొరేషన్‌లో అవినీతి పెరిగిపోయింది. అందులో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఉంది. ఎక్కడ పడితే అక్కడ స్థలాలను ఆక్రమించుకొని ఇండ్లు కడుతున్నా, ఆఖరుకు రోడ్ల మీద సైతం ఇండ్లు కడుతున్నా, గుళ్లలో, మజీదుల స్థలాలలో ఇళ్లు కడుతున్నా అడిగే నాథుడు లేడు. ఇంత అధ్వాన్నమైన పరిస్థితికి దిగజారిపోయింది. ఈ రకమైన పరిస్థితి చూస్తోంటే అసలు హైదరాబాదు నగరంలో పోలీసు డిపార్టుమెంటు ఉందా, మునిసిపల్ కార్పొరేషన్ ఉందా అన్న అనుమానం కలుగుతోంది. రేషన్ బాగ్, గోలకొండ మొదలైన ప్రాంతాలు ప్రొటెక్టెడ్ ప్రాంతాలు వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అక్కడ కట్టడాలు కడుతున్నారని నేను ఫిర్యాదు చేసాను. ఉత్తరం వ్రాసి రెండు నెలలు అయినా ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఇళ్ల నిర్మాణాన్ని ఈ రోజుకు కూడా ఆపలేని పరిస్థితికి ప్రభుత్వం దిగజారింది.

(శ్రీమతి వై. సీతాదేవిగారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—మేడమ్ చైర్మన్, బిల్లులోని ప్రొవిజన్స్ గురించి మాట్లాడాలేగాని సికిందరాబాదు నుంచి తెనదాకా మాట్లాడితే ఎట్లా ?

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—పెద్దలు రెవెన్యూ మంత్రిగారి ఎడ భక్తి శ్రద్ధలతో చెప్పదలచుకొన్నాను. గత సెషన్‌లో వారి సమక్షంలోనే శ్మశానం భూములను సైతం అమ్ముకొంటున్నారని చెపితే ఇంతవరకూ ఏ చర్యా తీసుకొన్నపాపాన

పోలేదు. అప్పుడు 10 ఎకరాలు ఖబ్జా చేసుకొంటే ఇప్పుడు 20 ఎకరాలు ఖబ్జా చేసుకొన్నారు. అక్కడ బొందల గడ్డ అనేదే లేకుండా పోతోంది, అందువల్ల కేవలం బిల్లు తెస్తే చాలదు, అది కార్యరూపం దాల్చాలి. అట్లా చేయాలంటే ఉద్యోగులు నిజాయితీగా వ్యవహరించడానికి ప్రభుత్వం చర్యతీసుకొంటుందా అని అడుగుతున్నాను. కార్పొరేషన్ వారిని అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని అడిగితే మా దగ్గర పోలీసు బలగం లేదంటారు. ఈ మధ్యన టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసారు, కాని వారికి తగిన సిబ్బంది లేదు, తగిన బలగం లేకుండా వారు పని చేయలేరు. స్థానిక పోలీసులుగానీ, రెవెన్యూ శాఖ వారుగానీ వారితో సహకరించడం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటులోని క్రింది స్థాయి సిబ్బంది ఫలానా చోట ప్రభుత్వ భూములు ఉన్నాయని భూ ఆక్రమణదారులతో చెపితే వారు ఆక్రమించుకొంటున్నారు. దీనిని ఎందుకు అరికట్టడం లేదు? సామాన్య ప్రజలు పుస్తెలు, మెట్టెలు అమ్ముకొని 50 గజాల భూమిని కొనుక్కొంటే దానిని కూడా ఆక్రమించుకొంటున్నారు. అక్రమ ఆక్రమణలను అరికట్టడానికి సివిల్ కోర్టు, క్రిమినల్ కోర్టు పోలీసు డిపార్టుమెంట్, రెవెన్యూ డిపార్టుమెంట్, కార్పొరేషన్ వారు ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులుగా మేము చెప్పినా పట్టించుకొనే నాథుడులేడు. అప్పటి ప్రభుత్వం భూ ఆక్రమణలను అరికట్టడానికి 1982 లో చట్టం తెచ్చింది, ఇప్పుడు దానికి ప్రభుత్వం సవరణ తెచ్చింది. చంద్రమౌళి గారు సలహా ఇచ్చారు. ఇప్పటికైనా కోర్టుల ద్వారా అక్రమ ఆక్రమణవల్ల భూములు కోల్పోయిన సామాన్య ప్రజలకు న్యాయం కల్పించాలి. అందువల్ల స్పెషల్ కోర్టులు పెట్టాలనే సలహా మంచిదే. అట్లాగే ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడంకూడా మంచిదే కాని సామాన్య ప్రజలకు కోర్టులకు వెళ్లే అవకాశం లేదు, కాబట్టి వారి తరఫున కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడానికి అవకాశం కల్పించి వారికి న్యాయ సహాయం అందజేయాలనీ, వారికి న్యాయం జరిగేటట్టు చూడాలనీ కోరుతున్నాను.

12-40 p. m. శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు):—అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ ఎమెండుమెండు ఏక్టును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈనాడు ప్రతి పట్టణంలోను అనేక చోట్ల భూ బకాసురులు భూములను ఆక్రమణ చేసుకుని వారు సొమ్ము చేసుకోవడం ధనవంతులు ఇంకా ధనవంతులుగా మారిపోవడం జరుగుతోంది. సాంఘిక న్యాయం అనేది సామాన్య మానవుడికి అందకుండా చేస్తున్నారు. అలాంటి పరిస్థితులలో భూ ఆక్రమణలను అరికట్టాలని చెబుతున్న ధోరణిలో తెలుగు దేశం ప్రభుత్వం ఇలాంటి ఎమెండమెంటును తీసుకు వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది ముఖ్యంగా సామాన్య మానవుడు కొనుక్కున్న భూములను పెద్దపెద్ద పట్టణాలలో కొంత మంది ఆక్రమించుకుని సామాన్యులు లిటిగేషనులోకి వెళ్ళలేక వారికి న్యాయం జరగక అటువంటి వారు ఆ భూములను వదులుకోవలసిన పరిస్థితులు ఏర్పడినాయి. ఇప్పుడు అలాంటి వారికి రక్షించడానికి మత సంబంధమైన భూములను ఆక్రమణ జరగకుండా

రక్షించడానికి ఈ చట్టం తీసుకురావడంవల్ల చాల మేలు జరుగుతుంది. ఇదివరకు సివిలు, క్రిమినలు పక్షులు రెండు సెపరేటుగా ఉండడంవల్ల ప్రొసీజరులలో లేటు కావడం వల్ల భూ ఆక్రమణలను అరికట్టలేక పోతున్నాము. అలాంటిది ఇప్పుడు సివిలు క్రిమినలు పక్షులకు ఈ బిల్లులో చాలా పగడ్బందీగా స్పెషల్ కోర్టుస పెడుతూ ఎమెండుమెంటు తీసుకువచ్చి పెట్టారు. దీనివల్ల భూ ఆక్రమణ దారులను పట్టుకుని శిక్షించడానికి అవకాశం ఉంటుంది. ఈ స్పెషల్ కోర్టుస వల్ల, అధికారులు తూ.చ. తప్పకుండా దీనిని అమలు చేస్తే భూ ఆక్రమణను అరికట్టడానికి దీనివల్ల బాగా వీలుంటుందని తెలియజేస్తూ దీనిని పెట్టినందుకు రెవెన్యూ మంత్రిగారిని అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి:—రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఆంధ్ర ప్రదేశ్ ల్యాండు గ్రాబింగు ప్రొహిబిషన్ ఎమెండుమెంటు బిల్లు 1987 వకు వారిని అభినందిస్తూ బిల్లును సమర్థిస్తున్నాను. ఇది పేద ప్రజలకు చాల ఉపయోగకరమైనది అని అనుకుంటున్నాను. ఎందుకంటే మనందరికి తెలుసు. హైదరాబాదు సిటిలో గాని, పెద్ద పెద్ద పట్టణాలలో గాని కొంత మంది రౌడి మూకాలు దౌర్జన్యంగా భూములను ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులను కూడగట్టుకుని ప్లాట్లు వేసి అమ్మడం ఆ విధంగా ధనార్జన చేస్తూ ఉండడం తెలుసు. వారిని ఎవరైనా ఎదిరించినట్టయితే హింసించడం జరుగుతున్నది. ఈ విధంగా అనేక చోట్ల ప్రభుత్వ భూములు, ఎండోమెంట్సు భూములు వాక్ఫ్ భూములు ఇతర ప్రయివేటు వ్యక్తుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పరిస్థితులలో దానిని అరికట్టడానికి ఒక చట్టము చేయకపోతే అనేక ఇబ్బందులు ఉంటాయి, చట్టము చేయాలి అని చంద్రచూడు గారు ఆ విషయాలను తెలియపర్చడం మంచిది అయింది. అది అదునుగా తీసుకుని మన ప్రభుత్వం ఇలాంటి చట్టాన్ని ఏర్పాటు చేసినందుకు మన ప్రభుత్వాన్ని ప్రశంశించవలసిన అవసరం ఉంది. దీనిలో నిరోధించడం ఒక ఏస్పెక్టు రెండనది ఏ విధంగా పేదలకు సహాయపడాలి అనేది కూడా చూడవలసిన అవసరం ఒకటి ఉంది. ప్రభుత్వ భూములు ధనికుల గుండాల చేతుల్లో ఉండడమే కాకుండా వాటి నుంచి వారిని తొలగించి ఆ భూములను పేద ప్రజలకు ఇల్ల స్థలాలకు గాని వారికి సంబంధించి ఏమైనా ఇన్‌స్టిట్యూషన్సుకి గాని ఏర్పాటు చేసే దానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా దీనివల్ల ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేసే దానికి అవకాశం ఉంటుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇది వరకు ఎన్నో రకాలుగా లిటిగేషనులో జాప్యము అవుతూ ఉండేది. సివిలు కేసులు క్రిమినలు కేసులుగా రెండు రకాలుగా ఉండడంవల్ల, సంవత్సరాల తరబడి పెండింగు ఉన్న పరిస్థితులు మీకు తెలుసు. ఇప్పుడు స్పెషల్ కోర్టుస ఏర్పాటు చేయడం వల్ల సివిల్ క్రిమినల్ కేసులు రెండూ ఒకే చోట చేయడం ఏర్పాటు చేశారు. ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నటువంటి న్యాయ మూర్తులను దానికి ఏర్పాటు చేయడం జరిగింది. వారు నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించే దానికి కూడా ఏర్పాటు చేయడం

జరిగింది. ఇది చాల సంతోషకరమైన విషయం, దీనిని కట్టుదిట్టముగా చేయాలి అంటే అధికారులు పైన ఆధారపడి ఉంది. పోలీసు అధికారులు కూడా సరి అయిన విధంగా దీనిని అర్థముచేసుకుని ప్రభుత్వ ఉద్దేశానికి అనుగుణంగా సహాయం చేసి అక్రమ ఆక్రమణలను నిరోధించి పేద ప్రజలకు సహాయం చేసేందుకు ప్రభుత్వ అధికారులు కూడా కృషి చేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తూ నేను విరమిస్తున్నాను.

شری محمد امان اللہ خان :- مسٹر اوسکار صاحب نے مجھ سے کہا ہے کہ آپ شکریہ ادا کریں کیونکہ میڈیم اسپیکر اردو میں کہے ہیں اسلئے میں شکریہ ادا کرتا ہوں ۔ میڈیم اسپیکر چونکہ میں تلگو میں تقریر کرنے والا تھا لیکن جب آپ اردو میں کہے ہیں تو میں مجبور ہو گیا ہوں کہ اردو میں کہوں ۔ لینڈ گرابر ایکٹ کا جو بل پیش کیا گیا ہے اس بل کا مطلب آج تک کوئی وضاحت نہیں کی کہ لینڈ گرابر کون ہوتا ہے ۔ اس جرم کیلئے آئی ۔ پی ۔ سی کے کئی قوانین موجود ہیں ۔ ٹھیک ہے ۔ یہ بل لینڈ گرابر بل میں کچھ ترمیم کیلئے لایا گیا ہے ۔ لیکن اصل بل ۱۹۸۲ع میں لایا گیا تھا ۔ ہم اس وقت خوش ہو گئے تھے کہ اس بل سے غریب عوام کو فائدہ ہوجائیگا ۔ غریب عوام اس سے فائدہ اٹھائینگے ۔ اس وقت یہ بل لانے کا منشاء ھی یہی تھا ۔ لیکن گذشتہ ۱۰ سال سے ۱۹۸۲ع تک دیکھا جائے تو معلوم ہوا کہ اس میں صرف سرمایا دار لوگوں کو ھی فائدہ پہنچ رہا ہے ۔ اور جو لوگ پولیٹیکل پاور رکھتے ہیں وھی لوگوں کو فائدہ پہنچ رہا ہے ۔ اگر اعتراض نہ ہوں تو میں نام لینے پر مجبور ہوں آپ کو معلوم ہوگا کہ آندھرا پردیش میں سب سے بڑا اگر کوئی لینڈ گرابر ہے تو وہ حکمران ہے ناچارام اور سہیشورم کی زمین کے تعلق سے اخبارات میں آیا ۔

مسٹر چیرمن :- امان اللہ خان صاحب آپ اس بل میں جو ہے اس پر ھی بات کریں ۔

You have to explain us what the definition here is. Now what is the necessity to bring about this Bill.

اس بل کا مقصد ھی یہی ہونا چاہئے کہ غریب لوگوں کو فائدہ ہو ۔ گورنمنٹ نے سیلنگ کے ذریعہ جو فاضل زمین ہوتی ہے اسکو لیکر غریب لوگوں میں تقسیم کی جائے ۔ لیکن یہ تمام چیزیں صرف کاغذات پر ھی رھتی ہیں ۔ اس سے غریب لوگوں کو کوئی فائدہ نہیں ہو رہا ہے ۔ جو بھی اقتداری پاور رکھتے ہیں وھی لوگ اسکو استعمال کرتے ہیں ۔ غریب لوگوں کو گھر بنانے کیلئے کوئی زمین نہیں ہیں ۔ مکانات بنانے کا انہیں دستوری حق حاصل ہے کیونکہ یہ بھی لوگ شہریت رکھتے ہیں ۔ جو لوگ رکشا چلاتے ہیں اور غریب کسان لوگ ہیں وہ لوگ

صرف ۸۰ گز زمین پر مکانات بناتے ھیں لیکن گورنمنٹ اس علاقه کو سلم علاقه ڈکلیر نہیں کر رھی ھے ۔ یه سراسر نا انصافی ھو رھی ھے۔ جو لوگ پولیٹیکل پاور رکھتے ھیں وھی لوگ یه زمینات فروخت کر رھے ھیں۔ اس بل کو لانے کا منشأ و مقصد ھی یه ھونا چاھئے که اس سے غریب لوگوں کو فائدہ ھو۔ لیکن ایسا نہیں ھو رھا ھے۔ جس علاقوں میں غریب لوگ مکانات بنالیتے ھیں ان لوگوں کو پٹه دینا چاھئے اور جو لوگ ان غریب لوگوں کی زمنات فروخت کر رھے ھیں ان کے خلاف قانونی کارروائی کرنا چاھئے۔ پولیس عہدیداروں کو کوئی اختیارات نہیں دینا چاھئے۔ غریب عوام کے گھروں کو توڑا نہیں جانا چاھئے اور کسی قسم کا نقصان نہیں پہونچایا جانا چاھئے۔ یه جو قانون ھے اس سے غریب عوام کو کوئی فائدہ نہیں ھو رھا ھے۔ عوام کے ذھنوں میں یه چیز آرھی ھے که شہر حیدرآباد میں جو لینڈ گرابر ھے وہ پولیٹیکل پاور رکھنے والے ھیں۔ اگر سنٹرل گورنمنٹ کی جانب سے تحقیقاتی کمیٹی بٹھائی جائے تو معلوم ھوگا۔ میرے کہنے کا اصل مقصد یه ھے که غریب عوام جو چھوٹے چھوٹے مکانات سلم علاقوں میں بنالیئے ھیں ان لوگوں کو کسی قسم کا نقصان نه ھوں اور ان لوگوں کو رجسٹریشن کرلینے کی اجازت دے دی جائے۔

You are giving more Powers to the Mandal Presidents. Since you are amending this Bill, please see that the poor people are not affected in any way — even if they have constructed their houses without permission, it should be regulated.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, యీ ఆంధ్రప్రదేశ్ లాండ్ గ్రాబింగ్ 12-50 p m.
ప్రొహిబిషన్ ఎమెండ్‌మెంటు బిల్లు, 1987 మీద నేను మాట్లాడవలసి వచ్చినపుడు వీటికి ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలను బలపరుస్తూనే కొన్ని వాస్తవ విషయాలు చెప్పడానికి అనుమతి యివ్వాలని కోరుతున్నాను. 1982 సంవత్సరంలోనే యీ చట్టం రావడానికి, యిది పుట్టడానికి ముందు దీనికి పెద్ద చరిత్ర ఉంది. అపుడు భూ ఆక్రమణదారులమీద పెద్ద అలజడి జరిగింది. అందులో ఒక పెద్ద భూ ఆక్రమణదారు కూడా చనిపోయాడు. ఆయన పేరు మాత్రం యిక్కడ నేను బయటపెట్టను. చచ్చిపోతూ ఆయన చెప్పింది ఏమిటంటే యీ భూ ఆక్రమణల విషయంలో మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా ఉండి ఎన్నో భూములను ఆక్రమించుకొని స్వాహా చేయడం జరిగిందన్నారు. అటువంటి పరిస్థితులలో నన్ను ఒక్కడినే ఎందుకు పట్టుకున్నారు. అని అన్నారు. దీనిమీద ఇప్పటిదాకా సాంప్రదాయం ఏమిటంటే ఏదైనా లోపాలు జరిగినపుడు దానిమీద కమీషనులు వేయడం, వాటిగడువు తీరిపోవడం, అవి పాతపడడం జరుగుతూ ఉంది దాని ఉద్రిక్తత తగ్గిన తరువాత అవి మూలపడడం జరుగుతున్నది. ఇపుడు నేను చెప్పబోయేది ఏమంటే 1982 సంవత్సరం కంటే ముందు కూడా యీ భూ ఆక్రమణలను అరికట్టడానికి

ల్యాండు రెవెన్యూ యాక్టు, యాంటీ పీనల్ కోడ్ వంటివన్నీ ఉన్నా కూడా శిక్షింపబడవలసినవారు తప్పించుకున్నారు. ప్రభుత్వం వారిని శిక్షించడానికి ఎందుకు ప్రయత్నించలేదు. 1982 సంవత్సరంలో అనగా 5 సంవత్సరాల క్రితము చేసిన చట్టానికి యిపుడు యీ ట్రిబ్యునల్ ఏర్పాటుకొరకు 1987 లో యీ ఎమెండుమెంటు తీసుకువచ్చారు. అందువల్ల అసలు యీ ప్రభుత్వం యీ చట్టాన్ని అమలు చేసే ఉద్దేశ్యంతో ఉంచా? చట్టప్రకారం ఎన్ని కేసులు 1982 తరువాత పట్టుకున్నారు. ఎన్ని కేసులలో శిక్షలు వేయించారు? అంతే కాకుండా 1972 సంవత్సరంలో ల్యాండు సీలింగు యాక్టు తీసుకువచ్చారు. దానికి భిన్నంగా హైదరాబాదు పరిసరాలలో ఉన్న ల్యాండ్సును మినహాయింపు లేకుండా వందల ఎకరాల భూములను భూస్వాములు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి స్వాహాచేసుకుని వాటిని అమ్మివేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇపుడు అక్రమంగా బిల్డింగులు కట్టుకోవడానికి పర్మిషన్స్ యిచ్చారు. కాని ఇళ్ళులేని పేదవారు మాత్రం ఎక్కడైనా కొంత భూమిలో ఇళ్ళు వేసుకుంటే వారిని యీ పోలీసువారు. రెవెన్యూ డిపార్టుమెంటువారు కూడా తన్ని తరిమేస్తున్నారు. ఈ విషయంలో కంప్లెయింట్స్ యిచ్చినా కంప్లయిట్స్ చేసినవారిమీద యాక్షన్ తీసుకుంటున్నారు. నేను స్వయంగా చంపాపేట, ఉప్పల్ ఏరియాలలోని వారి విషయంలో వారిమీద కోర్టులలో కేసులలో కేసులు పెట్టి వారిని బాధలు పెడుతూఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. వారిని రక్షించడానికి చట్టాలు లేకనా? కాని యీ చట్టాలు అన్నీ కూడా సామాన్యులను అణచివేయడానికి కాని స్వార్థపరులను శిక్షించడానికి కాదు. ఇపుడు యీ ప్రభుత్వం ఉద్దేశ్యమును నేను శంకించడంలేదు. కాని యిపుడు భూ ఆక్రమణదారులు హైదరాబాదులోనే మూడు లక్షలమందిదాకా ఉండి వారు ఏదో విధంగా మంది భూముల మీద పడి అందులో గుడిసెలు వేసుకొని ఉన్నారు. ఇక్కడ శాసన సభలో శ్రీమతి సరోజిని పుల్లారెడ్డిగారు మునిసిపల్ శాఖామంత్రిగా ఉండి ఒక వాగ్దానం చేసారు. అదేమంటే ఏదైనా మునిసిపల్ ఏరియాస్‌లో భూములను వెకేట్ చేయించినపుడు అందులో ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తరువాత వారిచేత ఖాళీచేయిస్తామన్నారు. బీదసాదలను ఇళ్ళు ప్రత్యామ్నాయంగా చూపకుండా ఖాళీచేయించమన్నారు. ఆ మాట చాలావరకు నిలబడింది. కాని యిటీవల కాలంలో దానికి కాలదోషం పట్టింది. ఇపుడు బీదలను, రోడ్లప్రక్క గుడిసెలు వేసుకొని బ్రతికేవారిని విశాఖపట్నంలోనూ యితరచోట్ల కూడా బుల్డోజర్లతో ఇళ్ళు పడగొట్టి రోడ్లను వెడల్పుచేసే నెపంతో ఖాళీచేయిస్తున్నారు. కాబట్టి నేను మంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఒకవ్యక్తి అతడు ధనికుడని, లేక పార్టీ ఒకటే అనే విధంగా వ్యవహరించకుండా బీదవారికి న్యాయంచేయాలనే ఉద్దేశ్యంతో చేయాలని కోరుతున్నాను.

1-00 p.m. ఒక ఇళ్ళు లేని పేదలు ప్రభుత్వ స్థలంలోనో, ప్రైవేటు స్థలంలోనో ఇళ్లు కట్టుకొని ఉంటే వారిపై ఈ చట్టాన్ని ప్రయోగించకూడదు. ఒకవేళ వారు ప్రైవేటు

వ్యక్తుల స్థలాలను ఆక్రమించుకొని ఇళ్ళు కట్టుకొని ఉంటే మీరు ఆ భూమి యజమానులకు నష్ట పరిహారాన్ని ఇచ్చి, ఆ స్థలాన్ని సేకరించి పేదలకు పట్టాలు ఇవ్వండి. ఒకవేళ పేదవారి క్రింద ఉన్న ప్రైవేటు స్థలాన్ని గానీ, ప్రభుత్వ స్థలాన్నిగానీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తీసుకోవలసివస్తే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తీసుకోండి, కాని వారిని అలాగే తొలగించకండి అనేది నా రెండవ డిమాండు. ఇక మూడవ డిమాండుగురించి చెబుతాను. ఇందులో క్లాజ్ 4 (ఎ) లో The Chairman or other members shall hold office as such for a term of two years from the date of which he enters upon his office or until the special court is reconstituted or abolish under sub-clause 4, which over is earlier. అని అన్నారు. రీకాన్‌స్టిట్యూట్ అనే పదానికి అర్థాలు చాలా ఉంటాయి. అంటే పాలకుల మాట వినని వారిని తీసి పారేసి ఇంకొకరిని పెట్టడం అనే అర్థం వస్తుంది. వారి టర్మ్ రెండు సంవత్సరాలే, రెండు సంవత్సరాల తరువాత ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అందువల్ల ఈ మధ్యకాలంలో రీకాన్‌స్టిట్యూట్ చేయవలసిన ఆగత్యం ఏమిటి ? అందువల్ల దీనిని తీసివేయండి. ఇక చివరి డిమాండ్ ఏమిటంటే పబ్లిక్ పర్పస్‌కోసం ఏ ఏ భూములు తీసుకోదలచుకున్నారు, అర్బన్ ఎగ్లామరేషన్ ఏ ఏ భూములకు సంబంధించి ఉంచదలచుకున్నారు అనే విషయాలు స్పష్టంగా తెలియజేయండి. లేకపోయినట్లయితే భూమి స్వంతదారులు వాటిలో వ్యవసాయం చేసుకోకుండా, ఇతరులకు అమ్మివేసుకో లేకుండా ఇబ్బంది పడతారు. అర్బన్ అగ్లామరేషన్ ఆథారిటీవారు వేలాది రూపాయలు లంచాలు తీసుకొని ఎగ్జెంప్షన్ ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుంది తప్ప దీనివల్ల ప్రయోజనం లేదు. అందువల్ల ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చట్టంలోని లోపాలను సవరించాలని కోరుతూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—మేడమ్ ఛైర్మన్, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను. ఈ బిల్లు మంచిదైనప్పటికీ క్లాజ్ (4) లో ఈ విధంగా పేర్కొన్నారు. Chairman or the Members shall hold office as such for a term of two years. రెండు సంవత్సరాల టర్మ్ సరిపోదు కాబట్టి దీనిని నాలుగు సంవత్సరాలుగా చేస్తే బాగుంటుందని నా ఉద్దేశం, అట్లాగే స్పెషల్ కోర్టు జడ్జెస్‌ను ప్రభుత్వమే నామినేట్ చేస్తే న్యాయం జరగదు కాబట్టి హైకోర్టు కంకరెన్స్‌తో వారిని నియమిస్తే బాగుంటుంది. అట్లాగే 6వ పేజీలోని క్లాజ్ (7)లో several cases brought before the Special Tribunal shall be disposed of finally by the Special Tribunal as far as possible within a period of six months. అని ఉంది. 'యాజ్ ఫార్ యాజ్ పాసిబుల్' అనే పదానికి బదులుగా డిఫినెట్ ఆరు మాసాలలోగా కేసులను డిస్పోజ్ చేయాలని దీనిని సవరించవలసిన అవసరం ఉంది. ఇందులో స్పెషల్ ట్రిబ్యునల్స్‌కే టైం ఫిక్స్ చేసారు కాని స్పెషల్ కోర్టులకు టైం ఫిక్స్ చేయలేదు. అందువల్ల స్పెషల్ కోర్టులు కూడా ఫలానా టైంలోగా కేసులను

డిస్పోజ్ చేయాలని టైం లిమిట్ పెడుతూ ప్రొవిజన్‌ను ఉండాలి. స్పెషల్ కోర్టులకు సంబంధించి ఎన్ని బెంచెస్ ఏర్పాటు చేస్తున్నారు ? ఒక్కొక్క రీజియన్‌కు ఒక బెంచి చొప్పున ఏర్పాటుచేస్తే బాగుంటుందని మా సలహా. ఈ బిల్లు ఉద్దేశం మంచిదే, దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :—అధ్యక్షా, ఈ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే తేవడం జరిగింది. ఓంకార్‌గారు చెప్పినట్లు అప్పుడు పెద్ద ఉద్యమం చేయడంవల్ల అప్పటి ప్రభుత్వం ఈ బిల్లును తేవడం జరిగింది. అయితే చాలా రోజుల తరువాత ఇప్పుడు ఈ బిల్లుకు ఎమెండ్‌మెంట్స్ తేవడం చాలా సంతోషకరమైన విషయం. చట్టం తేవడం మంచిదే, కాని దానిని చిత్తశుద్ధితో అమలుచేయవలసిన అవసరం ఉంది కంచెయే చేనును మేసినట్టుగా పరిపాలకులే ఈ చట్టాన్ని చేసి దానిని అమలుచేయకుండా హరించే ప్రయత్నం చేయకూడదు. ఇప్పటికే తెలుగుదేశంవారిపై కొన్ని ఆరోపణలు ఉన్నాయి. అవి నిజమా, అబద్ధమా ?

(అధికారపక్ష సభ్యులనుండి అంతరాయము)

ఆరోపణలు ఉన్నాయి, అవి నిజమా, అబద్ధమా ? నా చారంలోని కుటీర స్థలం సీలింగ్‌లో ఉందన్నారు. దానిని ఆశ్రమం క్రింద కన్వర్టు చేసామన్నారు. అది కూడా ఈ బిల్లు పరిధిలోకి వస్తుందా ? రాదా ? అట్లాగే రంగారెడ్డి జిల్లాలో సీలింగ్‌లో ఉన్న భూమిని యాదవులకు అమ్మారు, మళ్లీ దానిని తీసుకొన్నారు. అక్కడ పోలీసులు ఉన్నారు, ఆ భూమికి సంబంధించిన వ్యవహారం కోర్టులో ఉంది. దీనిపై తెలుగుదేశం అధినేతలపై ఆరోపణలు ఉన్నాయి. అవి నిజమే అయితే వాటికి సంబంధించిన అంశాలు కూడా ఈ బిల్లు పరిధిలోకి వస్తాయా ? అవి కూడా విచారణలోకి వస్తాయనే మా అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ సమాజంలో అట్టడుగున ఉన్న వారికి న్యాయం చేకూర్చడానికి ఈ బిల్లును తెస్తున్నారు కాబట్టి దీనిని బలపరుస్తున్నాను. కాని దీనిని మిస్‌యూజ్ చేయకుండా చూడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడే ఈ బిల్లును తెచ్చినా సరిగా ఇంప్లిమెంట్ చేయలేదు. ల్యాండ్ గ్రాబింగ్ ద్వారా అనామకులు కోటీశ్వరులయ్యారు. హైదరాబాదు నగరంలో అలాంటివారిని చాలా మందిని చూస్తున్నాం. రాజకీయంగా పలుకుబడి ఉండడంవల్ల, రాజకీయ నాయకుల మద్ధతువల్ల ఇలాంటి పనులు చేసి ఒక్క రాత్రిలో ధనవంతులైపోతున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ సంఘటనలు నా నియోజకవర్గంలో చాలా జరిగాయి. రిజావాళ్ళు మంగళసూత్రాలు కూడా అమ్ముకొని ఆ డబ్బుతో భూమి కొనుక్కొని గుడిసెలు వేసుకుంటే యం.ఆర్.ఓ. వాటిని తొలగించారు. ఎవరైతే డబ్బులు తీసుకొని ఆ భూమి ఇచ్చారో వారిపై కోర్టులో ల్యాండ్ గ్రాబింగ్ కేసు వేసారు, కాని ఇద్దరు తెలుగు దేశం కార్యకర్తలో లేక నాయకులో వారిని బెయిల్ మీద విడిపించారు. దీనికి

సంబంధించి నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. ఇది ముషీరాబాదులో జరిగింది. ఇందాకా జాల్ రెడ్డిగారు, అమానుల్లాఖాన్‌గారు చెప్పినట్టు చాలా మంది పేదలచే గుడిసెలు వేయించడం జరుగుతోంది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన పేరు చెప్పుకొని గౌలీగూడా బస్ డిపో ఎదురుగా కొందరు గుడిసెలు వేయించి లక్షల రూపాయలు వసూలు చేసుకొన్నారు. ఇప్పుడు ఆ గుడిసెలను తొలగించి అక్కడ పార్కును ఏర్పాటుచేసారు, అధికారంలో వున్నవారి ప్రమేయం ఉందో లేదో నాకు తెలియదు కాని ఇలాంటి పనులు జరుగుతున్నాయి. అందువల్ల తెలుగుదేశం ప్రభుత్వం వారు దీనిని చిత్తశుద్ధితో అమలుచేయాలని కోరుతూ ఈ బిల్లును సంపూర్ణంగా బలబరుస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1) :—మేడం చైర్మన్, నేను శాసన సభ్యుడిగా అయిన చాలా కాలం తరువాత ఒక బిల్లును మనస్ఫూర్తిగా బలపరిచే అవకాశం ఇప్పుడు వచ్చినందుకు సంతోషిస్తున్నాను. సమకాలీన సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంకోసం తెచ్చిన భూ ఆక్రమణల నవరణ బిల్లు తప్పకుండా బలపరిచే విధంగా ఉంది అయితే దీనిలో నాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. వాటిని సరిచేసినట్లయితే నిజంగా మన ఉద్దేశం మేరకు దీనిని సక్రమంగా అమలుపరచడానికి వీలుంటుందనే నమ్మకంతో ఒకటి, రెండు సూచనలు చేయదలచుకున్నాను. మనందరికి తెలిసిన విషయమే. ప్రభుత్వ 10-00 p.m.
ఆస్తులను ముఖ్యంగా దేవదాయ భూములు, వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా దురాక్రమణ చేస్తున్న విషయం అందరికి తెలుసు. ఉదాహరణకు—ఈ రాష్ట్రంలో దేవాదాయ భూములుగాని, వక్ఫ్ ఆస్తులు గాని వేలాది కోట్ల రూపాయలు విలువగలిగినవి ఉన్నాయి. వాటిని ప్రభుత్వానికి కూడా తెలియకుండా దురాక్రమణ చేసిన భూములు-అవికూడా వేలాది కోట్ల రూపాయలు విలువగలిగిన భూములు- ఇతరుల స్వాధీనంలో ఉన్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను, ఇలాంటి విషయాన్ని ఈ చట్టంద్వారా సంక్రమించిన అధికారాలద్వారా అరికట్టడడం హర్షదాయకరమైన విషయం. అయితే, ఇందులో భూమికి సంబంధించిన తగాదాలు పరిష్కరించడానికి స్పెషల్ కోర్టులు, ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయడానికి కూడా నేను సపోర్టు చేస్తున్నాను. అయితే, అలాంటి, ట్రిబ్యునల్స్‌కు గాని, కోర్టులకు గాని స్వతంత్ర ప్రతిపత్తి అనేది ఉండేటట్లుగా బిల్లులో పొందుపరచవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అది కూడా ఆర్థిక పరమైన స్వాతంత్ర్యం ఉండడానికి ఆ కోర్టులకు, ట్రిబ్యునల్స్‌కు ఉండవలసిన అవసరం ఉంది. అధికారికంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పేసి వారి బ్రతుకులు వారికి వదిలేస్తే అవి ఫంక్షన్ కాకుండా పోయే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. అందుకని మీరు ఇప్పుడే వాటికి ఎంత ఎలాటు చేస్తారు? ఫంక్షన్ చేయడానికి, ట్రిబ్యునల్ కార్యక్రమాలు సాగడానికి ఎలాంటి ఆర్థికపరమైన వనరులు కేటాయిస్తున్నారు? దీంట్లో స్పష్టంగా చెప్పాలి. ఈ తగాదాలను, కేసులను ఎంత కాలంలో,

నియమిత కాలంలో పరిష్కరించాలని ఒక ఏర్పాటు చేయాలి. ట్రిబ్యునల్, కోర్టులకు ఇలాంటి ఏర్పాటు చేస్తే మన యొక్క ఉద్దేశ్యం అనేది సక్రమంగా నెరవేరడానికి అవకాశం ఉంటుంది. అతి ముఖ్యమైన సమస్య ఏమిటంటే—దీంట్లో పౌర హక్కులను హరించే విధంగా క్లాజు ఉండకూడదని నా యొక్క సలహా అని కూడా రెవిన్యూ మంత్రిగారికి తెలియచేస్తున్నాను. పౌర హక్కులను హరించ కూడదు దీంట్లో చదివితే అలాంటి అవగాహన కలుగుతుంది. దీన్ని దూరం చేయడానికి రెవిన్యూ మంత్రిగారు చర్య తీసుకుంటారని మనవి చేస్తున్నాను. శాసన సభ్యులందరూ ఈ శాసనసభలో మాట్లాడుతూ కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. పేదలు, కార్మికులు ఎన్నో సంవత్సరాల నుంచి కొంత భూమి వారి స్వాధీనంలో ఉంది. దానిలో గుడిసెలు వేసుకొని ఉన్నారు. వాటిని తొలగించడానికి ఈ బిల్లును ఏమాత్రం ఉపయోగించ కూడదని ఈ సభాముఖంగా మెడమ్ ద్వారా రెవిన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఏదైనా సరె సదుద్దేశ్యంతో ఈ ఆస్తులను ప్రత్యేక కోర్టులు, ట్రిబ్యునల్ గాని రాజకీయ పరమైన ఒత్తిడిలకు లేక సమాజంలో పలుకుబడి గలిగిన వ్యక్తుల చేతులకు పోకుండా వీటికి స్వతంత్ర ప్రతిపత్తి ఇచ్చి, రాజకీయాలకు దూరంగా, అతీతంగా, పెడితె ఈ బిల్లు ఉద్దేశ్యం నెరవేరుతుందని ఆ మేరకు రెవిన్యూ మంత్రిగారు ఒకటి రెండు సవరణలు చేసి ఈ బిల్లు ప్రజలకు అందిస్తారని చెపుతూ సెలవు తీసుకుంటునాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మేడమ్ చైర్ మెన్, నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఎందుకంటే, ప్రతిపక్షాలందరూ యీ బిల్లును బలపరిచారు. శ్రీ జానీపాషా గారు ఆఖరిగా వైండింగ్ చేస్తూ బలపరిచారు. కొంచెం ఆగ్రహ పడ్డారు. ఎంతో సంతోషంగా బలపరచినందుకు నేను ప్రతిపక్షాలను, వైండింగ్ చేసిన శ్రీ జానీగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. కృతజ్ఞతలు అంద చేస్తున్నాను. ఇది ఎంత మంచి లెజిస్లేషన్ అనేది ఈ సభ ప్రతిబింబింపచేసింది. సంతోషం. అందరూ అభినందనీయులు అభినందిస్తూ, కృతజ్ఞతలు అంద చేస్తున్నాను. ఒక ల్యాండు గ్రాబింగు డెఫినిషన్-

Land Grabbing means, every activity of grabbing of any land (whether belonging to the Government, a Local Authority, a Religious or Charitable Institution or Endowment, including a Wakf or any other private person) by a person or group of persons, without any lawful entitlement and with a view to illegally taking possession of such lands, or enter into or create illegal tenancies or lease and licence agreements or any other illegal agreements in respect of such lands or to construct unauthorised structures thereon for sale or hire or give such land to any person on rental or lease and licence basis for construction or use and occupation of unauthorised structures and the term "to grab land" shall be construed accordingly.

దీనికి సంబంధించి, చట్టాన్ని ఎమెండుమెంటు చేయవలసి ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి ఈ ల్యాండు గ్రాబింగు కేసెస్, ఇన్‌సిడెంట్స్ అనేకం రావడం జరిగింది. ఇప్పుడున్న రెవిన్యూ లాస్‌గాని, క్రిమినల్ చట్టాలకు సంబంధించిన ప్రొవిజన్స్‌గాని ఇనాడిక్వేట్‌గా ఉన్నాయి, చాలవనే ఉద్దేశ్యంతో ఈ ఎమెండుమెంటు తీసుకురావడం జరిగింది. ఇప్పుడు, శ్రీ వై.వి. చంద్రమౌళి అభిప్రాయం ప్రకారం కోర్టులలో కన్‌జెషన్ ఎక్కువ అయింది. ఎక్కువగా కేసులు పెండింగులో ఉంటున్నాయి. మిత్రులు చెప్పినట్లు 'జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డినైడ్' అన్నట్లు ఉన్నట్లు జరగకుండా కామన్‌మెన్‌కు ఎప్పుడు కూడా న్యాయస్థానాలు అందుబాటులో ఉండడమే కాకుండా న్యాయం కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో యీ ఎమెండుమెంటు తీసుకురావడం జరిగింది. ఇక మిత్రులు చెప్పుతూ, స్పెషల్ ట్రిబ్యునల్ విషయం చెప్పుతూ, యాజ్ ఫార్ యాజ్ పాసిబుల్ ఆరు నెలలు అని చెప్పారు. ఆరు నెలలు అని ఖచ్చితంగా పెట్టి స్పెషల్ ట్రిబ్యునల్స్‌లో కేసులు ఒక రోజు కూడా ఉంచడానికి లేదని పెడితే బాగుండదేమో ననిపిస్తుంది. అది న్యాయస్థానం. న్యాయస్థానానికి ఇలాంటి డైరెక్షన్ ఇస్తూ ఆరు నెలలకు మించడానికి వీలు లేదు అంటే బాగులేదు. ఆరు నెలలకు ఒక రోజు అయిపోయినా మనం ఆ ట్రిబ్యునల్ అధిపతి అయిన డిస్ట్రిక్టు జడ్జి మీద ఏక్షన్ తీసుకోవడం వీలు ఉండదు. అందువల్ల అది ఖచ్చితంగా పెట్టకుండా ఈ లెజిస్లేచర్ ఉద్దేశ్యం అది, ఈ సభ ఉద్దేశ్యం ఇది అని సూచన ప్రాయంగా తెలిపితే బాగుంటుంది. జడ్జెస్ తెలివైనవారు. కాబట్టి, వీలైనంతవరకు ఆరు నెలల లోపల పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తారని నమ్మకం, విశ్వాసం ఉన్నదని మనవి చేస్తున్నాను. అందుకని యాజ్‌ఫార్‌యాజ్ పాసిబిల్ అని కూడా ఏడ్ చేయడం జరిగింది. ఒకటి, రెండు రోజులు, వారం నెలలోనో నిమిత్తం లేని పరిస్థితుల్లో కాలం ఖచ్చితంగా దానికి సర్దుబాటుగానే మార్గం ఉంటుందనే ఉద్దేశ్యంతో స్పెషల్ కోర్టుకు మీరు కాల పరిమితి నిర్ణయించాలని అన్నారు. ఇక్కడ ఏమి చేశామంటే ప్రొసీజరల్ లాస్ స్పెషల్ కోర్టు ఫారమ్ చేసుకోవచ్చు. వారు ఆ రెగ్యులేషన్స్ తయారు చేసుకోవచ్చునని మనం యీ బిల్లులో ప్రొవైడ్ చేశాం. బహుశః ఇటువంటిది ఇప్పటికీ జరగలేదేమో. స్పెషల్ కోర్టుకు ప్రొసీజర్ లాస్ అప్పజెప్పి వారు సి పి సి గాని ఐ పి సి గాని అన్వయించుకుంటూ స్పెషల్ కోర్టు వారు అన్నీ తయారు చేసుకుంటారు. ఇలాంటిది అసెంబ్లీలో పెడతాము. మీరు మోడిఫై చేయవచ్చు, అనల్ చేయవచ్చు, ఆ అధికారం యీ శాసనసభకు ఇస్తున్నాము. ఇటువంటప్పుడు కాలం నిర్దేశించడం మంచిది కాదు. స్పెషల్ కోర్టు వేరే రెగ్యులేషన్స్ ఫారమ్ చేస్తున్నారు. ఆ ప్రొసీజరు అది వారు తయారు చేస్తున్నారు కాబట్టి, మనం కాలం అని నిర్ణయించడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో స్పెషల్ కోర్టు ఇన్ని రోజుల లోపు ఇండివిడ్యుయల్ కేసెస్ డిసైడ్ చేయాలని

నిర్దేశించలేదు ఆ ఉద్దేశ్యంతో ఈ కోర్టులను పెట్టడం జరిగింది. ఉన్న కోర్టుల్లో కేసెస్ ఎక్కువగా పెండింగ్‌లో వుంటున్నాయి. కాలయాపన జరుగుతుంది అనే వుద్దేశంతో రాష్ట్ర స్థాయిలో స్పెషల్ కోర్టు, ప్రతి జిల్లాలో స్పెషల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసే వుద్దేశం, తొందరగా డిస్పోజల్ యివ్వాలనే వుద్దేశం అని మనవి చేస్తున్నాను. స్పెషల్ ట్రిబ్యునల్‌కు వచ్చినటువంటి కేసెస్‌ను స్పెషల్ కోర్టుకు రిఫర్ చేయవచ్చు. స్పెషల్ కోర్టుకు వచ్చిన కేస్‌లను స్పెషల్ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయవచ్చు. వాటి ప్రాముఖ్యతను బట్టి, అవసరాన్ని బట్టి, పరిస్థితిని బట్టి వాళ్లకై వాళ్ళే నిర్దేశించుకొనే అవకాశాన్ని కూడా ఇందులో కల్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను. స్పెషల్ కోర్టును వీలైనంత త్వరలో ఫార్మ్ చేయడానికి ప్రయత్నం జరుగుతూ వుంది. ముఖ్యమంత్రిగారు తీవ్రమైనటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. స్పెషల్ కోర్టుకు అధినేతగా ఎవరు వుంటే బాగుంటుంది? ఈ దేశంలో ప్రముఖమైన న్యాయశాస్త్రవేత్తగా వుండేటటువంటి వ్యక్తిని అన్వేషించి ఒప్పించి తీసుకు వచ్చి పెట్టాలనే వుద్దేశ్యంతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. మెంబర్స్‌ను కూడా ఎఫిషియంట్‌గా, హానెస్టుగా వుండే వారిని, పేరు ప్రఖ్యాతులు కల వారిని, మేధావులను తీసుకువచ్చి పెట్టే ప్రయత్నం జరుగుతూ వుంది. స్పెషల్ కోర్టును వీలైనంత త్వరలో కాన్‌స్టిట్యూట్ చేయడం జరుగుతుందనీ, జాప్యం జరుగదనీ మనవి చేస్తున్నాను.

స్టేట్ గవర్నమెంట్ ల్యాండ్ గ్రాబింగును ఎంకరేజ్ చేస్తోంది అని కొంత మంది గౌరవసభ్యులు అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ గ్రాబింగ్‌ను ఎంకరేజ్ చేసిన సందర్భం, సంఘటన నాకు కనబడలేదు. సాధారణ మానవుడికి కూడా కనబడడం లేదు. ఎవరు ల్యాండ్ గ్రాబింగ్‌కు ప్రయత్నించినా ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరుగుతూ వుంది. ఎటువంటి జాప్యం జరుగదని మనవి చేస్తున్నాను. నాలుగు సంవత్సరాలకు పూర్వం ఫలానా వ్యక్తి ల్యాండ్ గ్రాబింగ్ చేశాడంటూ వినడం జరుగుతూ వుండేది. లాండ్ గ్రాబింగ్ జరిగినట్లు వార్తలకు వచ్చేది, ప్రచారం కూడా జరుగుతూ వుండేది. నాలుగు సంవత్సరాలకు యివతల, ఈ ప్రభుత్వం వచ్చాక చాలా వరకు ల్యాండ్ గ్రాబింగ్ తగ్గిపోయింది. ఇంకా ఏదైనా కొద్దిగా శేషం మిగిలిపోయి వుంటే దాని అంతు తేల్చుకోవడానికి ఈ లెజిస్లేషన్ తెచ్చామని మనవి చేస్తున్నాను.

( చప్పట్లు )

స్పెషల్ కోర్టు విషయం తీసుకుంటే, ఈ స్పెషల్ కోర్టుకు సివిల్ మరియు క్రిమినల్ అధికారాలు యివ్వడం జరుగుతూవుంది. స్టేట్ లెవెల్‌లో ప్రత్యేక ప్రతిపత్తి వున్న స్పెషల్ కోర్టుకు సివిల్ మరియు క్రిమినల్ అధికారాలు యిస్తూ ఏ కేస్ ముందు విచారణ చేయాలి, ఏ విధంగా జడ్జిమెంట్ యివ్వాలి అనేది ఇందులో నిర్దేశించడం జరిగింది. ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడంజరిగింది. స్పెషల్ ట్రిబ్యునల్‌కు జిల్లా స్థాయిలో సివిల్ అధికారాలను మాత్రం యివ్వడం జరిగింది,

వర్కింగ్ జడ్జస్‌ను వేస్తే బాగుంటుందని కొందరు సూచించారు. వర్కింగ్ జడ్జెస్ విల్లింగ్‌గా వుంటే వాళ్లనే ఆహ్వానించడం జరుగుతూ వుంది. విల్లింగ్‌గా లేనప్పుడు రిటైర్డ్ జడ్జెస్‌ను వేయడం తప్పదని మనవి చేస్తున్నాను. బహుశా ప్రస్తుతం పని చేస్తున్న జడ్జెస్ ఉద్యోగం వదలుకొని రావడం అంటే కొంచెం కష్టంగా వుంటుంది. అటువంటి పరిస్థితులలో రిటైర్డ్ జడ్జెస్‌ను వేసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

గుడిసె వాసులను అనవసరంగా, ఈ చట్టాన్ని ఉపయోగించి మీరు తొలగిస్తారు అన్న భయాన్ని, సందేహాన్ని కొందరు వెలిబుచ్చారు. వాళ్లను ఈ స్పెషల్ కోర్టు లేదా ట్రిబ్యునల్ పాలు చేస్తారన్న భయాన్ని వెలిబుచ్చారు. గుడిసెవాసులను, పేద వారిని అన్యాయం చేయాలని కానీ, వాళ్ళ మీద శాసనాలను ప్రయోగించి వాళ్ళను అంతు తేల్చాలని కానీ ఈ శాసనం వుద్దేశం కాదు. రాష్ట్రప్రభుత్వం వుద్దేశం కూడా కాదని మనవి చేస్తున్నాను. ఈ గుడిసెవాసులు ఎక్కడయినా అన్ అబ్జెక్షనబుల్ ఎన్‌క్రోచ్‌మెంట్ చేసి వుంటే, వారు ఎలిజబుల్ పర్సన్స్ అయితే వీలైనంతవరకు వారికి ఎన్‌క్రోచ్‌మెంట్స్ రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. అదే విధంగా ప్రైవేట్ ల్యాండ్‌లో వుండే వారు అర్హులైతే తప్పకుండా ఆ ఎన్‌క్రోచ్‌మెంట్ కూడా రెగ్యులరైజ్ చేసి యాక్టు ప్రకారం పట్టాలు యివ్వడం జరుగుతుంది. ఎక్కడయినా వారు కాపురం వుండి ఎలిజిబుల్ పర్సన్స్ అయితే వారిని తొలగించేముందు వీలైనంతవరకు ఆల్టర్‌నేటివ్ సైట్స్ యివ్వడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే వుంది. ఇప్పటికే అనేక సందర్భాలలో పబ్లిక్ పర్పస్ కోసం ఎక్కడయినా అవసరమై ల్యాండ్‌ను తీసుకున్నప్పుడు గవర్నమెంట్ సైట్‌లో వాళ్లు వున్నచోట, అనేక సందర్భాలలో ఆల్టర్‌నేటివ్ సైట్స్ ఎలిజిబుల్ పర్సన్స్‌కు ప్రొవయిడ్ చేయడం జరిగింది. చంద్రచూడ్ గారి అభిప్రాయం మీరందరూ వెలిబుచ్చారు. వారి అభిప్రాయం పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది. ల్యాండ్ గ్రాబర్స్ విచ్చలవిడిగా విరవిహారం చేస్తున్న ఈ రాష్ట్రంలో, వారి మీద సరిఅయిన చర్యలు తీసుకోవాలంటే వున్న రెవిన్యూ లాస్, క్రిమినల్ లాస్ చాలవనే వుద్దేశంతో, యిన్‌అడిక్వేట్‌గా వున్నాయనే వుద్దేశంతో ఈ శాసనం చేయడం జరుగుతూ వుందని మనవి చేస్తున్నాను. చాలా మందికి ల్యాండ్ గ్రాబింగ్ ఒక వ్యాపారం అయింది. చూడడానికి పెద్దలుగానే వుంటారు. సిటీలలో ఎయిర్ కండిషన్డు రూమ్స్ పెట్టుకొని, బంగళాలలో వుంటున్న వ్యక్తులు, చట్టం తెలియనటువంటి అమాయకులయిన పేద వారిని ప్రోత్సహించి, వాళ్లదగ్గర డబ్బు తీసుకొని, అది ఒక వ్యాపారంగా వారిని దురాక్రమణలు చేయనిస్తూ, పేద వారు ల్యాండ్ గ్రాబింగ్ చేస్తారంటూ, వారి పేరు మీద గొప్పవారు వ్యాపారం చేసే సంఘటనలు చాలా వున్నాయి. అమాయకులయిన ప్రజలను ల్యాండ్ గ్రాబింగ్‌లో నిమిత్తమాత్రులుగా ఉపయోగిస్తున్నారు కొంతమంది ఘరానా పెద్దమనుషులు. వారి చర్యలను, వారి ఆటలను కట్టడానికే ఈ శాసనం ఎంతయినా ఉపయోగపడు

తుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వక్ఫ్, ఎండోమెంట్స్ మరియు ప్రయివేట్ ల్యాండ్స్‌కు కూడా యిది వర్తిస్తుందని అందరూ కూడా ఎంతో సంతోషపడుతున్నారని నేను మనవి చేస్తున్నాను. హైకోర్టు వారు ఈ డిస్ట్రిక్ట్ కోర్ట్సును డిస్ట్రిక్ట్ కోర్టులుగా ఆథరైజ్ చేస్తారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఈ ఉత్తర్వులను జారీ చేయించే ఏర్పాట్లు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. ఈ కోర్టు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం జరుగుతుంది. అందుకే ప్రత్యేకమైన మేధా సంపన్నుల కొరకు, న్యాయశాస్త్ర కోవిదుల కొరకు ముఖ్యమంత్రిగారు, అందరూ అన్వేషించడం జరుగుతూవుంది. అందుకనే కొంచెం జాప్యం జరిగింది. ఈ కోర్టులను రాజకీయాలకు అతీతంగా వుంచడం జరుగుతుంది. ఈ కోర్టుల వ్యవహారాలలో ఎవరూ జోక్యం పెట్టుకోవడం జరుగదు. పొలిటికల్ యింటర్‌ఫియరెన్స్ అసలు వుండదు. ఈ రాష్ట్రప్రభుత్వం ఏ పరిస్థితిలో కూడా ఈ స్పెషల్ కోర్టులో కానీ, స్పెషల్ ట్రిబ్యునల్స్‌లో కాని యింటర్‌ఫియర్ అయ్యే ప్రశ్నే లేదని నేను మనవి చేస్తున్నాను. ఈ కోర్టుకు టెరమ్ ఆఫ్ ఆఫీస్ రెండు సంవత్సరాలు అని యిస్తూ, రికాన్‌స్టిట్యూట్ చేయడం, లేదా అబాలిష్ చేయడం రెండు సంవత్సరాల టెరం కాకపోయినా చేయవచ్చు అనేది వున్నంత మాత్రాన దాన్ని దుర్వినియోగం చేయడం జరుగదు. తరచూ రికాన్‌స్టిట్యూట్ చేయడం, అబాలిష్ చేయడం జరుగదు అని హామీ యిస్తున్నాను. ఏ పరిస్థితులలోనూ రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేదాకా వుంచడం జరుగుతుంది. ఏదైనా అత్యవసర పరిస్థితిలోనో, లేదా ఎవరయిన జడ్జెస్ పొరబాటు చేస్తేనో, అవినీతికి పాల్పడితేనో రికాన్‌స్టిట్యూట్ ఆర్ అబాలిష్ చేయడం అనేది ఆలోచించడం జరుగుతుందే తప్ప, అనవసరంగా రెండు సంవత్సరాలలోపల రికాన్‌స్టిట్యూట్ చేయడం లేదా అబాలిష్ చేయడం జరుగదు. రాష్ట్రప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కొరకు ఇటువంటి పనులు చేయదని మనవి చేస్తున్నాను. ఈ శాసనాన్ని చిత్తశుద్ధితో అమలు జరుపుతారా అని అడిగారు. తప్పకుండా, ఈ శాసనంలో వుండే ప్రతి అంశాన్ని తూ. చా. తప్పకుండా అమలు జరపడం జరుగుతుంది, ఈ రాష్ట్రప్రభుత్వ చిత్తశుద్ధితో అమలు జరుపుతుందని మనవి చేస్తున్నాను. స్పెషల్‌కోర్టు ప్రొసీజరల్‌లా తయారు చేసేటప్పుడు, రెగ్యులేషన్స్ తయారు చేసేటప్పుడు నేచురల్ జస్టిస్‌కు భిన్నంగా లేకుండా, ఫెయిర్ ప్లేకు భిన్నంగా లేకుండా తయారు చేయడం జరిగింది. ఈ శాసన సభ ద్వారా పూర్తి అధికారాలను మనం యిస్తున్నాము.
1-30 p. m. ఆ కోర్ట్స్ మీద పెద్ద ఎక్స్‌పెక్టేషన్స్ మనము పెట్టుకున్నాము. తప్పకుండా ఈ రెగ్యులేషన్స్ తయారుచేసేటప్పుడు, ప్రొసీడ్యూరల్‌లా వారు తయారు చేసేటప్పుడు అన్నిటికి అతీతముగా వ్యవహరించడం చేస్తారనే నమ్మకం, విశ్వాసం ఉంది. వారు చేసినది చాలక ఈ శాసనసభలో అవి పెట్టాలని, వారు తయారు చేసినటువంటి ప్రొసీడ్యూరల్ లా ఇక్కడ పెట్టాలని, మీ ఆమోదం పొందాలని మీరు మాడిఫై చేసే దానికి అధికారం ఇవ్వాలని, ఎనల్ చేసే దానికి కూడా

అధికారం ఇవ్వాలని ఈ శాసనం ఉద్దేశం. మీరందరూ ఏకగ్రీవముగా ఆమోదించినందుకు ఎంతో సంతోషముగా ఉంది. దీనికి ప్రియర్ కాంకరెన్స్ ఆఫ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తీసుకున్నాము. ఇప్పుడు మళ్ళీ మనము ఏమైనా ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేసి ఒత్తిడి చేస్తే మరల ప్రియర్ పర్మిషన్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, లేక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తీసుకోవలసి వస్తుందేమోనని అనుమానాన్ని కూడా లా డిపార్ట్‌మెంట్ వారు సూచనగా ఒక మాట అన్నారు. నాకంత పూర్తిగా నచ్చిందో లేదో నేను చెప్పలేను కాని ఎప్పుడైనా ఎమెండ్‌మెంట్స్ మళ్ళీ కావాలంటే, మన ప్రత్యక్ష అనుభవముతో అవసరమైనప్పుడు ఎప్పుడైనా ఈ చట్టానికి సవరణ తీసుకువచ్చేటటువంటి హక్కు ఈ శాసనసభకు ఉంది. కాబట్టి, ఇప్పుడు దీనిలో ఏమీ మనము వేలు పెట్టకుండా యథాతథంగా ఆమోదించి అనుభవములో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అప్పుడు సవరించుకొనే దానికి ప్రయత్నం చేస్తామని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ ఇంత ఏకాభిప్రాయానికి మీరందరూ వచ్చినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri D. K. Samarasimha Reddy:—Madam Chairman, without going into the niceties of what the Hon'ble Minister has said at the conclusion of his address, I seek clarification on two points.

The Special Tribunal as well as the Special Court have been given concurrent jurisdiction. The Special Court is also given appellate powers over the orders of the Special Tribunal under the Act. We have not made any provision here to that effect. The Hon'ble Minister has said that the Special Court can refer a matter to the Tribunal. I do not find it anywhere. I want the Minister to clarify this point.

The second point is, the Special Tribunal has been defined as "a court of the District Judge having jurisdiction over the area concerned and includes Chief Judge, City Civil Court, Hyderabad." This means, the District Judge is being constituted as the persona designate This constitution of District Judge as the Person designate and putting a period of six months leads to practical difficulties. That is the reason why I have said that the words 'as far as possible' should be removed. I leave it to the Minister.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఈ ఏజ్ ఫార్ ఏజ్ పాసిబుల్ అనే దానిని తీసేస్తే బాగుండదు అనిపిస్తోంది. నాజూకుగా ఉండదు. ఒక ట్రిబ్యునల్‌ను, ఒక జడ్జిని ఈ సభ ఆదేశించి నీవు ఆరునెలల్లోగా వచ్చినట్లు తీర్మానం చేయాలి. లేకపోతే నీ అంతు తేలుస్తాము అని అనడం న్యాయమా? ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జుడీషియరీ—మూడు భాగాలుగా రాజ్యాంగం రూపొందించింది.

ఒకదానిలో ఇంకొకటి ప్రవేశించి మనకు స్పెసిఫిక్‌గా డైరక్షన్ ఇచ్చి ఆరు నెలలు మించితే నీ సంగతి తేలుస్తాము అంటే బాగుండదు. అందుకని సమరసింహా రెడ్డిగారిని పట్టు పట్టవద్దని నేను కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy :—There are some practical difficulties. You consult your people If he is not a person designate, it is a different matter.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—దీనిలోనే ఉంది. ఆరు నెలల లోపల "ఇట్ షల్ బి డిస్పోజ్డ్ ఆఫ్" అనే వాక్యం ఉంది. 'షల్' అంటూ మళ్లీ ఎందుకైనా మంచిదిఅని మన లా డిపార్ట్‌మెంటువారు ఏమిచేశారంటే జుడీషియరీని కించపరుస్తున్నామనే అనుమానం మనస్సులో ఉండకూడదు వారు చిపుక్కుమను కొనే భావం ఉండకూడదని చెప్పి 'ఏజ్ ఫార్ ఏజ్ పాసిబుల్" అన్నారు. అక్కడికి వదిలేస్తే పోతుందని నేను అనుకుంటున్నాను. "పవర్ టు ట్రాన్స్‌ఫర్ కేసెస్" పేజీ 10 క్లాజ్ 6 2-ఎ లో ఉంది, దయచేసి చూడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హైదరాబాద్ సిటీలో, ఇంకా కొన్ని ప్లేసెస్‌లో వారు ఇంతకుముందు చెప్పినట్లుగా అనాథరైజ్డ్ స్లమ్స్ ఏవయితే ఉన్నాయో వాటిని 'ఆథరైజ్డ్ స్లమ్స్' లేదా రెగ్యులరైజ్ చేస్తూ 3(1), 3(2) నోటిఫికేషన్స్ ఇస్తారు. ఈ 3(1), 3(2) నోటిఫికేషన్స్ ఎక్కడైతే ఇచ్చారో అక్కడ వాటిని తప్పక వాడుకొని కొంతమంది వేరే ప్లేసెస్‌లో గుడిసెలు వేయించడం, గ్రాబ్ చేయడం జరుగుతూ ఉంది. ఇదే రకంగా గుడిసెలు లేకుండానే మా సైదాబాద్ ఏరియాలో 3(1), 3(2) నోటీసెస్ క్లియర్ చేయించుకొని తరువాత గుడిసెలు వేయించడం కూడా ప్రారంభం చేశారు. కాబట్టి అటువంటి కేసెస్ ఈ కోర్టులకు పోవాలి అంటే చాలారోజులు పడుతుంది. కాబట్టి, మంత్రిగారు ఒక ఆఫీసర్‌ను డెప్యూట్ చేసి కరక్షన్ చేయించి అటువంటి ఇబ్బందులు రాకుండా చేసేటట్లు హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—గౌరవసభ్యులు చెప్పినది నేను అర్థం చేసుకున్నంతవరకు అది ప్రైవేట్ ల్యాండ్‌కు సంబంధించిన విషయం. ఇప్పటివరకు ప్రైవేట్ ల్యాండ్‌కు సంబంధించిన విషయం సివిల్ లిటిగేషన్‌కు పోవాలి, సివిల్ కోర్టుసుకు పోవాలి అని నిర్ణయించబడి ఉంది ఇప్పుడు ఈ శాసనం చేసుకుంటున్న సందర్భములో నేను మనవిచేసేది ఏమిటంటే ప్రైవేట్ ల్యాండ్‌కు సంబంధించినది కూడా ఈ శాసనం పరిధిలోకి మనం తీసుకువస్తున్నాను. ఇకమీదట ఈ ప్రైవేట్ ల్యాండ్‌కు సంబంధించింది కూడా స్పెషల్ కోర్టుకు, స్పెషల్ ట్రిబ్యునల్‌కు ఈ శాసనం ప్రకారం ఉత్పన్నం కాబోయే, ఎస్టాబ్లిష్ చేయబోయేటటువంటివి కోర్టుసుకి అన్వయిస్తాయి. స్పెషల్‌ఏకోర్ట్సు స్పెషల్ ట్రిబ్యునల్స్ తీసుకువచ్చే అవకాశాన్ని ప్రసాదిస్తున్నాము. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటే, ఇది అమలులోకి వచ్చేదాకా సివిల్ కోర్టుపోయి ఇతరులు ప్రవేశించకుండా ఇన్‌జెక్షన్ తెచ్చుకోవాలి.

వాలి. టెంపరరీ ఇన్ జెంక్షన్ ఆర్డర్ తెచ్చుకొనే దానికి ప్రయత్నం చేయండి. ఇందులో మీరు ఏమైనా మ్యుటేషన్ కాలేదని ఇంకా గవర్నమెంట్ లాండ్ అని అంటున్నారు, మీరు రిప్రజెంటేషన్ ఇవ్వండి.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—3(1), 3(2) అనవసరముగా పబ్లిష్ చేసి మిస్ యూజ్ చేస్తున్నారు. వాటి విషయములో ఎంక్వయిరీ చేయించండి. డిటెయిల్స్ కావాలంటే నేను ఇస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మీరు రిప్రజెంటేషన్ ఇస్తే నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ ఎమ్. రామకృష్ణా రావు :—ఈ హట్ డ్వెల్లర్స్ గురించి వారు చాలా వివరంగా చెప్పారు. కాని బిల్లులో ఎక్కడా ప్రొవిజన్ లేదు. అటువంటి ప్రొవిజన్ ఇందులో లేకుండా ఉత్తి హామీలు ఇస్తే ఉపయోగం లేదు. ఆ ప్రొవిజన్ బిల్లులో కలిగిస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఈ బిల్లులో కనపరచవలసిన అవసరం లేదు. రెవిన్యూ డిపార్టుమెంట్ నుంచి కలక్టర్స్‌కి ఈ పాటికే ఆదేశాలు వెళ్లిపోయాయి. రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్ అబ్జెక్షనబుల్ ఎంక్రోచ్ మెంట్స్ ఎక్కడైనా ఎలిజిబుల్ పెరసన్స్ ఉంటే వెంటనే రెగ్యులరైజ్ చేయమని చెప్పి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మళ్లీ కూడా కలక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఏదైనా పబ్లిక్ పర్పసెస్‌కి కావలసినటువంటి లాండ్‌లో ఎలిజిబిల్ ఎంక్రోచర్స్ ఉంటే వారికి ఆల్టర్‌నేటివ్ సైట్స్‌కి ఇవ్వడానికి ప్రయత్నాలు చేయమని చెప్పడం జరిగింది. ఈ శాసనం ఉద్దేశం హట్ డ్వెలర్స్‌ను హింసించడం కాదు. ఆ దురుద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. వారు ఎలిజిబుల్ పెరసన్స్ అయి వారి చేతిలో ఉన్నప్పుడు వారికి రెగ్యులరైజ్ చేయడం, లేదా ఆల్టర్‌నేటివ్ సైట్స్ ప్రొవైడ్ చేయడం వంటి ప్రయత్నాలు చేస్తున్నామని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఆర్డర్ కాపీ మాకు అందిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— తప్పకుండా అందిస్తాము.

మేడమ్ ఛైర్మన్ :— ఈ బిల్లును అందరూ ఆమోదించారు కాబట్టి ఏమైనా క్లారిఫికేషన్స్ కావాలంటే దయచేసి తరువాత మంత్రిగారిని కలవండి.

Madam Chairman:—Now the question is:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.
Madam Chrirman:-I shall now put the clauses to vote.

Clauses 2 and 3

There are no amendments to clauses 2 and 3. Now the question is:

"That clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

Clause 4

Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

"That in clause 4 in the proposed sub-section (3) of section 7 of the principal Act delete the words 'are have been' occurring in fourth and seventh lines."

Madam Chairman:—Amendments moved.

Now the question is:

"That in clause 4 in the proposed sub-section (3) of section 7 of the principal Act delete the words' are have been' occurring in fourth and seventh lines."

(Pause)

The amendment was negatived.

Sri N. Raghava Reddy:-Madam I beg to move:

"That in clause (4) in the first proviso to the Proposed sub-section (3) of Section 7 of the principal Act for the word 'was' substitute 'is".

Madam Chairman:-Amendment moved.

Now the question is:

"That in clause (4) in the first proviso to the proposed sub-section (3) of Section 7 of the principal Act for the word 'was' substitute 'is".

(Pause)

The amendment was negatived.

Sri M. Omkar:—Madam, I beg to move:

"That in clause 4 in the proposed sub-section (4A) of Section 7 of the principal Act delete the words reconstituted or".

Madam Chairman:–Amendment moved.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రిగారు వివరించారు కాని పొలిటికల్ కాన్సిక్వెన్సెస్ చాలా ఉంటాయి. ఎప్పటికీ బిల్లు మూవ్ చేసిన వారే మంత్రిగా ఉంటారని లేదు. కనుక రీకాన్స్టిట్యూషన్ అనేది తీసివేయడం మంచిది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మిస్ యూజ్ చెయ్యము, 2 సవంత్సరాల టర్మ్ పెట్టాము అని మనవి చేశాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎప్పటికి వారే మంత్రిగా ఉంటారా ? వారే రెవెన్యూ మంత్రిగా ఉంటారని చెప్పండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నా తరువాత ఎవరు రెవెన్యూ మంత్రి అయినా, వారు శాసన సభ్యునిగా ఉన్నా, వారి తరఫున ఎవరు శాసన సభ్యుడిగా ఉన్నా, నేను చెప్పాను అని చెప్పమనండి. ఎసెంబ్లీలో రికార్డులో శాశ్వతంగా ఉంటుంది. మిస్ యూజ్ జరగదు.

Madam Chairman :— Now the question is : "That in clause 4 in the proposed sub-section (4 A) of Section 7 of the principal Act delete the words 'reconstituted or",

(Pause)

The amendment was negatived.

Madam Chairman :—Now the question is :

"That clause 4 do stand part of the Bill."

(pause)

The motion was adopted clause 4 was added to the Bill.

## CLAUSE 5

Sri N. Raghava Reddy:—Madam, I beg to move:

"That in clause 5 add the following as third proviso to proposed Section 7–A (1) Provided also that the special tribunal shall not take cognizance of any petition where the extent of Government land involved is less than 100 square meters or house site in cases where the occupant does not have any house anywhere within Andhra Pradesh."

Madam Chairman:—Amendment moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఏ 50 గజాలలోనో, 100 గజాలలోనో గుడిసెను వేసుకొనే వారి విషయం స్పష్టం చేయాలి. ఎక్కడా కూడా ఇల్లు లేని వారికి రక్షణ కల్పిస్తామని బిల్లులో పెట్టండి. ఎవరిని కూడా కోర్టుల పాలు చేయకండి. మంత్రిగారు రెండు కండిషన్స్ పెట్టారు. ఎవరికీ అబ్జెక్షన్ లేకుండా, వారికి అర్హత ఉంటే అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలయింది. ఇల్లు లేని వారికి ఇల్లు చూపించవలసిన బాధ్యత ఉంది. ఆల్టర్నేటివ్ స్థలం అయినా చూపించి ఇవ్వండి అని అడుగుతున్నాను. వారిని కోర్టుల పాలు చేసే అవసరం కల్పించకండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఏ పరిస్థితులలోనూ కూడా నిజమైన పేదవారిని, అర్హులైన వారిని ఇబ్బంది పెట్టే ప్రసక్తి లేదు. కొంత మంది భాగ్యవంతులు, ల్యాండ్ గ్రాబర్స్, పేదల పేరుతో భూ ఆక్రమణకి ప్రయత్నం చేస్తే ఒప్పుకోడానికి వీలులేదు. ఉత్తర్వులు ఇప్పటికే రెవెన్యూ శాఖ నుండి జారీ చేశాము. ఇళ్ళ స్థలాలు లేని వారు ఎక్కడ స్థలం ఉంటే అక్కడ ఎంక్రోచ్ చేశారు. ఆక్షేపణ లేని చోట్ల, అర్హత గల వారయితే రెగ్యులరైజ్ చేయమని కలెక్టరుకి ఆదేశం ఇచ్చాము. వ్యవసాయ భూములయితే, ఎలిజిబిలిటీ ఉంటే రెగ్యులరైజ్ చేయమని చెప్పాము. గుడిసెవాసులకి పట్టాలు ఇవ్వమని కలెక్టరుకి ఆదేశం ఇచ్చాము. ఎలిజిబుల్ పర్సన్స్, ఎక్కడయినా ఎంక్రోచ్ చేస్తే, అబ్జెక్షన్స్ లేకపోతే ఆల్టర్నేటివ్ సైట్స్ ఇవ్వమని ఆదేశించాము. గుడిసెవాసులకి, పేదలకి అన్యాయం జరగదు. స్పెసిఫిక్‌గా వారికి అని అంటే, గొప్పవారు పేదలను ఉపయోగించి, వారి పేరుతో వ్యాపారం చేసుకొనే ప్రమాదం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—గుడిసెవాసులకి కఠినమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. చట్టాలు చాలా ఉన్నాయి. కల్తీ చేయరాదని, పరకట్నం తీసుకోరాదని, లంచం తీసుకోకూడదని ఎన్నో ఉన్నాయి. చట్టాలు అట్లాగే ఉన్నాయి. పని జరిగిపోతూనే ఉంది. * * *

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్ సర్. రాఘవరెడ్డిగారు సామెత చెప్పారు. దానిని దయచేసి ఎక్స్‌పంజ్ చేయండి.

మేడమ్ చైర్మన్:—ఎక్స్‌పంజ్డ్.

Madam Chairman:-Now, the Question is :

"That in clause 5 add the following as third proviso to proposed Section 7-A (1).

---

* * * Expunged as ordered by the Chair.

Provided also that the special tribunal shall not take cognizance of any petition where the extent of Government land involved is less than 100 square meters or house site in cases where the occupant does not have any house anywhere within Andhra Pradesh."

(Pause)

The amendment was negatived

Madam Chairman:—Now the question is :

"That clause 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 5 was added to the Bill.

CLAUSE 6

Sri N. Raghava Reddy:—Madam, I beg to move :

"That in clause 6 add the following as second proviso to the proposed sub-section (1-A) of Section 8 of the principal Act :

'Provided further that the special court shall not take cognizance any petition where the land involved of Government and is less than 100 square meters and whose value is less than that specified by the State from time to time in cases involving occupants who does not own any house or house site anywhere within Andhra Pradesh State."

Madam Chairman :—Amendment moved.

Now the question is :

"That in clause 6 add the following as second proviso to the proposed sub-section (1–A) of Section 8 of the Principal Act ;

'Provided further that the special court shall not take cognizance any petition where the land involved of Government and is less than 100 squre meters and whose value is less than that specified by the State from time to time in cases involving occupants who does not own any house or house site anywhere within Andhra Pradesh State."

(pause)

The amendment was negatived.

Madam Chairman:—Now the question is :

"That clause 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 6 was added to the Bill.

Clauses 7 to 13, 1, Enacting Formula and Long Title

Madam Chairman:—There are no amendments to clauses 7 to 13, clause 1, Enacting Formula and Long Title. Now the question is :

"That clauses 7 to 13, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 7 to 13, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Madam Chairman:—Now I request the Minister to move the motion for passing the Bill.

Sri Nallapureddi Srinivasul Reddi:—Madam, I beg to move:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be passed."

Madam Chairman:—Motion moved.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఒక్కసారి మంత్రిగారితో ఎస్యూరెన్స్ ఇప్పించండి. పేదలకి, గుడిసెవాసులకి ఎట్టి పరిస్థితిలోనూ నష్టం చెయ్యము, ఒకవేళ పబ్లిక్ పాప్రర్టీ అయితే, అవసరం అయితే, ఆల్టర్ నేటివ్ గా పునరావాసం కల్పించే, తీసుకోవడం జరుగుతుందని చివరిగా చెప్పించండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, వారు అడగకముందే చర్య తీసుకొని ఉత్తర్వులు ఇచ్చాము.

Madam Chairman:—Now the question is:

"That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

3. The Andhra Pradesh Exhibition of Films on Television Screen through Video Cassette Recorders (Regulation) Bill, 1987 (L.A. Bill No. 9 of 1987).

Sri Vasantha Nageswara Rao:—Madam, I beg to move:

"That the Andhra Pradesh Exhibition of Films on Television Screen through video cassette Recorders (Regulation) Bill, 1987 be taken into consideration."

Madam Chairman:—Motion moved.

Sri Mohd. Jhony:—No, tomorrow.

(Interruptions)

Madam Chairman:—Now I am adjourning the House till 8-30 A.M. tomorrow.

(Then the House adjourned at 1-50 p.m. to meet again at 8-30 a.m. on Wednesday, the 21st January, 1987.)

—: (o) :—